సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం


వెల: ₹ 7.00

సంపుటి: 16

సంచిక: 198

ఆదివారం 8-10-2023

SIMULTANEOUSLY PRINTED AT KARIMNAGAR | HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



'పారదర్శకతతో పథకాలు అమలు చేస్తే చిట్టచివరి వ్యక్తికి కూడా సంక్షేమం అందుతుంది'



అన్ని వర్గాలకూ సమాన అవకాశాలతో మారుతున్న తెలంగాణ జీవన చిత్రం



ఇదే మన తెలంగాణ



మాతా, శిశు సంక్షేమమే ధ్యేయం

కేసీఆర్ కిట్ & కేసీఆర్ న్యూట్రిషన్ కిట్

- రాష్ట్రంలో గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువుల ఆరోగ్యం కోసం రూపొందించిన పథకాలు
- కేసీఆర్ కిట్ పథకం కింద శిశువుకు అవసరమైన 14 వస్తువులతో పాటు, ఆడబిడ్డ పుడితే రూ. 13 వేలు, మగబిడ్డ పుడితే రూ. 12 వేలు ఆర్థిక సాయం
- గర్భిణుల్లో రక్తహీనత నివారించేందుకు రూపొందించిన కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం ద్వారా 6.84 లక్షల మంది గర్భిణులకు లబ్ధి
- కేసీఆర్ కిట్ పథకం ద్వారా 13.91 లక్షల మంది మహిళలకు లబ్ధి



దళితుల స్వావలంబన, సమగ్రాభివృద్ధి

దళితబంధు

- రాష్ట్రంలోని దళితుల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన విప్లవాత్మకమైన పథకం - దళితబంధు
- దళిత కుటుంబాలకు రూ. 10 లక్షల మూలధన సహాయం
- ఎరువులు, మెడికల్, మద్యం షాపుల లైసెన్సులలో దళితులకు 10% కేటాయింపు
- సరైన వ్యాపారాన్ని ఎంచుకోవడంలోనూ, వ్యాపార నిర్వహణలోనూ మార్గదర్శనం



నిస్సహాయులకు కనీస జీవన భద్రత

ఆసరా పెన్షన్లు

- నెలవారీ పెన్షన్లతో పేదలందరికి గౌరవప్రదంగా బ్రతికే అవకాశం
- దివ్యాంగులకు రూ. 4,016 పెన్షన్
- వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, చేనేత, గీత కార్మికులు, ఎయిడ్స్, బోదకాలు వ్యాధిగ్రస్తులకు రూ. 2,016 పెన్షన్లు
- 43 లక్షల మందికి లబ్ధి చేకూర్చుతున్న ఆసరా పెన్షన్లు



పేదింటి ఆడబిడ్డల పెండ్లికి ప్రభుత్వ కానుక

కల్యాణ లక్ష్మి/షాదీ ముబారక్

- నిరుపేద కుటుంబాలలోని ఆడబిడ్డల పెండ్లి ఖర్చులకు గాను రూ. 1,00,116 ఆర్థిక సాయం
- నేరుగా పెండ్లి కూతురు తల్లి బ్యాంక్ అకౌంట్లో జమ
- కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలుతో తగ్గిన బాల్య వివాహాలు
- 12.7 లక్షల కుటుంబాలకు లబ్ధి



వైద్య విద్యలో విప్లవం

జిల్లాకో మెడికల్ కాలేజీ

- దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ మెడికల్ కళాశాల
- రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న మెడికల్ కాలేజీలు 26. వచ్చే విద్యా సంవత్సరానికి (2024) మరో 8 కాలేజీల మంజూరు
- 2014 సంవత్సరంతో పోలిస్తే నాలుగు రెట్లు పెరిగిన మెడికల్ సీట్ల సంఖ్య
- ప్రతి సంవత్సరం పదివేల మంది కొత్త డాక్టర్లు
- ప్రతి లక్ష జనాభాకు దేశంలోనే అత్యధికంగా 22 ఎంబీబీఎస్ సీట్లు





భిన్నత్వంలో ఏకత్వం తెలంగాణ తత్వం

సమ్మిళిత సంస్కృతి

- సర్వమతాలకు సమున్నత గౌరవం - బతుకమ్మ, రంజాన్, క్రిస్మస్ పండుగల సందర్భంగా ప్రభుత్వ కానుకలు
- ఆధ్యాత్మిక దివ్య క్షేత్రంగా యాదాద్రి పునర్నిర్మాణం
- రాష్ట్ర అధికారిక పండుగలుగా బోనాలు, సమ్మక్క-సారలమ్మ జాతర
- విశిష్టమైన తెలంగాణ సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ, అభ్యున్నతి ధ్యేయంగా వివిధ కార్యక్రమాలు



అణగారిన వర్గాల ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

టీ ప్రైడ్ (తెలంగాణ స్టేట్ ప్రోగ్రాం ఫర్ ర్యాపిడ్ ఇంక్యుబేషన్ ఆఫ్ దళిత్ ఎంటర్‌ప్రెన్యూర్స్)

- షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, మహిళలు, దివ్యాంగుల నుంచి పారిశ్రామిక వేత్తల ప్రాతినిధ్యాన్ని పెంచడమే లక్ష్యం
- 28,184 SC యాజమాన్య యూనిట్లకు రూ. 1,381.8 కోట్లతో రాయితీలు
- 31,057 ST యాజమాన్య యూనిట్లకు రూ. 1,448.33 కోట్లతో రాయితీలు
- 2,104 దివ్యాంగ యాజమాన్య యూనిట్లకు రూ. 114.64 కోట్లతో రాయితీలు



నిరుపేదల చెంతకే మెరుగైన వైద్యసేవలు

కంటి వెలుగు
బస్తీ దవాఖానలు మరియు పల్లె దవాఖానాలు

- 1.5 కోట్ల మంది ప్రజలకు కంటి పరీక్షలు జరిపి 39 లక్షల కళ్లద్దాలు పంపిణీ చేసిన తెలంగాణ ప్రభుత్వం
- అన్ని ప్రాథమిక వైద్య సదుపాయాలతో 500 బస్తీ దవాఖానాలు మరియు 3,206 పల్లె దవాఖానాలు
- ఉచితంగా మందులు, డాక్టర్ కన్సల్టేషన్, 134 రోగనిర్ధారణ పరీక్షలు మరియు టెలిమెడిసిన్ సేవలు



బడుగు బలహీనవర్గాల సొంతింటి కల సాకారం

డబుల్ బెడ్‌రూం ఇండ్లు

- నిరుపేదలకు ఉచితంగా డబుల్ బెడ్‌రూం ఇండ్లు
- GHMC పరిధిలో లక్షకు పైగా డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం
- పారదర్శకంగా, నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక
- దేశంలోనే అతిపెద్ద మురికివాడల పునరాభివృద్ధి కార్యక్రమాలలో ఒకటి



సమున్నతంగా గిరిజనుల ఆత్మగౌరవం

గిరిజన సంక్షేమం

- దశాబ్దాల సమస్యకు పరిష్కారం కల్పిస్తూ పోడు భూములకు పట్టాలు
- ఎస్టీ రిజర్వేషన్ 10 శాతానికి పెంపు
- హైదరాబాద్ నడి బొడ్డున కుమ్రం భీం, సంత్ సేవాలాల్ భవనాల నిర్మాణం
- చారిత్రాత్మక జోడేఘాట్ గ్రామంలో కుమ్రం భీం మెమోరియల్ మరియు ట్రైబల్ మ్యూజియం
- ఎస్టీలకు కేటాయించిన 12 అసెంబ్లీ నియోజకవర్గాలలో గిరిజన సంక్షేమ భవనాలు మంజూరు

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM


'సంపద పంపిణీ సక్రమంగా జరిగితే అట్టడుగు వర్గాలకు చేరుతుంది. అప్పుడే వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది'

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 సంచిక: 198

SUNDAY Special | ఆదివారం 8-10-2023



కీళ్లనొప్పుల నివారణ మన చేతుల్లోనే!



'ప్రపంచ ఆర్థరైటిస్ డే'(ఈ నెల 12) నేపథ్యంలో కీళ్ల నొప్పుల నివారణ, చికిత్సా పద్ధతులపై వైద్యుల సూచనలతో ప్రత్యేక కథనం.

– ఫ్యామిలీలో

వైరల్..



సామాజిక మాధ్యమాలైన ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లలో ట్రెండింగ్‌గా నిలుస్తున్న ఫొటోలు, వీడియోలపై ప్రత్యేక కథనం.

– ఫ్యామిలీలో

SIMULTANEOUSLY PRINTED AT KARIMNAGAR | HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



వందే భారత్

ఆసియా క్రీడల్లో 107 పతకాలు సొంతం
తొలిసారి 'సెంచరీ' మైలురాయి దాటిన భారత క్రీడా బృందం

- చైనా గడ్డపై భారత క్రీడా బృందం అదరగొట్టింది. 'వంద' పతకాల లక్ష్యంతో బరిలోకి దిగి తమ అద్భుత ఆటతో దానిని నిజం చేసి చూపించింది. తమ పోటీల చివరిరోజు భారత క్రీడాకారులు 12 పతకాలు గెలిచారు. ఇందులో ఆరు స్వర్ణాలు, నాలుగు రజతాలు, రెండు కాంస్య పతకాలు ఉన్నాయి. ఓవరాల్‌గా భారత్ ఈ క్రీడల్లో 28 స్వర్ణాలు, 38 రజతాలు, 41 కాంస్యాలతో కలిపి మొత్తం 107 పతకాలతో తొలిసారి 'సెంచరీ' మైలురాయిని దాటి 4వ స్థానాన్ని ఖరారు చేసుకుంది. ఆసియా క్రీడల చరిత్రలోనే భారత్‌కిది అత్యుత్తమ ప్రదర్శన. శనివారం ఆర్చరీలో ఏపీ అమ్మాయి జ్యోతి సురేఖ స్వర్ణ పతకాన్ని అందించింది. బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్‌లో ఏపీ ప్లేయర్ సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టి ద్వయం తొలిసారి పసిడి పతకాన్ని కైవసం చేసుకుంది. - 11లో

ఇజ్రాయెల్‌పై దాడులు

20 నిమిషాల్లో 5 వేల రాకెట్లు ప్రయోగించిన హమాస్
100 మందికి పైగా మృతి, భారీగా క్షతగాత్రులు



గాజా స్ట్రిప్ నుంచి జరిగిన రాకెట్ దాడితో ఇజ్రాయెల్‌లోని ఆష్కెలాన్‌లో తగలబడుతున్న వాహనాలు. దాడి ప్రాంతం నుంచి తల్లీబిడ్డను సురక్షిత ప్రాంతానికి తరలిస్తున్న సైనికుడు

- దేశంలోకి భారీగా చొరబడ్డ మిలిటెంట్లు.. సరిహద్దు కంచెలను పేల్చేసి వాహనాల్లో, పారా గ్లైడర్ల ద్వారా కూడా దాడులు.. వీధుల్లో స్వైరవిహారం, విచ్చలవిడి కాల్పులు
- ముట్టడిలో ఉన్నాం: ప్రధాని నెతన్యాహూ.. రెట్టింపు ప్రతీకారం తప్పదని హెచ్చరిక
- భారత్ సహా ప్రపంచ దేశాల ఖండన
- ఇజ్రాయెల్‌కు అన్నివిధాలా అండగా నిలుస్తామన్న ప్రధాని మోదీ
- ఇజ్రాయెల్‌లోని భారతీయులు జాగ్రత్తగా ఉండాలని కేంద్రం సూచన
- గాజాపై భారీ ఎత్తున ఇజ్రాయెల్ ప్రతిదాడులు
- ఇప్పటికే 200 మందికిపైగా మృతి.. 2,000 మందికి గాయాలు: పాలస్తీనా

6లో

1

సాక్షి ఫ్యామిలీ

కరీంనగర్

ఆదివారం ॥ 8-10-2023





గ్లామర్ పాత్రలతో మెరిసిన నయనతార 'గ్లామర్'కు మాత్రమే పరిమితం కాలేదు. 'శ్రీరామరాజ్యం' 'అనామిక' 'గాడ్‌ఫాదర్'లాంటి సినిమాలతో నటిగా మెప్పించింది. ఫిమేల్ – సెంట్రిక్ ఫిల్మ్ అనగానే తన పేరు గుర్తుకు వచ్చేలా చేసుకుంది. 'లేడీ అమితాబ్'గా పేరు తెచ్చుకుంది.

మరియం కురియన్ మరియు నయనతార

సినిమా ఫీల్డ్‌కి రాక ముందు నయనతార మోడలింగ్, టీవీ షోలు చేసేది. ఒక టీవీలో ఫ్యాషన్ అండ్ లైఫ్‌స్టైల్ షో 'చమయం' చేసేది. నయనతార అసలు పేరు డయాన మరియం కురియన్. ఆంగ్ల సాహిత్యంలో డిగ్రీ చేసిన డయాన(నయన) కాలేజీ రోజుల్లోనే పార్ట్–టైమ్‌గా మోడలింగ్, టీవి యాంకరింగ్ చేసేది. ఆమె మోడలింగ్ స్కిల్స్ చూసిన మలయాళం డైరెక్టర్ సత్యన్ 'మనసినక్కరే' సినిమాతో వెండితెరకు పరిచయం చేశాడు. ఆ సినిమాలో 'గౌరి' పాత్రలో నటించిన నయనతార నిన్నా మొన్నటి బాలీవుడ్ బ్లాక్‌బస్టర్ 'జవాన్'లోని 'నర్మదా రాయ్' పాత్ర వరకు నటనలో ఫస్ట్ క్లాస్ మార్కులు తెచ్చుకుంటూనే ఉంది.

వైరల్

దయా హృదయం



నగర అరణ్యంలో తప్పిపోయి అయోమయంగా తిరుగుతోంది ఒక ఆవు దూడ. దాడి చేయడానికి కుక్కలు కాచుకొని కూర్చున్నాయి. ఈ దృశ్యాన్ని కారులో నుంచి చూసిన ఒక మహిళ కారు దిగింది. ఆ దూడను కారులో తన ఇంటికి తీసుకువెళ్లింది.

దూడకు స్నానం చేయించి మేత పెట్టించింది.

'ఈ దూడ మాదే' అని ఎవరూ ఇంకా రాలేదుగానీ నెటిజనులు మాత్రం ఆమెను ప్రశంసలతో ముంచెత్తారు.

'రోడ్డు మీద మనిషి చావుబతుకుల మధ్య ఉంటే కూడా ఆఫీసుకు టైమ్ అవుతుంది అంటూ పరుగులు తీసే జనాలు ఉన్న ఈ రోజుల్లో మీరు చేసిన మంచి పని మమ్మల్ని కదిలించింది' అంటూ నెటిజనులు ఆమెను ఆకాశానికెత్తుతున్నారు.

1950లో విరాట్ కోహ్లి యంఎస్ ధోనీ



ఇప్పటి క్రికెటర్‌లు 1950 నాటి లుక్‌తో ఎలా ఉంటారు?

ఎలా ఉంటారంటే...అని ఊహించనవసరం లేకుండానే 'ఏఐ' టెక్నాలజీ చేసి చూపించింది.

ఈ వీడియో మొదట విరాట్ కోహ్లీ బ్లాక్ అండ్ వైట్ ఫొటోతో ఓపెన్ అవుతుంది. ఆ తరువాత రోహిత్ శర్మ స్పోర్టింగ్ కోట్‌తో, యంఎస్ ధోనీ బ్యాటు పట్టుకొని కనిపిస్తారు. హార్దిక్ పాండే కెమెరా ముందు చిరునవ్వులు చిందిస్తాడు. ఈ ఫొటోలు అలనాటి ఫొటోలే అని భ్రమింపజేసేలా బ్యాక్‌గ్రౌండ్‌లో రాజ్‌కపూర్ పాపులర్ పాట 'ప్యార్ హువా' వినిపిస్తుంది.

ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో 19 లక్షల వ్యూస్‌ను సొంతం చేసుకుంది.

అయ్‌బాబోయ్... ఇదేం డాన్సండీ!



ఖాళీ గ్యాస్ సిలిండర్ అయినా సరే, నెత్తి మీద పెట్టుకోవడం కష్టం. అలాంటిది డ్యాన్స్ చేయాలాంటే 'అయ్ బాబోయ్' అంటాం. దుర్గ అనే ఈ మహిళ మాత్రం 'అయామ్ ఓకే' అంటూ నెత్తి మీద గ్యాస్‌బండ పెట్టుకొని చిన్న స్టీలు బిందె ఎక్కి డ్యాన్స్ చేసింది. ఈ వీడియో 23 లక్షల వ్యూస్‌ను సొంతం చేసుకుంది. ఈ వీడియో వైరల్ కావడం మాట ఎలా ఉన్నా 'ఇలాంటి డేంజరస్ స్టంట్లు చేయవద్దు' అంటూ నెటిజనులు ఆమెను హెచ్చరించారు. కొందరు మాత్రం ఆమె 'బ్యాలెన్సింగ్ స్కిల్స్'కు భేష్ అన్నారు. 'ఈ డేంజరస్ డ్యాన్స్‌ను పొరపాటున కూడా అనుకరించవద్దు' అంటూ కొందరు హెచ్చరిక కామెంట్‌లు పెట్టారు.

కూలి పనులు చేసిన ఈ చేతులు కాంస్య పతకం అందుకున్నాయి

మనం కనే కలలకు మన ఆర్థికస్థాయి, హోదాతో పనిలేదు. సంకల్పబలం గట్టిగా ఉంటే మనల్ని విజేతలను చేస్తాయి. అందరిచేతా 'శభ్బాష్' అనిపించేలా చేస్తాయి. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన రాంబాబు కూలి పనులు చేసేవాడు. ఆటల్లో తన కంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకోవాలని కలలు కనేవాడు. నిజానికి అతడి కలలకు, అతడు చేసే కూలిపనులకు పొంతన కుదరదు. అయితే లక్ష్యం గట్టిగా ఉంటే విజయం మనవైపే చూస్తుంది. కూలిపనులు చేస్తూనే కష్టపడి తన కలను నిజం చేసుకున్నాడు. ఆసియా గేమ్స్‌లో 35 కిలోమీటర్‌ల రేస్‌వాక్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకొని ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచాడు.



'మాది పేదకుటుంబం. చాలా కష్టాలు పడ్డాను. మా అమ్మ నన్ను మంచి స్థాయిలో చూడాలనుకునేది. కాంస్య పతకం గెలుచుకోవడంతో మా తలిదండ్రులు సంతోషంగా ఉన్నారు' అంటున్నాడు రాంబాబు.

రాంబాబు కూలిపనులు చేస్తున్న ఒకప్పటి వీడియోను ఇండియన్ ఫారెస్ట్ ఆఫీసర్ పర్వీన్ కాశ్వాన్ ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు.

'అదృష్టం కష్టపడే వారి వైపే మొగ్గు చూపుతుంది అంటారు. అయితే రాంబాబుది అదృష్టం కాదు. కష్టానికి తగిన ఫలితం. లక్ష్య సాధనకు సంబంధించి సాకులు వెదుక్కునేవారికి ఈ వీడియో కనువిప్పు కలిగిస్తుంది' అంటూ నెటిజనులు స్పందించారు.

తోడొకరుండిన అదే భాగ్యము

ఏడడుగులతో పడే బంధం
ఏడు జన్మలు కొనసాగాలనుకునే బంధం
వైవాహిక బంధం.
భార్యకు భర్త.. భర్తకు భార్య..
సంసారాన్ని ఈదాక
ఏడు పదుల వయసు దాటాక
ఒకరికి ఒకరై మరీ మెలగాలి.
తమిళనాడులోని ఒక వృద్ధ జంట
మధ్యాహ్న భోజనం తయారు చేసుకునే వీడియో
పది లక్షల వ్యూస్ పొందింది.

రోజులు కొందరికి కలిసి వస్తాయి. పెళ్లయిన నాటి నుంచే భార్య మనసు భర్తకు అర్థమయ్యి, భర్త స్వభావాలు భార్య ఆకళింపు చేసుకుని కాపురాన్ని కాపాడుకుంటూ వస్తారు. పిల్లల్ని కని, పెద్ద చేసి ఒక దారికి చేరుస్తారు. ఆ తర్వాత? తామిద్దరూ జీవించాలి. ఏం భయం? ఇప్పటికే ఎంతో జీవితం గడిపారు. కష్టసుఖాలు పంచుకున్నారు. అనుబంధాన్ని దృఢం చేసుకున్నారు. పిల్లలు దూరంగా ఉన్నా హాయిగా జీవిస్తారు. అతను కూరగాయలు తెస్తాడు. ఆమె వంట చేస్తుంది. ఇద్దరూ కలిసి హాస్పిటల్‌కు వెళ్లి వస్తారు. గుళ్లకు తిరుగుతారు. ఓపికుంటే పర్యటనలు చేస్తారు. నేను న్నానని.. నీకై నిలిచే.. తోడొకరుండిన అదే భాగ్యము.. అదే స్వర్గము అని రాశాడు శ్రీశ్రీ. తమిళనాడులో ఒక జంట అలాంటిదే. మధ్య తరగతికి చెందిన ఈ జంట ముదిమి వయసులో కలిసి మధ్యాహ్న వంట చేసుకుంటున్న వీడియోను అభిషేక్ చందరమర్కణ్ అనే ఇన్‌స్టా యూజర్ పోస్ట్ చేశాడు. తన భార్యతో కలిసి వీడియోలు చేసే అభిషేక్ ఈ వీడియో పోస్ట్ చేస్తూ 'భవిష్యత్తులో నువ్వూ నేనూ' అనే క్యాప్షన్ పెట్టాడు. నిజమే.. ఈ వీడియో చూసిన యువ జంటలు ఆ వయసులో తాము అలా ఉంటే ఎంత బాగుంటుంది అని వ్యాఖ్యానించారు. జీవితం పండాలి... అని పెద్దలు అంటారు. పండు వయసులో భార్యకు భర్త; భర్తకు భార్య తోడుండటమే పండు జీవితం.



నా సామి రంగ

'పుష్ప' సినిమాలోని సూపర్‌హిట్ సాంగ్ 'సామీ నా సామీ' పాటకు ఓ చిన్న అమ్మాయి చేసిన డ్యాన్స్ వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో వైరల్‌గా మారింది. అచ్చంగా రష్మిక మందన స్టెప్పులను అనుసరిస్తూ చేసిన డ్యాన్స్ నెటిజనుల చేత 'ఆహో' అనిపిస్తుంది. పాటకు ఈ చిన్నారి లిప్–సింక్ కూడా అద్భుతంగా కుదిరింది. 'వండర్‌ఫుల్ క్యూట్ వీడియో' అంటూ నెటిజనులు ప్రశంసలు కురిపించారు. ఈ వీడియో చార్మ్ రష్మిక వరకు వెళ్లింది. 'సో క్యూట్' అనే క్యాప్షన్‌తో తన సోషల్ మీడియా ఎకౌంట్స్‌లో షేర్ చేసింది.



సినిమా

సెలబ్రేషన్స్ షురూ



● చిరంజీవి, సురేఖ, లావణ్యా త్రిపాఠి, వరుణ్ తేజ్

వరుణ్ తేజ్, లావణ్యా త్రిపాఠిల వివాహ వేడుకలకు సంబంధించిన హంగామా మొదలైంది. ఈ ఏడాది జూన్‌లో వరుణ్, లావణ్యల నిశ్చితార్థం జరిగిన విషయం గుర్తుండే ఉంటుంది. వీరి ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ హైదరాబాద్‌లోని చిరంజీవి స్వగృహంలో జరిగాయి. ఈ సెలబ్రేషన్స్‌కి సంబంధించిన ఫోటోలు, వీడియోలను సామాజిక మాధ్యమాల వేదికగా చిరంజీవి, వరుణ్ షేర్ చేశారు. వరుణ్, లావణ్యల డెస్టినేషన్ వెడ్డింగ్ ఇటలీలో నవంబరు మొదటివారంలో జరుగుతుందనే టాక్ వినిపిస్తోంది. ఇక వరుణ్, లావణ్య 'మిస్టర్ (2007)', 'అంతరిక్షం 9000 కేఎమ్‌పీహెచ్ (2018)' చిత్రాల్లో నటించిన విషయం గుర్తుండే ఉంటుంది. సిల్వర్ స్క్రీన్‌పై ప్రేమికులుగా జతకట్టిన ఇద్దరూ వ్యక్తిగతంగా కూడా ప్రేమలో పడి, పెద్దల అనుమతితో పెళ్లి చేసుకుంటున్నారు.

కథ విన్నప్పుడే కన్నీళ్లొచ్చాయి - గాయత్రీ భరద్వాజ్



రవితేజ టైటిల్ రోల్ చేసిన తాజా చిత్రం 'టైగర్ నాగేశ్వరరావు'. ఈ చిత్రంలో నూపుర్ సనన్, గాయత్రీ భరద్వాజ్ హీరోయిన్లుగా నటించారు. వంశీ దర్శకత్వంలో తేజ్ నారాయణ్ అగర్వాల్ సమర్పణలో మయాంక్ సింఘానియా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమా ఈ నెల 20న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా శనివారం విలేకర్ల సమావేశంలో గాయత్రీ భరద్వాజ్ మాట్లాడుతూ– ''నా స్వస్థలం ఢిల్లీ. పుణేలో చదువుకున్నాను. మా నాన్నగారు పైలెట్. అమ్మ సైకాలజిస్ట్. నాకు చిన్నప్పట్నుంచే ఫ్యాషన్ వరల్డ్‌లో ఫేమస్ కావాలని ఉండేది. నా ఏడో తరగతిలోనే ఫ్యాషన్ ర్యాంప్ వాక్ చేసి, విజేతగా నిలిచాను. ఆ తర్వాత భరత నాట్యం, క్లాసికల్ సింగింగ్ నేర్చుకున్నాను. హిందీలో అవకాశాలు రావడంతో ఓ సినిమా, మూడు వెబ్ సిరీస్‌లు చేశాను. 'టైగర్ నాగేశ్వరరావు' నా తొలి తెలుగు సినిమా. నన్ను ఎంపిక చేయడానికి ముందు దాదాపు 60 మందిని ఆడిషన్ చేశారట. ఈ చిత్రంలో విలేజ్‌లో టామ్ బాయ్‌లా కనిపించే మణి పాత్ర చేశాను. దర్శకులు వంశీగారు ఈ పాత్ర గురించి దాదాపు మూడు గంటలు వివరించారు. పాత్రలో మంచి ఎమోషన్ ఉంది. కథ వింటున్నప్పుడే కన్నీళ్లొచ్చాయి. ఈ సినిమా విషయంలో నాకు భాషాపరంగా ఏ ఇబ్బంది లేదు. నాకు తెలుగు టీచర్ ఉన్నారు. ఇక రవితేజగారు సెట్స్‌లో చాలా ఎనర్జిటిక్‌గా ఉంటారు. ప్రస్తుతం ఓ తెలుగు సినిమా చేస్తున్నాను'' అన్నారు. ఇంకా మాట్లాడుతూ– ''నార్త్ ఇండస్ట్రీలో కాస్త హరీబరీగా ఉంటుంది. కానీ తెలుగు పరిశ్రమలో చాలా ఓర్పుతో వర్క్ చేస్తున్నారు. లభిస్తున్న గౌరవం కూడా ఎక్కువే. తెలుగు ప్రేక్షకులు కూడా సినిమాను ఎంతో ప్రేమిస్తారు'' అని చెప్పుకొచ్చారు.

ట్రైలర్ ఆసక్తిగా ఉంది - బాబీ

శివ కంఠమనేని, క్యాథలిన్ గౌడ జంటగా నటించిన చిత్రం 'మధుర పూడి గ్రామం అనే నేను'. మల్లి దర్శకత్వంలో ముప్పా వెంకయ్య చౌదరి సారథ్యంలో జి. రాంబాబు యాదవ్ సమర్పణలో కేఎస్ శంకర్ రావు, ఆర్ వెంకటేశ్వరరావు నిర్మించారు. ఈ నెల 13న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు బాబీ ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేసి, మాట్లాడుతూ– ''ట్రైలర్ ఆసక్తిగా ఉంది. ఒకే ఊరిలో జరిగే కథ ఇది. శివ బాగా యాక్ట్ చేశారు. మణిశర్మగారు ఈ సినిమాకు సంగీతం అందించడం విశేషం. యూనిట్‌కు ఆల్ ది బెస్ట్'' అన్నారు.



● బాబీ, శివ కంఠమనేని

క్రైమ్.. కామెడీ



● మీనాక్షి, సూర్య తేజ

సూర్య తేజ ఏలే హీరోగా నటించిన తొలి చిత్రం 'భరతనాట్యం'. మీనాక్షి హీరోయిన్. కేవీఆర్ మహేంద్ర దర్శకత్వంలో పాయల్ సరాఫ్ నిర్మించారు. ఈ చిత్రం టీజర్ లాంచ్ ఈవెంట్‌లో సూర్య తేజ ఏలే మాట్లాడుతూ– ''నన్ను నమ్మి ఇంత మంచి సినిమా చేసిన దర్శక–నిర్మాతలకు ధన్యవాదాలు. హర్షవర్ధన్, హర్షగార్లు.. ఇలా సినిమాలోని అందరి పాత్రలు అదిరిపోతాయి. వివేక్ సాగర్‌గారి మ్యూజిక్, రవితేజ గిరిజాల ఎడిటింగ్.. ఇలా టెక్నికల్‌గా కూడా స్ట్రాంగ్'' అన్నారు. ''క్రైమ్ కామెడీ జానర్‌లో తెలుగు ప్రేక్షకులు ఇప్పటివరకూ చూడని సరికొత్త ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం ఉంటుంది. త్వరలోనే సినిమాని విడుదల చేస్తాం'' అన్నారు కేవీఆర్ మహేంద్ర. ''ఈ సినిమా మావారి కల. సినిమా బాగా వచ్చింది'' అన్నారు పాయల్ సరాఫ్. ''మా అబ్బాయికి ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక–నిర్మాతలకు, టీమ్‌కి థ్యాంక్స్'' అన్నారు ధని ఏలే.

లవ్.. ఎమోషన్..


సంతోష్ కల్వచెర్ల, క్రిషికా పటేల్ జంటగా రతన్ రిషి దర్శకత్వంలో జేమ్స్ వాట్ కొమ్ము నిర్మిస్తున్న సినిమా 'ఆర్టిస్ట్'. తనికెళ్ల భరణి, 'సత్యం' రాజేశ్, తాగుబోతు రమేశ్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. 'ఆర్టిస్ట్' త్వరలో విడుదల కానుంది. ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ రిలీజ్ వేడుకలో సంతోష్ మాట్లాడుతూ– ''చిన్న ప్రాజెక్ట్‌గా మొదలైన మా సినిమాలో పేరున్న నటీనటులు నటించడం షాకింగ్‌గా ఉండేది. ఈ గ్లింప్స్‌లానే, సినిమా అందరికీ నచ్చే విధంగా ఉంటుంది'' అన్నారు. ''గ్లింప్స్ చూసి అందరూ ఈ సినిమా థ్రిల్లర్ అనుకుంటారు కానీ లవ్, ఎమోషన్స్, కామెడీ వంటివి ఉన్నాయి. నిర్మాత నా కోసమే ఈ ప్రాజెక్ట్ చేశారనిపిస్తోంది'' అన్నారు రతన్ రిషి. ''ఆర్టిస్ట్'తో ఓ మంచి హీరోను ఇండస్ట్రీకి ఇవ్వనున్నాం'' అన్నారు జేమ్స్ వాట్ కొమ్ము.



● సంతోష్, క్రిషికా

హెల్త్

ఆర్థరైటిస్ డే



అక్టోబర్ 12న

కీళ్లనొప్పుల నివారణ మనచేతుల్లోనే!

ఆర్థరైటిస్ అంటే కీళ్లనొప్పులు లేదా కీళ్ల వాతంగా చెప్పవచ్చు. ఇందులో చాలా రకాలు ఉంటాయి. ఈ నెల 12వ తేదీ 'ప్రపంచ ఆర్థరైటిస్ డే'. "దీన్ని ఎదుర్కోవడం మీ చేతుల్లోనే, అందుకే దీనిపై చర్యకు ఉపక్రమించండి" (ఇట్స్ ఇన్ యువర్ హ్యాండ్స్, టేక్ యాక్షన్) అన్నది ఈ ఏడాది థీమ్. ఈ నేపథ్యంలో దీని నివారణకూ, మేనేజ్‌మెంట్‌కూ బాధితుల చేతుల్లో ఏ మేరకు అవకాశం ఉందనే అనేక విషయాలపై అవగాహన కోసం ఈ కథనం.

వయసు పెరుగుతున్న కొద్దీ కీళ్లు అరిగిపోతుంటాయనీ, దాంతో కీళ్లు ఒరుసుకుపోయి నొప్పి వస్తుంటుందనీ, ఇది వయసు పెరగడం వల్ల వచ్చే సమస్య కాబట్టి సర్దుకుపోక తప్పదనే అభిప్రాయం చాలామందిలో ఉంది. ఇది కొంతవరకే వాస్తవం. నిజానికి కీళ్లనొప్పులు / కీళ్లవాతం అనేక కారణాలతో వస్తుంటాయి. వీటిల్లో వందకు పైగా రకాలున్నాయి. అన్నింటినీ కలుపుకుని ఆర్థరైటిస్ లేదా కీళ్లవాతం అనే ఒక పదంతో సూచిస్తుంటారు. పైగా వయసు పెరిగిన వారిలోనే వస్తుంటాయన్నది కూడా పూర్తిగా నిజం కాదు. చాలామంది మధ్యవయస్కుల్లోనూ, కొంతమంది యువకుల్లోనూ కనిపిస్తుంటాయి.

కారణాలు

కొన్ని వైరల్, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్‌ల కారణంగా, హార్మోన్ల అసమతౌల్యతలూ, విటమిన్‌ల లోపాలు, వాతావరణ కాలుష్యాలూ... ఇలా అనేక కారణాలతో వస్తుంటాయి. అరుగుదలతో వచ్చే వాటిని మినహాయిస్తే... సొంత కణాలపైనే తమ సొంత వ్యాధి నిరోధక వ్యవస్థ ప్రతికూలంగా పనిచేసి, కణాలను దెబ్బతీయడం వల్ల వచ్చే కీళ్ల వాతాలూ ఉన్నాయి. ఇలా వచ్చేవాటిని ఆటో ఇమ్యూన్ సమస్యలుగా పేర్కొంటారు. శరీరంలోకి ప్రవేశించే శత్రుకణాలను దెబ్బతీయడానికి పుట్టే యాంటీబాడీస్... తమ సొంత కణాలే పరాయివిగా భావించి దెబ్బతీయడంతో కొందరిలో ఎముకలు, కీళ్లు, కండరాలతో పాటు... కొన్ని సందర్భాల్లో కీలకమైన అవయవాలు, వ్యవస్థలూ దెబ్బతినవచ్చు.

ఆర్థరైటిస్‌లలో ప్రధాన ఆటోఇమ్యూన్ వ్యాధులు...

ఆటోఇమ్యూన్ సమస్యలతో మహిళల్లో కనిపించే వ్యాధుల్లో లూపస్ (ఎస్ఎల్ఈ), రుమటాయిడ్ ఆర్థరైటిస్, సోరియాటిక్ ఆర్థరైటిస్, సిస్టమిక్ స్క్లిరోసిస్, ఏపియస్ వంటివి ముఖ్యమైనవి.

● ఎస్ఎల్ఈ మహిళల్లో ఎక్కువగా కనిపించే ఓ ముఖ్యమైన వ్యాధి. ఇది కిడ్నీలు, కీళ్లు, చర్మం, మెదడు, కండరాల వంటి అనేక అవయవాలను దెబ్బతీస్తుంది. అది చూపే ప్రభావాన్ని బట్టి కొందరిలో తేలికపాటి నుంచి తీవ్రమైన సమస్యగానూ ఉండవచ్చు. కొందరిలో ప్రాణాపాయానికి దారితీయవచ్చు. ● రుమటాయిడ్ ఆర్థరైటిస్ (ఆర్ఏ) కీళ్ల మీద ప్రభావం చూపే వ్యాధి. సరైన చికిత్స తీసుకోకపోతే కీళ్లు వంకర్లుపోయి, శాశ్వత వైకల్యానికీ దారితీయవచ్చు. ఇది కీళ్లను మాత్రమే కాకుండా లంగ్స్, రక్తనాళాలు, కళ్లు, నాడీవ్యవస్థతో సహా శరీరంలోని ఇతర అవయవాలను లక్ష్యంగా చేసుకుని, ఇతర వ్యవస్థలనూ ధ్వంసం చేసే అవకాశమూ ఉంది. ఈ సమస్యతో బాధపడేవారిలో కొలెస్ట్రాల్ పెరుగుదలకు ఆస్కారం ఎక్కువ. అలాగే నాడీ వ్యవస్థ దెబ్బతినవచ్చు. ఈ కారణాలతో మరణాలకూ అవకాశం ఉంది.



● స్క్లిరోడెర్మా అనే కీళ్లవాతంలో చర్మం గట్టిపడటంతో పాటు జీర్ణవ్యవస్థ, గుండె, లంగ్స్, కిడ్నీల వంటి అవయవాలు ప్రభావితం కావచ్చు. ● యాంటీ ఫాస్ఫోలిపిడ్ యాంటీబాడీ సిండ్రోమ్ అనే కీళ్లవ్యాధిలో రక్తం తరచూ గడ్డకడుతుంది. మహిళల్లో గర్భస్రావాలూ జరుగుతుంటాయి. **ఇవిగాక ఇతర వ్యాధులు చాలానే ఉంటాయి.**

లక్షణాలు : కీళ్లవాతాలకు దాని రకాన్ని బట్టి కొన్ని ప్రత్యేక లక్షణాలుంటాయి. ఈ లక్షణాలు అందరిలోనూ ఒకేలా బయటపడకపోవచ్చు. వ్యాధి రకాన్ని బట్టి, తీవ్రతను బట్టి, బాధితుల వయసు, వారి ఇతర వ్యాధులను బట్టి లక్షణాల తీరు మారుతూ ఉంటుంది.

అయితే దాదాపు అన్ని రకాల కీళ్ల వ్యాధుల్లో కనిపించే సాధారణ లక్షణాలను క్రోడీకరిస్తే... సాయంత్రానికి జ్వరం రావడం, నీరసం, నిస్సత్తువ, అలసట, క్రమంగా బరువు తగ్గడం, ఆకలి మందగించడం లాంటి లక్షణాలు తొలిదశలో కనిపిస్తాయి. ఇవే లక్షణాలు ఇతర వ్యాధుల్లోనూ కనిపిస్తుండటం వల్ల వీటిని ఆర్థరైటిస్‌గా గుర్తించడం కొంచెం కష్టమైన పని.

నిర్దిష్టంగా కీళ్ల విషయానికి వస్తే కీళ్లలో విపరీతమైన నొప్పి, వాపు, అక్కడ ఎర్రగా కందిపోయినట్లుగా అవుతుంది. ఈ లక్షణాలు కనిపించేనాటికి బాధితులు తమ సొంత పనుల్ని కూడా చేసుకోలేని స్థితి వస్తుంది.

ఇతర జాగ్రత్తలు...

వీటిలో చాలావాటికి నివారణ ఉండదు. ఎందుకంటే ఇవి జన్యుపరమైనవీ, జన్యులోపాలతో వచ్చేవి. ఈ కారణంతో ఈ పరిమితి ఉంటుంది. ఈ జన్యులోపాలకు పర్యావరణ కారణాలూ, జీవనశైలీ తోడైనప్పుడు ఇవి బయటపడతాయి. అందుకే ఈ ఏడాది థీమ్‌ను బట్టి మన చేతుల్లో ఉండే అంశాలేమిటో తెలుసుకుని, ఆ మేరకు చర్యలు తీసుకోవడం చాలావరకు మేలు చేయడంతో పాటు... కొంతమేర నివారణకూ తోడ్పడేందుకు అవకాశం ఉంది. ఆ జాగ్రత్తలివి...

● బరువును తగ్గించుకోవాలి. దీనివల్ల మందులు సమర్థంగా పనిచేయడమే కాకుండా గుండె మీద ఒత్తిడి తగ్గుతుంది. ● ఆరోగ్యకరమైన జీవనశైలి పాటిస్తూ, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఇదీ చికిత్సలో భాగమే. దీనివల్ల కీళ్లు వంకర్లు పోవు. ● పొగతాగడం, మద్యపానం అలవాటును పూర్తిగా మానేయాలి. ● క్యాల్షియమ్ సమృద్ధిగా ఉండే ఆహారాల్ని తీసుకోవాలి. ● విశ్రాంతి వల్ల కీళ్లవాతాన్ని నివారించవచ్చునని కొందరు అపోహపడతారు. ఇది పూర్తిగా అవాస్తవం. కీళ్లవాతం వచ్చినవారిలో ఒంటి కదలికలు చురుగ్గా ఉండేలా నడక వంటి వ్యాయామాలు చేయాలి. దాంపత్య జీవితానికి దూరంగా ఉండాలన్నది మరో అపోహ. ఇదీ వాస్తవం కాదు. ఈ అపోహలకు దూరంగా ఉండటమూ బాధితుల చేతుల్లో ఉన్న పనే.

ఈ ఏడాది థీమ్‌ను అనుసరిస్తూ... బాధితులు తగిన జాగ్రత్తల్ని పాటించడం, రుమటాలజిస్టులను సంప్రదించి, వ్యాధిని తొలిదశలోనే గుర్తించి, జీవనశైలిని మెరుగుపరచుకుంటే కీళ్లవ్యాధుల బాధల నుంచి దూరంగా ఉండవచ్చు.

చికిత్స: ఆర్థరైటిస్‌కి కారణమైన కీళ్లవాతాన్ని బట్టి చికిత్స ఉంటుంది. చాలావాటికి కొన్ని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ మందులతోపాటు, చిన్న మోతాదుల్లో స్టెరాయిడ్స్ వాడాల్సిన అవసరం ఉంటుంది. జబ్బు తీవ్రత ఎక్కువగా ఉంటే తగు మోతాదులో స్టెరాయిడ్స్‌తో పాటు 'డిసీజ్ మాడిఫైయింగ్ డ్రగ్స్'ని మొదలుపెట్టాలి. జబ్బు తీవ్రతను అదుపు చేయడం కష్టమైన సందర్భాల్లో కొందరిలో 'బయలాజిక్స్' అనే మందుల్ని ఇవ్వాల్సి ఉంటుంది. అయితే అన్ని రకాల కీళ్లవాతాలకూ ఒకేరకం బయలాజిక్స్ పనిచేయవు. వ్యాధి తీవ్రత, ప్రభావితమైన అవయవం, బాధితులు స్త్రీ లేదా పురుషుడా అన్న అంశంతో పాటు ఒకవేళ బాధితులు మహిళలైతే వారు గర్భవతా లాంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని మందుల్నీ, వాటి మోతాదుల్నీ రుమటాలజిస్టులు నిర్ణయించి, సూచిస్తుంటారు.



డా॥ విజయ ప్రసన్న పరిమి,
సీనియర్ రుమటాలజిస్ట్


'సంపద పంపిణీ సక్రమంగా జరిగితే అట్టడుగు వర్గాలకు చేరుతుంది. అప్పుడే వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 సంచిక: 198

SUNDAY Special | ఆదివారం 8-10-2023

SIMULTANEOUSLY PRINTED AT KARIMNAGAR | HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



సమరానికి సై!

వన్డే ప్రపంచకప్‌లో నేడు ఆస్ట్రేలియాతో భారత్ మ్యాచ్. తొలి విజయంపై ఇరు జట్ల గురి. మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రత్యక్ష ప్రసారం.

- వివరాలు 11లో



గగన్‌యాన్‌లో కీలక ప్రయోగం..

ప్రతిష్టాత్మక గగన్‌యాన్ మిషన్‌లో భాగంగా ఈ నెలాఖరుకు ఫ్లైట్ టెస్ట్ వెహికల్ అబార్ట్ మిషన్-1ను ఇస్రో ప్రయోగించనుంది.

- వివరాలు 6లో



టపాసుల దుకాణంలో అగ్నిప్రమాదం

తమిళనాడు సరిహద్దులోని అత్తిపల్లి వద్ద ఓ బాణసంచా దుకాణంలో చెలరేగిన మంటల్లో 10 మంది కార్మికులు మరణించారు.

- వివరాలు 6లో



మిల్లెట్ల పిండిపై 5% పన్ను

తృణధాన్యాల ఆధారిత పిండిపై 5% పన్ను విధించాలని జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించినట్లు ఆర్థిక మంత్రి సీతారామన్ చెప్పారు.

- వివరాలు 6లో



రాజస్తాన్‌లోనూ కులగణన

బిహార్ బాటలో రాజస్తాన్ పయనిస్తోంది. రాష్ట్రంలో కులగణన చేపట్టనున్నట్లు సీఎం అశోక్ గహ్లోత్ ప్రకటించారు.

- వివరాలు 6లో



గల్లంతైన వారిలో 62 మంది క్షేమం

సిక్కింలో తీస్తా నది వరదల్లో గల్లంతైన వారిలో 62 మంది సురక్షితంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

- వివరాలు 6లో

30 సభలు.. ముప్పేట దాడి

అసెంబ్లీ ఎన్నికల సమరానికి కమలదళం సమాయత్తం

అగ్రనేతలతో పది ఉమ్మడి జిల్లాల్లో విడివిడిగా బహిరంగ సభలు

- కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలతో మరో 30 సభలు కూడా.. షెడ్యూల్ విడుదల నాటి నుంచి ప్రచార గడువు ముగిసేదాకా నిర్వహణ
- కనీసం రోజుకో సభ ఉండేలా పక్కాగా ప్రణాళిక
- ఈ నెల 10న అమిత్ షా రెండుసభలు, 27న మరొకటి..
- 10–27 తేదీల మధ్య మోదీ, నడ్డాలతో రెండేసి సభలు
- కేసీఆర్ సర్కార్, ఎమ్మెల్యేల అవినీతి, అక్రమాలపై క్షేత్రస్థాయిలో ప్రచారం.. రాష్ట్ర పార్టీకి ఊపునిచ్చేలా, ఓటర్లను ఆకట్టుకునేలా ఎన్నికల కార్యాచరణ
- త్వరలోనే 21 స్థానాలకు అభ్యర్థులతో తొలి జాబితా..
- అసంతృప్త నేతలంతా దారిలో పడినట్టేననే అంచనాలు



సాక్షి, హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ అగ్రనాయకత్వం .. వరుసగా బహిరంగ సభలతో ప్రచార దండయాత్రకు సిద్ధమవుతోంది. ఈ నెల మొదట్లోనే రాష్ట్రంలో రెండు బహిరంగ సభల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్రమోదీ నెలాఖరులో మరోసారి రాష్ట్ర పర్యటనకు రానున్నారు. ఈ నెలలోనే పార్టీ అగ్రనేతలు అమిత్ షా, జేపీ నడ్డా, రాజ్‌నాథ్‌సింగ్, నితిన్ గడ్కరీలతోపాటు బీజేపీ రాష్ట్రాల సీఎంలు యోగి ఆదిత్యనాథ్, హిమంత బిశ్వశర్మ తదితరులతో ఉమ్మడి జిల్లాల్లో బహిరంగ సభలను నిర్వహించాలని బీజేపీ నిర్ణయించింది. ఎన్నికల షెడ్యూల్ వెలువడినప్పటి నుంచి ప్రచారం ముగిసేదాకా కనీసం రోజుకొక అగ్రనేత సభ ఉండేలా ప్రణాళికను సిద్ధం చేస్తోంది. ముగ్గురు అగ్రనేతలు పది ఉమ్మడి జిల్లాల పరిధిలో.. ఒక్కో జిల్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో నిర్వహించే ఒక్కో సభలో పాల్గొననున్నారు. అంటే అగ్రనేతలతో 30 సభలు జరగనున్నాయి. కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, ఇతర ముఖ్య నేతల సభలు మరో

మిగతా 5వ పేజీలో ▶

కేసీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టార్గెట్‌గా..

➤ ప్రజల్లో కేసీఆర్ సర్కారు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత ఉందని తమ క్షేత్రస్థాయి సర్వేల్లో తేలిందని బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. ఈ క్రమంలో పకడ్బందీగా ప్రచార కార్యక్రమాలను రూపొందించి.. ఆ వ్యతిరేకతను బీజేపీకి అనుకూలంగా మల్చుకోవడంపై ఫోకస్ చేసినట్టు వివరిస్తున్నాయి. కేసీఆర్ కుటుంబ పాలన, అవినీతి, అక్రమాలను ప్రజల్లో ప్రచారం చేయాలని, కేసీఆర్ సర్కార్ వైఫల్యాలను ఎండగట్టాలని.. ఇదే సమయంలో మోదీ సర్కారు అభివృద్ధి కార్యక్రమాలు, తెలంగాణకు జరిగిన లబ్ధిని జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో ప్రచారం చేయాలని నిర్ణయించినట్టు నేతలు చెప్తున్నారు.

న్యూస్‌రీల్

ఓయూలో హాస్టళ్ల నిర్మాణానికి కేంద్రం రూ. 30 కోట్లు



ఉస్మానియా యూనివర్సిటీలో రెండు ఎస్సీ హాస్టళ్ల నిర్మాణం కోసం కేంద్రం రూ. 30 కోట్లు కేటాయించింది. ప్రధాన మంత్రి అనుసుచిత్ జాతి అభ్యుదయ్ యోజన కింద వాటిని నిర్మించనుంది. బాలికలు, బాలురకు వేర్వేరుగా ఒక్కోదానిలో 250 మంది విద్యార్థులకు వసతి కల్పించేలా హాస్టళ్ల నిర్మాణం చేపట్టనుంది. ఒక్కోదానికి రూ.14.60 కోట్ల చొప్పున ఖర్చవుతుందని అంచనా. ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు.

- 3లో

23నే విజయదశమి

దసరా సెలవుల్లో స్వల్ప మార్పు



సాక్షి, హైదరాబాద్: దసరా పండుగ సెలవుల్లో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. ఈనెల 24, 25వ తేదీలను ప్రభుత్వ సెలవులుగా రాష్ట్ర ప్రభుత్వం ఇది వరకు ప్రకటించగా... ఇప్పుడు ఆ తేదీలను ఒక రోజుకు ముందుకు జరిపింది. 23వ తేదీన విజయదశమి పండుగ సెలవుగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం.. 24న పండుగ తదుపరి సెలవుగా పేర్కొంది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

రేవంత్ కాదు.. రేటెంతరెడ్డి

- ఆయన ఆర్ఎస్ఎస్ మనిషి.. ఎన్నికల తర్వాత బీజేపీలో చేరడం ఖాయం: మంత్రి కేటీఆర్
- కామారెడ్డిలో కేసీఆర్‌కు రికార్డు మెజారిటీ అందించాలి
- మన హ్యాట్రిక్ కోసం మహారాష్ట్ర ఎదురుచూస్తోంది
- అక్కడా గులాబీ జెండా ఎగురవేద్దాం
- కేంద్రంలో కీలకపాత్ర పోషిస్తాం



కామారెడ్డిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కేటీఆర్

సాక్షి, కామారెడ్డి: పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆర్ఎస్ఎస్ మనిషి అని, ఆయన ఎన్నికల తర్వాత పది పన్నెండు మంది ఎమ్మెల్యేలతో కలసి బీజేపీలో చేరడం ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. ''ఓటుకు కోట్లు కేసులో అరెస్టైన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు సీటుకు రేటు కడుతున్నాడు. అందుకే వాళ్ల పార్టీ నేతలే ఆయనను రేటెంతరెడ్డి అంటున్నారు..'' అని విమర్శించారు. శనివారం కేటీఆర్ కామారెడ్డి జిల్లా కేంద్రంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఇక్కడి డిగ్రీ కాలేజీ మైదానంలో జరిగిన కామారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. దక్షిణ భారత దేశం నుంచి వరుసగా మూడుసార్లు ముఖ్యమంత్రి ఎవరూ కాలేదని.. సీఎం కేసీఆర్ మాత్రం

మిగతా 2వ పేజీలో ▶

మరింత ఆసరా.. మరికొంత సాయం!

- రైతులందరికీ పింఛన్‌పై అధ్యయనం పూర్తి!.. ఎన్నికల మేనిఫెస్టోకు బీఆర్ఎస్ ఫినిషింగ్ టచ్
- ఎన్నికల షెడ్యూల్ విడుదల తర్వాత ప్రకటనకు సన్నాహాలు
- విపక్షాల దిమ్మ తిరిగేలా ఉంటుందని ఇప్పటికే సంకేతాలు
- ఆ పార్టీల గ్యారెంటీలు పరిగణనలోకి..

2లో

అసమ్మతిపై హస్తం ముందుచూపు..

- టికెట్ల ప్రకటన తర్వాత రచ్చ జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు
- భంగపడిన వారిని బుజ్జగించేందుకు రంగంలోకి కాంగ్రెస్ దిగ్గజాలు
- పార్టీకి నష్టం వాటిల్లకుండా అధిష్టానం ప్రణాళికలు
- జైరాం రమేశ్, దిగ్విజయ్, మొయిలీ, అశోక్ చవాన్, షిండేలకు బాధ్యతలు

2లో

క్లుప్తంగా...

ఆర్‌ఎస్‌ఎస్ బీ టీం కాంగ్రెస్!

మజ్లిస్ శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్



సాక్షి, హైదరాబాద్: 'బీజేపీ స్టీరింగ్ ఆర్‌ఎస్‌ఎస్ చేతిలో ఉంది. ప్రస్తుతం బీజేపీ బలహీనపడింది. ఆర్‌ఎస్‌ఎస్ ఏ టీం బీజేపీ అయితే, బీ టీం కాంగ్రెస్. అందుకే ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం ఉన్నవారిని కాంగ్రెస్‌లోకి పంపించి కీలక బాధ్యతల్లో కూర్చోబెట్టింది''అని మజ్లిస్ పార్టీ శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ ఆరోపించారు. 'కాంగ్రెస్ పార్టీలో సమర్థులు లేరా.. బయటి నుంచి వచ్చిన చడ్డీ ఐడియాలజీ గల వారికి రథసారథి బాధ్యతలు అప్పగించింది' అని ఎద్దేవా చేశారు. శనివారం హైదరాబాద్ హజ్‌హౌస్‌లో రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఏర్పాటు చేసిన మౌజం, ఇమామ్‌లకు గౌరవ వేతనం ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 'దేవుడి మీద ప్రమాణం చేసి చెబుతున్నా. బాబ్రీ మసీదు కూల్చేసినవారికి దగ్గరయ్యే సమస్యే లేదు'అని స్పష్టం చేశారు. బీజేపీతో పాటు కాంగ్రెస్‌ను కూడా నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేసిందని, పదేళ్లలో సుమారు 30 లక్షల మైనారిటీ పేద కుటుంబాలకు వివిధ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని, ప్రతి పథకం వెనుక మజ్లిస్ పాత్ర ఉందని అక్బరుద్దీన్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో మజ్లిస్, బీఆర్‌ఎస్‌లకు మద్దతు ఇచ్చి బంగారు తెలంగాణ కోసం కలిసి రావాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు.

ఎంఐఎంది తెలంగాణ విద్రోహచరిత్ర

టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ రియాజ్



సాక్షి, హైదరాబాద్: ఎంఐఎం పార్టీ చరిత్రంతా తెలంగాణ విద్రోహమేనని, నిజాంకాలం నుంచి నేటి వరకు తెలంగాణ అస్తిత్వానికి భిన్నంగానే ఆ పార్టీ వ్యవహరించిందని టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ రియాజ్ విమర్శించారు. నాడు హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతి రేకంగా పోరాడుతుంటే ఎంఐఎం మాత్రం నిజాంకు అండగా ఉంటూ దుర్మార్గమైన పాత్ర పోషించిందని తెలిపారు. శనివారం గాంధీభవన్‌లో విలేకరుల సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధులు సయ్యద్ నిజాం, శ్రీకాంత్ యాదవ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఎంఐఎం నేతలు అసద్, అక్బరుద్దీన్ కాంగ్రెస్ పార్టీ, రేవంత్‌రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. షేక్ బందగీ, షోయబుల్లాఖాన్, మగ్దూం మొహియుద్దీన్‌లు తెలంగాణ పేదల పక్షాన నిలిచి అమరత్వాన్ని సాధించారని, కానీ ఎంఐఎం మాత్రం మతోన్మాద వైఖరితో భూస్వాములతో మిలాఖత్ అయిందని ఆరోపించారు. తెలంగాణ ముస్లిం సమాజం, ఇతర వర్గాలు, సమూహాలతో కలిసి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాటం చేస్తే, ఎంఐఎం పార్లమెంటు సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిందన్నారు.

సీఎం అనారోగ్యంతో ఉంటే..

వీరు ప్రారంభోత్సవాలు చేస్తున్నారు: మురళీధర్‌రావు



సాక్షి, హైదరాబాద్: సీఎం కేసీఆర్ అనారోగ్యంతో ఉంటే మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులు పోటీలు పడి ప్రారంభోత్సవాలు చేస్తున్నారని, ఇంతకంటే రాష్ట్రంలో కుటుంబపాలనకు ఉదాహరణ ఏం కావాలని బీజేపీ నేత, మధ్యప్రదేశ్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మురళీధర్‌రావు ప్రశ్నించారు. బావ బావమరుదులు రాష్ట్రాన్ని చెరిసగం పంచుకున్నట్టు కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. అధికార బీఆర్‌ఎస్‌పై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందని, దీంతో ప్రజల దృష్టిని మరల్చేందుకు, గందరగోళం సృష్టించేలా బీఆర్‌ఎస్–కాంగ్రెస్ కలసి కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎంఐఎం, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ అన్నీ కుటుంబ పార్టీలేనని, బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌ల వ్యాపార భాగస్వామి ఎంఐఎం అని ధ్వజమెత్తారు. ఈ మూడు పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పరిచేలా ప్రజలు నిర్ణయించుకున్నారని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్‌కు బీజేపీయే నిజమైన ప్రత్యామ్నాయమని మురళీధర్‌రావు పేర్కొన్నారు.

ఇదం జగత్



..పూర్తిగా సీఎం అభ్యర్థులతో నిండిన ఏకైక పార్టీ మన పార్టీనే సార్!

మరింత ఆసరా.. మరికొంత సాయం!

రైతులందరికీ పింఛన్‌పై అధ్యయనం పూర్తి

- ఎన్నికల మేనిఫెస్టోకు బీఆర్‌ఎస్ ఫినిషింగ్ టచ్
- ఎన్నికల షెడ్యూల్ విడుదల తర్వాత ప్రకటనకు సన్నాహాలు
- విపక్షాల దిమ్మ తిరిగేలా ఉంటుందని ఇప్పటికే సంకేతాలు
- ఆ పార్టీల హామీలు, గ్యారంటీలు పరిగణనలోకి..



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల వాతావరణం వేడెక్కుతున్న నేపథ్యంలో అధికార భారత్ రాష్ట్ర సమితి పార్టీ మేనిఫెస్టోకు తుది మెరుగులు దిద్దడంలో నిమగ్నమైంది. ప్రధాన విపక్ష పార్టీలు కాంగ్రెస్, బీజేపీ ఇస్తున్న హామీలకు మించిన అంశాలతో ఎన్నికల ప్రణాళికను రూపొందిస్తున్నట్టు తెలిసింది. ఈ నెలలో ప్రకటించే బీఆర్‌ఎస్ మేనిఫెస్టో ప్రతిపక్షాలకు దిమ్మ తిరిగేలా ఉంటుందని మంత్రి హరీశ్‌రావు పదే పదే చెబు తుండటం గమనార్హం. కాగా రైతుబంధు, ఆసరా పింఛన్ల పథకం కింద ఇస్తున్న మొత్తాన్ని పెంచడంపై కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ల మొత్తాన్ని పెంచడంతో పాటు రైతులందరికీ పింఛన్ ఇవ్వాలనే ప్రతిపాదన సాధ్యాసాధ్యాలపై అధ్యయనం పూర్తయినట్లు తెలిసింది. రైతుబంధు, సామాజిక పింఛన్లు ఎంత మేర పెంచాలనే అంశంపై సీఎం కేసీఆర్ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పార్టీ వర్గాలు చెబుతు న్నాయి. వరంగల్‌లో ఈ నెల 16న బహిరంగ సభ వేదికగా పార్టీ మేనిఫెస్టోను ప్రకటించాలని బీఆర్‌ఎస్ భావించింది. అయితే పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వరంగల్ సభ వాయిదా పడే అవకాశముంది. ఈ నేపథ్యంలోనే ఎన్నికల షెడ్యూల్ వెలువడ్డాక త్వరగా మేనిఫెస్టోను ప్రకటించాలని కేసీఆర్ నిర్ణయించినట్లు తెలిసింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ తేదీకి ఐదు రోజుల ముందు మాత్రమే బీఆర్‌ఎస్ పార్టీ తన మేనిఫెస్టోను ప్రకటించింది. అయితే చాలా తక్కువ వ్యవధి కారణంగా మేనిఫెస్టోలోని అంశాలను ప్రజల్లోకి సరిగా తీసుకెళ్లలేకపోయినట్లు ఆ తర్వాత పార్టీ గుర్తించింది. ఈ నేపథ్యంలోనే ఈసారి వీలైనంత త్వరగా మేనిఫెస్టో విడుదల చేయాలని కేసీఆర్ భావిస్తున్నట్టు పార్టీవర్గాలు వెల్లడించాయి.

విపక్షాల మేనిఫెస్టోలపై నజర్

గతంలో యువత, రైతు డిక్లరేషన్లు ప్రకటించిన కాంగ్రెస్ ఇటీవల తుక్కుగూడ సభ వేదికగా ఆరు గ్యారంటీల పేరిట ఎన్నికల హామీలను ప్రకటించింది. కర్ణాటక ఎన్నికల్లో ఐదు గ్యారెంటీలు ఫలితాన్ని ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణలో ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రధానంగా ప్రచారంలో పెడుతోంది. ఎన్నికల మేనిఫెస్టోలో మరిన్ని జనాకర్షక పథకాలను కూడా చేర్చే అవకాశముంది. బీఆర్‌ఎస్ బంగారు తెలంగాణ నినాదానికి విరుగుడుగా తాము సామాజిక తెలంగాణ నినాదాన్ని ఎత్తుకుని, ఆ మేరకు మేనిఫెస్టోలో ప్రతిఫలించేలా చూస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు చెబుతున్నారు. మరోవైపు బీజేపీ కూడా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ఎన్నికల ప్రణాళికపై కసరత్తు చేస్తోంది. ఇలా రెండు ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ప్రకటించే తాయిలాలు, ఇచ్చే హామీలను బీఆర్‌ఎస్ పరిగణనలోకి తీసుకుంటోందని, ఆయా అంశాలను మరిపించేలా బీఆర్‌ఎస్ మేనిఫెస్టో ఉండబోతోందని పార్టీ నేతలు చెబుతున్నారు.

అన్ని పథకాల మొత్తాలు పెంపు?

బీఆర్‌ఎస్ ప్రభుత్వం తొలిసారిగా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆసరా పింఛన్ల మొత్తాన్ని రూ.200 నుంచి రూ.1,000కి పెంచింది. వితంతువులు, వృద్ధులు తదితరులకు ఇచ్చే ఈ పింఛన్‌ను తర్వాత రూ.2,016కు పెంచింది. కాగా ఈ మొత్తాన్ని రూ.3,016కు పెంచే అవకాశముందని, ఈ మేరకు మేనిఫెస్టోలో చేరుస్తున్నట్టు తెలుస్తోంది. వికలాంగుల పింఛన్ రూ.1,500తో ప్రారంభమై ప్రస్తుతం రూ.4,016కు చేరింది. ఈ మొత్తాన్ని కూడా మరో రూ.1,000 మేర పెంచే సూచనలు కనిపిస్తున్నాయి. ఇక రైతుబంధు పథకం కింద ఏటా రెండు విడతల్లో కలుపుకొని ఎకరానికి రూ.10 వేలు చొప్పున ఇస్తుండగా, దీనిని రూ.12 వేలకు పెంచేలా ప్రతిపాదించినట్లు సమాచారం. అలాగే కేసీఆర్ కిట్ పథకం కింద ఇస్తున్న రూ.12 వేలను రూ.15 వేలకు పెంచాలనే ప్రతిపాదనపై సీఎం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని మేనిఫెస్టో రూపకల్పన కసరత్తులో పాల్గొంటున్న నేతలు చెప్తున్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద ఇస్తున్న మొత్తాన్ని కూడా పెంచడం ద్వారా విపక్షాల దూకుడుకు అడ్డుకట్ట వేయాలని కేసీఆర్ భావిస్తున్నట్టు సమాచారం.

అసమ్మతిపై హస్తం ముందుచూపు

- టికెట్ల ప్రకటన తర్వాత రచ్చ జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు
- భంగపడిన వారిని బుజ్జగించేందుకు రంగంలోకి కాంగ్రెస్ దిగ్గజాలు




సాక్షి, హైదరాబాద్: టికెట్ల కేటాయింపు అనంతరం తలెత్తే పరిణామాలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ అధిష్టానం ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోంది. పార్టీకి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఇప్పటినుంచే ప్రణాళికలు రచిస్తోంది. రాష్ట్రంలోని చాలా నియోజకవర్గాల్లో టికెట్ల కోసం బహుముఖ పోటీ ఉన్న నేపథ్యంలో టికెట్లు ప్రకటించిన తర్వాత ఎలాంటి అసమ్మతి ప్రబలకుండా చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం పార్టీ దిగ్గజాలను రంగంలోకి దించనుంది. కేంద్ర మాజీ మంత్రులు జైరాం రమేశ్, దిగ్విజయ్‌సింగ్, వీరప్పమొయిలీ, అశోక్ చవాన్, సుశీల్‌కుమార్ షిండే తదితరులను ఇందుకోసం ఎంపిక చేసిందని, వీరంతా తొలి జాబితా వెలువడడానికి ముందే రంగంలోకి దిగుతారని తెలుస్తోంది.

8 క్లస్టర్లుగా విభజన..

టికెట్ల ప్రకటన తర్వాత జాగ్రత్తలు తీసుకునేందుకు గాను రాష్ట్రాన్ని ఎనిమిది క్లస్టర్లుగా అధిష్టానం విభజించిందనే చర్చ గాంధీభవన్ వర్గాల్లో జరుగుతోంది. ప్రతి 15 అసెంబ్లీ నియోజకవర్గాలను ఒక డివిజన్ గా గుర్తించి, ఆయా డివిజన్లలో టికెట్లు ఆశించి భంగపడిన నేతలతో ఏఐసీసీ దూతలు చర్చలు జరిపి వారిని బుజ్జగిస్తారని సమాచారం. అభ్యర్థుల ఖరారుకు ఎంపిక చేసుకున్న ప్రాతిపదికలు, సామాజిక సమీకరణలను వారికి ముఖ్య నేతలు వివరించి భవిష్యత్తుపై భరోసా కల్పిస్తారని తెలుస్తోంది. మహేశ్వరం నియోజకవర్గ టికెట్ విషయంలో జరిగిన రచ్చను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తులో అలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడంలో భాగంగానే అధిష్టానం ఈ ఏర్పాట్లు చేస్తోందని గాంధీభవన్ వర్గాలంటున్నాయి.

నిజామాబాద్ కేంద్రంగానే పసుపు బోర్డు ఏర్పాటు చేయాలి

కాంగ్రెస్ కిసాన్ సెల్ డిమాండ్



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో పసుపు బోర్డును నిజామాబాద్ కేంద్రంగానే ఏర్పాటు చేయాలని టీపీసీసీ కిసాన్ సెల్ డిమాండ్ చేసింది. యూపీఏ హయాంలోనే తాము పసుపు బోర్డు ప్రతిపాదన పెట్టామని, ఇందుకోసం 40 ఎకరాల భూమి కూడా కేటాయించామని ఏఐసీసీ కిసాన్ సెల్ వైస్‌చైర్మన్ ఎం. కోదండరెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ కేంద్రంగా పరిశోధనలతో పాటు ప్రాసెసింగ్, మార్కెటింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసినప్పుడే పసుపు బోర్డు తెలంగాణ రైతాంగానికి ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో టీపీసీసీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం టీపీసీసీ కిసాన్‌సెల్ అధ్యక్షుడు సుంకేట అన్వేశ్‌రెడ్డితో కలసి కోదండరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ... బీజేపీ ఎంపీ అభ్యర్థి గెలిచినప్పుడే ఈ బోర్డును ప్రకటించి ఉంటే రైతులకు న్యాయం జరిగేదని, ఇప్పుడు విడుదల చేసిన గెజిట్‌లో కూడా సంపూర్ణ సమాచారం లేదని తెలిపారు. గెజిట్‌లో ఏయే అంశాలు పెట్టాలన్న దానిపై ప్రధాని మోదీకి లేఖ రాస్తామని వెల్లడించారు.

పీసీసీ గీతకార్మిక విభాగం ఏర్పాటు

అధ్యక్షుడిగా నాగరాజు గౌడ్

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కల్లుగీత కార్మిక విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఈ మేరకు గీతకార్మిక విభాగం ఏర్పాటుకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ అనుమతినివ్వడంతో.. కేశం నాగరాజు గౌడ్‌ను అధ్యక్షునిగా నియమిస్తూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.మహేశ్‌కుమార్‌గౌడ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. త్వరలోనే పూర్తిస్థాయి కార్యవర్గాన్ని కూడా ప్రకటించనున్నట్టు సమాచారం.

మేనిఫెస్టో అంశాలపై ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం: బూర



సాక్షి, హైదరాబాద్: రానున్న ఎన్నికల దృష్ట్యా వివిధ అంశాలతో ముసాయిదా రూపొందించి పార్టీ అధిష్టానానికి, మేనిఫెస్టో కమిటీకి అందజేస్తామని బీజేపీ సోషల్ ఔట్‌రీచ్ డ్రాఫ్టింగ్ కమిటీ కన్వీనర్ బూర నర్సయ్యగౌడ్ తెలిపారు. ఇప్పటికే వివిధ బీసీ, ఇతర వర్గాలతో చర్చలు ప్రారంభించినట్టు, మేనిఫెస్టోలో చేర్చబోయే అంశాలపై ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్టు చెప్పారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఇటీవలే ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనను మోదీ ప్రారంభించారని, కేంద్రం రూ.13 వేల కోట్ల నుంచి రూ. 15 వేల కోట్ల బడ్జెట్‌తో 18 సాంప్రదాయిక వృత్తులకు ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు. దీనివల్ల చర్మకారులు, మేస్త్రీలు, స్వర్ణకారులు, దర్జీలు, కమ్మరి, కుమ్మరి, శిల్పి, వడ్రంగులు సహా ఇతర వర్గాలకు లబ్ధి చేకూరుతుందన్నారు.ఈ పథకాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నామన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో బీసీలు తీవ్ర అన్యాయానికి గురయ్యారని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆలె భాస్కర్ విమర్శించారు.

నేడు కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ భేటీ!

- అసెంబ్లీ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు పూర్తి చేసే చాన్స్
- 10న పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ భేటీ తర్వాత స్పష్టత



సాక్షి, న్యూఢిల్లీ: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఎంపికపై మలి దఫా కసరత్తు చేసేందుకు కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ ఆదివారం భేటీ కానుంది. ఇప్పటికే ఎంపిక చేసిన స్థానాలతోపాటు మిగతా చోట్ల అభ్యర్థుల ఖరారు ప్రక్రియను పూర్తి చేయనుంది. ఇందుకోసం కమిటీ చైర్మన్ మురళీధరన్ శనివారం ఉదయమే ఢిల్లీకి చేరుకోగా.. మిగతా నేతలు కూడా ఒక్కొక్కరుగా వస్తున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, ఇతర సభ్యులు ఆదివారం ఉదయం ఢిల్లీకి చేరుకుంటారని పార్టీ వర్గాలు చెప్తున్నాయి.

కసరత్తు పూర్తి చేసే దిశగా..

గత నెల 21, 22 తేదీల్లో నిర్వహించిన కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ భేటీల్లో 40 స్థానాల్లో ఒక్కో అభ్యర్థిని, మరో 35 స్థానాల్లో ఇద్దరి పేర్ల చొప్పున ఎంపిక చేశారు. ఈ దఫా భేటీలో రెండేసి పేర్లను ఎంపిక చేసినచోట్ల ఇటీవల నిర్వహించిన ఫ్లాష్ సర్వేల ఆధారంగా ఒకరి పేరును ఖరారు చేయనున్నట్టు తెలిసింది. వీటితోపాటు మిగతా స్థానాల్లోనూ అభ్యర్థులను వడపోయనున్నట్టు సమాచారం. మొత్తంగా 75–80 స్థానాల్లో ఒక్కో అభ్యర్థి పేరు, మరో 30–35 వరకు స్థానాల్లో ఇద్దరి పేర్లను పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీకి పంపే అవకాశాలు ఉన్నాయని తెలిసింది. ఈ నెల 10న జరిగే కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో తీసుకునే నిర్ణయాల మేరకు.. ఈ నెల 14 తర్వాత తొలిజాబితా విడుదల చేసే అవకాశం ఉందని పార్టీవర్గాలు చెప్తున్నాయి. ఇలా అభ్యర్థుల ఎంపిక కసరత్తు చివరిదశకు వచ్చిన నేపథ్యంలో.. ఆశావహులు చాలా మంది ఢిల్లీలో మకాం వేసి.. ఏఐసీసీ పెద్దలు, రాష్ట్ర ముఖ్యనేతలను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.

కాంగ్రెస్ రనౌట్ కావడం ఖాయం

ఆ పార్టీ పరిస్థితి వెస్టిండీస్ టీంలా ఉంది

- ఒక్క సీటు కూడా రాక బీజేపీ డకౌట్ ఖాయం
- హంగ్ కాదు.. కేసీఆర్ సెంచరీ కొడతారు
- రేవంత్‌రెడ్డి రేపు ఏ పార్టీలో ఉంటాడో...
- జహీరాబాద్, మంచిర్యాల సభల్లో మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలు



సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీశ్‌రావు. చిత్రంలో బాల్క సుమన్, చిన్నయ్య, వెంకటేశ్ నేత

సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి/ మంచిర్యాల: కాంగ్రెస్ పార్టీ పరిస్థితి క్రికెట్‌లో వెస్టిండీస్ టీం మాదిరిగా తయారైందని.. ఒకప్పుడు వరల్డ్‌కప్ గెలిచిన ఆ టీం ఇప్పుడు ఇదే వరల్డ్‌కప్‌కు క్వాలిఫై కూడా కాలేదని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి టి.హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. అలాగే ఒకప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు కనీసం ప్రతిపక్ష పార్టీ హోదాకు కూడా క్వాలిఫై కాలేదన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ రనౌట్ కావడం ఖాయమని.. బీజేపీ డకౌట్ అవుతుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ సెంచరీ కొడతారని ధీమా వ్యక్తం చేశారు. శనివారం సంగారెడ్డి, మంచిర్యాల జిల్లాల్లో హరీశ్‌రావు పర్యటించారు. ఝరాసంగం మండలంలోని కేతకీ సంగమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జహీరాబాద్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జహీరాబాద్‌లో ఏర్పాటు చేసిన బహిరంగసభలో హరీశ్‌రావు ప్రసంగించారు. రాష్ట్రంలో 30 స్థానాల్లో కాంగ్రెస్‌కు అభ్యర్థులు లేకుండా పోయారని ఎద్దేవా చేశారు. ఫేక్ సర్వేలతో కాంగ్రెస్ సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తోందన్నారు. అధికారంలో ఉన్న కర్ణాటక రాష్ట్రంలో కనీసం తాగునీటిని కూడా సరిగ్గా సరఫరా చేయలేని కాంగ్రెస్.. తెలంగాణలో అధికారం కోసం అమలుకు వీలు కాని హామీలను ఇస్తోందని హరీశ్‌రావు విమర్శించారు.

హంగ్ కాదు.. హ్యాట్రిక్...

బీజేపీ తీరును కూడా మంత్రి హరీశ్ తూర్పారబట్టారు. రాష్ట్రంలో హంగ్ ఫలితాలు వస్తాయని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందని, తెలంగాణలో హంగ్ రాదని, ముఖ్యమంత్రి కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. తన సొంత రాష్ట్రం హిమాచల్‌ప్రదేశ్‌లో గెలువలేని జేపీ నడ్డా.. తెలంగాణలో బీజేపీని ఎలా గెలిపిస్తారని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, కలెక్టర్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

'కాళేశ్వరం'ముంపునకు శాశ్వత పరిష్కారం

కాళేశ్వరం ప్రాజెక్టు ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం చూపుతామని హరీశ్‌రావు హామీనిచ్చారు. మంచిర్యాల, చెన్నూరు నియోజకవర్గాల్లో ప్రాణహిత, గోదావరి వరదలతో నష్టపోకుండా సర్వే చేయిస్తామని చెప్పారు. వరద ముంపు సమస్యపై స్పందించిన మంత్రి హరీశ్‌రావుకు బాల్క సుమన్ వేదికపైనే పాదాభివందనం చేశారు. మంత్రి పర్యటనలో ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యేలు బాల్క సుమన్, నడిపల్లి దివాకర్‌రావు, ఎంపీ వెంకటేశ్ నేత పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాలకు మైండ్ బ్లాక్ అవుతుంది

కాంగ్రెస్ గురించి రేవంత్‌రెడ్డికి ఏం తెలుసని హరీశ్‌రావు అన్నారు. టీడీపీలో ఉండి సోనియా గాంధీని బలి దేవత అన్నాడని, ఇప్పుడు దేవత అని పొగుడుతున్నాడని విమర్శించారు. నాటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి చెప్పుల గుర్తుతో పార్టీ పెట్టి బీజేపీలో చేరారని, నాటి పీసీసీ అధ్యక్షుడు బొత్స వైసీపీలో చేరారని, నువ్వు ఏబీవీపీ, టీఆర్‌ఎస్, తెలుగుదేశం, ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరావని, రేపు ఏ పార్టీలోకి వెళ్తావని రేవంత్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. శనివారం మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గోదావరిపై నిర్మిస్తున్న పడ్తనపల్లి ఎత్తిపోతల పథకం, 33/11కేవీ సబ్‌స్టేషన్, చెన్నూరు పట్టణంలో 50 పడకల ఆసుపత్రి ప్రారంభం, దోభీఘాట్‌కు శంకుస్థాపన, సుద్దాల వంతెనను మంత్రి ప్రారంభించారు. దోనబండ సభ, చెన్నూరు పట్టణంలో రోడ్ షోలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని, ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. త్వరలో సీఎం కేసీఆర్ ప్రకటించే మేనిఫెస్టోతో ప్రతిపక్షాల మైండ్‌బ్లాక్ అవుతుందన్నారు. మంచిర్యాల, చెన్నూరు ఎమ్మెల్యేలు దివాకర్‌రావు, బాల్క సుమన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి



గోదాంను ప్రారంభిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తదితరులు

జడ్చర్ల: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ బీఆర్‌ఎస్ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. శనివారం జడ్చర్ల మున్సిపాలిటీలోని నాగసాల శివారులో సింగిల్‌విండో వ్యవసాయ గోదాంను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వ్యవసాయ సంస్కరణల ఫలితంగా సాగు విస్తీర్ణం పెరిగిందని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో గోదాంల నిల్వసామర్థ్యం 70 లక్షల మెట్రిక్ టన్నుల వరకు పెంచామన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ అధ్యక్షుడు వాల్యానాయక్, డీసీసీబీ చైర్మన్ నిజాంపాషా, బాదేపల్లి సింగిల్ విండో చైర్మన్ సుదర్శన్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవం ఉంది కాబట్టే కాళ్లు పట్టుకోలే..

- మిడ్ మానేరు నిర్వాసితుల సమస్యలపై ఎమ్మెల్యే చెన్నమనేని
- మంత్రిని అయ్యుంటే సమస్యలు పరిష్కరించేవాడిని..



అనుపురంలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు తదితరులు

వేములవాడ అర్బన్: 'ముంపు గ్రామాల సమస్యల పరిష్కారం కోసం కాళ్లు పట్టుకునుడు తప్ప అన్నీ చేసిన. చెన్నమనేని రాజేశ్వర్‌రావు కొడుకునే కాబట్టే ఆత్మగౌరవంతో ఉన్నా. అవసరమైతే భవిష్యత్‌లో ముంపు గ్రామాల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తా.'అని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు వ్యాఖ్యానించారు. వేములవాడ మండలం అనుపురం, శాభాష్‌పల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుతో కలిసి శనివారం ప్రారంభించారు. రమేశ్‌బాబు మాట్లాడుతూ మిడ్‌మానేరు ముంపు గ్రామాల సమస్యల పరిష్కారం కోసం ఎక్కని గడప లేదని, అసెంబ్లీలో సైతం ప్రతిపక్షం మాదిరిగా మాట్లాడానని గుర్తు చేసుకున్నారు. ఈ విషయాన్ని మంత్రి కేటీఆర్ దృష్టికి సైతం తీసుకెళ్లానని, తాను మంత్రినైతే సమస్యలు పరిష్కరించేవాడినని అన్నారు. రూ.40 కోట్లు మంజూరైతే నిర్వాసితుల సమస్యలు పరిష్కారమవుతాయని, ఆ నిధులు తేవడం తనకు సమస్యగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష్మీనరసింహారావు అడిగితే మంత్రి కేటీఆర్ ఇవ్వవచ్చని, వారంలోగా ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపీపీ బూర వజ్రమ్మ, జెడ్పీటీసీ మ్యాకల రవి, పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

రేవంత్ కాదు.. రేటెంతరెడ్డి

▶ మొదటి పేజీ తరువాయి

ఈసారితో కచ్చితంగా హ్యాట్రిక్ సాధిస్తారని కేటీఆర్ పేర్కొన్నారు. దేశమంతటా తెలంగాణ గురించే చర్చ నడుస్తోందని, ఇక్కడ బీఆర్‌ఎస్ విజయం కోసం మహారాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని చెప్పారు. ఆ రాష్ట్రంలో చాలా మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు, జెడ్పీ మెంబర్లు బీఆర్‌ఎస్‌తో కలసి రావడానికి సిద్ధంగా ఉన్నారని.. తెలంగాణలో గెలిచాక మహారాష్ట్రలోనూ గులాబీ జెండా ఎగురవేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మహారాష్ట్రలో సాధించే విజయంతో కేంద్రంలో కీలక భూమిక పోషిస్తామని పేర్కొన్నారు.

దేశ రాజకీయాలకు దిక్సూచిగా..

సీఎం కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా సంచలనమేనని కేటీఆర్ చెప్పారు. ''మొదట సిద్దిపేటలో పోటీ చేసిన ఆయన టీఆర్‌ఎస్‌ను స్థాపించారు. కరీంనగర్‌లో పోటీచేసి ఢిల్లీకి తెలంగాణవాదాన్ని తీసుకువెళ్లారు. మహబూబ్‌నగర్‌లో పోటీ చేసి దేశాన్ని ఒప్పించి రాష్ట్రం సాధించారు. గజ్వేల్‌లో పోటీచేసి ఉద్యమ తెలంగాణను ఉజ్వల తెలంగాణగా తీర్చిదిద్దారు. పదేళ్ల స్వల్పకాలంలోనే వందేళ్ల ప్రగతి సాధించారు. కామారెడ్డిలో భారీ మెజారిటీతో విజయం ద్వారా హ్యాట్రిక్ సీఎంగా రికార్డు సాధించి, దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలుస్తారు..'' అని పేర్కొన్నారు. కామారెడ్డిలో కేసీఆర్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయగానే కాంగ్రెస్, బీజేపీల నాయకులు వణికిపోయి పోటీచేయడం కన్నా ఇంట్లో పడుకోవడమే మంచిదనే భావనతో ఉన్నారని వ్యాఖ్యానించారు. కేసీఆర్‌ను దేశంలోనే అఖండ మెజారిటీతో గెలిపించడం ద్వారా సరికొత్త చరిత్ర లిఖించాలని పిలుపునిచ్చారు. కర్ణాటక నుంచి కాంగ్రెస్ వాళ్లకు అడ్డగోలుగా డబ్బులు వస్తాయని, అదానీ నుంచి బీజేపీ వాళ్లకు డబ్బులు వస్తున్నాయని.. బీఆర్‌ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు.



కామారెడ్డిలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో ప్రశాంత్‌రెడ్డి, గంప గోవర్ధన్, బీబీ పాటిల్

నామినేటెడ్ పదవులు ఇస్తాం

రకరకాల సమీకరణాల దృష్ట్యా టికెట్ల కేటాయింపులో ముదిరాజ్‌లు, మరికొన్ని కులాలకు అవకాశం దక్కలేదని.. అయితే వారికి ఎమ్మెల్సీలుగా, చైర్మన్లుగా అవకాశం ఇస్తామని చెప్పారు. సీఎం కేసీఆర్ పోటీచేసే కామారెడ్డి నియోజకవర్గంలోని గ్రామాల వారీగా, పట్టణాల్లో వార్డుల వారీగా ప్రత్యేక మేనిఫెస్టోలు రూపొందించి, అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. కామారెడ్డి నియోజకవర్గానికి తనతోపాటు మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌లు ఇన్‌చార్జులుగా ఉంటారని తెలిపారు. ఏ ఊరికి ఏం కావాలో నివేదికలు రూపొందించి అప్పగించాలన్నారు. సభలో మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎంపీ బీబీ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన చీకోటి ప్రవీణ్

పార్టీలోకి ఆహ్వానించిన డీకే అరుణ



చీకోటి ప్రవీణ్‌కు బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న డీకే అరుణ

కాచిగూడ (హైదరాబాద్): ధర్మరక్ష సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, క్యాసినో కింగ్ చీకోటి ప్రవీణ్ బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ సమక్షంలో శనివారం ఆ పార్టీలో చేరారు. బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రవీణ్‌తోపాటు ఆయన అనుచరులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు, పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావుతో కలిసి డీకే అరుణ మాట్లాడుతూ సీఎం పదవి కోసం మంత్రి కేటీఆర్.. సీఎం కేసీఆర్ ఆరోగ్యంపై పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతుంటే ఆస్పత్రిలో చేర్పించకుండా ఫామ్‌హౌస్‌లో ఉంచడం అనుమానాలకు దారితీస్తోందన్నారు. సీఎం ఆరోగ్యంపట్ల జాగ్రత్తలు తీసుకోకుండా మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులిద్దరే తెలంగాణలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారని, ఎవరికి వారే సీఎం పదవి కోసం పాకులాడుతున్నారని ధ్వజమెత్తారు. ఉద్యోగాల కోసం దొంగ నోటిఫికేషన్లు వేసి నిరుద్యోగులను మోసగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కానిస్టేబుల్ పరీక్షల ఫలితాలు ప్రకటించారని, అందులో కూడా అభ్యర్థులకు తీవ్ర నష్టం జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఒకసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రవీణ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించిందని, ధర్మరక్షణ కోసం బీజేపీలో చేరినట్లు తెలిపారు. అధిష్టానం నిర్ణయం మేరకు పార్టీ కోసం పనిచేస్తానని, పార్టీ ఆదేశిస్తే ఎక్కడి నుంచి అయినా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

క్లుప్తంగా...

'మినీ గురుకుల' కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసు పెంపు

వేతనాల్లో 30% పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు

సాక్షి,హైదరాబాద్: తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ పరిధిలోని 29 మినీ గురుకులాల్లో పని చేస్తున్న 418 మంది కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసును రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాటు పొడిగించింది. వచ్చే ఏడాది మార్చి 31 వరకు కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసును కొనసాగించడంతో పాటు ఉద్యోగుల వేతనాలను 30% పెంచుతూ రాష్ట్ర ఆర్థిక శాఖ సహాయ కార్యదర్శి హరిత శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం పట్ల తెలంగాణ మినీగురుకులం ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమావత్ జ్యోతి, బానోత్ లక్ష్మి, ఉపాధ్యక్షులు కవిత, అనూష హర్షం వ్యక్తం చేశారు. కాంట్రాక్టు ఉద్యోగుల వేతనాలను పెంచిన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్, సొసైటీ కార్యదర్శి నవీన్ నికోలస్‌కు టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.జంగయ్య, చావ రవి ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

పాత పింఛన్ విధానం అమలు చేయండి

సీపీఎస్ రద్దుపై మంత్రి కేటీఆర్‌కు టీఎస్‌సీపీఎస్‌ఈయూ విజ్ఞప్తి



సాక్షి, హైదరాబాద్: కాంట్రిబ్యూటరీ పింఛన్ విధానం (సీపీఎస్) రద్దు కోసం రాష్ట్రంలోని మూడు లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలు ఎదురుచూస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం పాత పింఛన్ విధానాన్ని అమల్లోకి తెచ్చి వారి నిరీక్షణకు తెరదించాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్‌ఈయూ) విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం స్థితప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి కల్వల శ్రీకాంత్ తదితరులు శనివారం బేగంపేట విమానాశ్రయంలో మంత్రి కేటీ రామారావును కలసి వినతిపత్రం అందజేశారు. పాత పింఛన్ విధానాన్ని అమలు చేసే సాధ్యాసాధ్యాలను వివరిస్తూ నివేదికను కూడా అందజేశారు. పాతపింఛన్ విధానం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి అదనపు భారం పడదని మంత్రికి వెల్లడించామని, తమ విజ్ఞప్తి పట్ల మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించారని స్థితప్రజ్ఞ వెల్లడించారు.

ఎరుకల సాధికారతకు 'యస్'

అమలుకు ప్రభుత్వం నిర్ణయం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని ఎరుకల సామాజిక వర్గం కోసం ప్రభుత్వం సరికొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. ఎరుకల ఎంపవర్‌మెంట స్కీం (యస్) పేరిట తలపెట్టిన ఈ కార్యక్రమం ద్వారా రూ.60 కోట్ల నిధులను వివిధ రాయితీల రూపంలో పందుల పెంపకం సొసైటీలకు ఆర్థిక సాయాన్ని అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ట్రైకార్) పందుల పెంపకం, స్లాటర్ హౌస్, కోల్డ్ స్టోరేజీలకు, రవాణా, ఫోర్క్ రిటైల్ మార్కెట్ల ఏర్పాటు కోసం అర్హత ఉన్న లబ్ధిదారులకు పథకం ద్వారా ఆర్థిక సాయం చేస్తుంది. ఒక్కో యూనిట్‌కు గరిష్టంగా రూ.30 లక్షల వరకు నిర్ధారిస్తూ ఇందులో 50 శాతం మేర రాయితీ ఇవ్వనున్నది. 40 శాతం బ్యాంకు రుణం, మరో 10 శాతం లబ్ధిదారులు భరించాల్సి ఉంటుంది. ఈ పథకం మంజూరు కోసం జిల్లాస్థాయిలో కలెక్టర్ల అధ్యక్షతన కమిటీ పర్యవేక్షిస్తుంది. ఇక రాష్ట్ర స్థాయిలో గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి నేతృత్వంలో మరో కమిటీ పర్యవేక్షిస్తుంది. ఈ మేరకు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి క్రిస్టినా చోంగ్తు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

'అన్ని రాష్ట్రాలు బీసీల లెక్కలు తేల్చాలి'



సాక్షి, హైదరాబాద్: బీహార్ రాష్ట్రం తరహాలోనే అన్ని రాష్ట్రాలు బీసీల లెక్కలు తేల్చాలని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్ డిమాండ్ చేశారు. 2014లోనే బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలు ఇప్పటికైనా బయట పెట్టాలని శనివారం ఓ ప్రకటనలో కోరారు. వివరాలు బయటకు వస్తే బీసీలు ప్రభుత్వంపై తిరగబడతారని, రాజకీయంగా బలపడతారనే అభద్రతతోనే ఆ లెక్కలను కేసీఆర్ ప్రభుత్వం నేటికీ బహిర్గతం చేయడంలేదని ఆరోపించారు.


ఏసీబీ న్యాయవాదిగా రవికిరణ్‌రావు

సాక్షి, హైదరాబాద్: అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కేసులు వాదించేందుకు సీనియర్ న్యాయవాది వి.రవికిరణ్‌రావును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆదేశాలు వెలువడినప్పటి నుంచి మూడేళ్ల వరకు ఆయన ఏసీబీ తరఫు న్యాయవాదిగా కొనసాగుతారు. ఈయనకు సహాయకునిగా వి.రోహిత్‌ను నియమించింది.

తర్ఫీదు ఇవ్వకుంటే చిక్కులే!

ఇంటర్‌లో ఇంగ్లిష్ ప్రాక్టికల్స్‌పై అనుమానాలు

- ఇప్పటివరకు కాలేజీల్లో కానరాని సన్నద్ధత
- బోర్డు విధివిధానాలు విడుదల చేయలేదంటున్న అధ్యాపకులు
- విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన



సాక్షి, హైదరాబాద్ : ఇంటర్మీడియెట్‌లో కొత్తగా ఈ సంవత్సరం నుంచి ఇంగ్లీష్ సబ్జెక్టులోనూ ప్రయోగ పరీక్షలు నిర్వహించాలని బోర్డు నిర్ణయించినా, ఇందుకు సంబంధించిన సన్నద్ధత ఎక్కడా కన్పించడం లేదు. ముఖ్యంగా ప్రభుత్వ కళాశాలల్లో దీనిపై ఏమాత్రం శ్రద్ధ పెట్టకపోవడం సందేహాలకు తావిస్తోంది. అసలీ సంవత్సరం ఇంగ్లిష్ ప్రాక్టికల్స్ ఉంటాయా? ఉండవా? అనే అనుమానం విద్యార్థులతో పాటు అధ్యాపకుల నుంచీ వ్యక్తమవుతోంది. ఇప్పటివరకు సాధారణ క్లాసులే కొనసాగుతుండటం, ఇంగ్లిష్ ప్రాక్టికల్స్‌పై ఏ విధమైన కసరత్తు ప్రారంభం కాకపోవడం అనుమానాలకు తావిస్తోంది. బోర్డు నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన మార్గదర్శకాలు రాలేదని అధ్యాపకులు అంటున్నారు. మార్చి, ఏప్రిల్‌లో ఇంటర్ పరీక్షలుంటాయని, మొదట్నుంచీ సరైన శిక్షణ లేకుంటే పరీక్షలు ఎలా రాస్తారని కొంతమంది అధ్యాపకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రాక్టికల్స్ విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం, మాక్ టెస్టులు నిర్వహించడం అవసరమని వారు అభిప్రాయపడుతున్నారు.

దసరా తర్వాత కార్యాచరణ

ఈ ఏడాది నుంచే ప్రాక్టికల్స్ ఉంటాయి. ఇందుకు సంబంధించిన కార్యాచరణ రూపొందిస్తున్నాం. దసరా తర్వాత అన్ని స్థాయిల్లోనూ అవగాహన కల్పించేందుకు ప్రయత్నిస్తున్నాం. అధ్యాపకులకూ దీనిపై స్పష్టత వచ్చేలా చేస్తాం. ఇంటర్ ప్రవేశాలు ఇంకా జరుగుతున్న కారణంగా ప్రాక్టికల్స్‌కు సమయం ఉంది.

-జయప్రదాభాయ్ (ఇంటర్ పరీక్షల నియంత్రణాధికారి)

విధివిధానాలు విడుదలైతే స్పష్టత

ఇంగ్లీష్‌లో ప్రాక్టికల్స్ తీసుకురావాలన్న ప్రయోగం మంచిదే. దీనిపై అన్ని స్థాయిల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. విధివిధానాలపై బోర్డు త్వరలో స్పష్టత ఇస్తుందని భావిస్తున్నాం.

- మాచర్ల రామకృష్ణగౌడ్ (ప్రభుత్వ జూనియర్ కాలేజీల అధ్యాపకుల సంఘం రాష్ట్ర కన్వీనర్)

ఆఖరులో హడావుడితో నష్టం

ఆంగ్ల సబ్జెక్టులో 80 మార్కులకు థియరీ పరీక్ష ఉంటుంది. మిగిలిన 20 మార్కులకు ప్రాక్టికల్స్ నిర్వహిస్తారు. విద్యార్థి ఒక నిమిషంలో తనకు నచ్చిన టాపిక్‌లో మాట్లాడటం, రికార్డు రాయడం, విద్యార్థులు ఇంగ్లీష్‌లో ముచ్చటించడం, ఇంగ్లిష్ చదవడం అనే అంశాలు ప్రాక్టికల్స్‌లో ఉంటాయని అధికారులు చెబుతున్నారు. అయితే ఏదైనా అంశం గురించి మాట్లాడటం అనే దానిపై తరగతి గదిలో తర్ఫీదు అవ్వాల్సి ఉంటుందని అధ్యాపకులు అంటున్నారు. లేనిపక్షంలో అప్పటికప్పుడు ఏదో ఒక టాపిక్‌పై బట్టీ పట్టి వచ్చే అవకాశం ఉంటుందని, అందువల్ల ప్రయోజనం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులకు ఇంగ్లిష్‌పై పట్టు పెరగాలంటే విద్యార్థులు పరస్పరం ఇంగ్లీష్‌లో సంభాషించుకోవడం ముఖ్యం. ఈ ఉద్దేశంతోనే దాన్ని ప్రాక్టికల్స్‌లో చేర్చారు. మరికొద్ది నెలల్లో పరీక్షలు జరగనుండగా ఇప్పటికీ ఈ తరహా ప్రయోగాలు కాలేజీల్లో జరగడం లేదు. రికార్డుల విషయంలోనూ ఇదే నిర్లక్ష్యం కొనసాగుతోంది. తీరా పరీక్షల ముందు హడావుడి చేస్తే విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందన్న విమర్శలు విన్పిస్తున్నాయి. మరోవైపు చాలావరకు ప్రైవేటు కాలేజీల్లో ఇప్పటికే సిలబస్ మొత్తం పూర్తయి రివిజన్‌కు వెళ్తున్నారు. ఇంగ్లీష్ సబ్జెక్టులో ప్రాక్టికల్స్‌పైనా విద్యార్థులకు శిక్షణ నడుస్తోందని తల్లిదండ్రులు చెబుతున్నారు.

మహిళలకు మంచి భవిష్యత్తు

- మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై ఎమ్మెల్సీ కవిత
- లండన్ 'బ్రిడ్జి ఇండియా' సదస్సులో కీలకోపన్యాసం



బ్రిడ్జి ఇండియా సదస్సులో మాట్లాడుతున్న కవిత

సాక్షి, హైదరాబాద్: మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో భారతీయ మహిళల భవిష్యత్తు మెరుగవుతుందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆశాభావం వ్యక్తం చేశారు. విప్లవాత్మక మహిళా రిజర్వేషన్ బిల్లు చట్ట సభల్లోకి మరింత మంది మహిళలు అడుగు పెట్టేందుకు అవకాశం కల్పిస్తుందన్నారు. 'మహిళా రిజర్వేషన్లు.. ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళల భాగస్వామ్యం' అనే అంశంపై లండన్‌లో ప్రముఖ పబ్లిక్ పాలసీ ఆర్గనైజేషన్ 'బ్రిడ్జి ఇండియా' నిర్వహించిన సదస్సులో కవిత శనివారం కీలకోపన్యాసం చేశారు. ప్రస్తుతం పార్లమెంటులో 78 మంది మహిళా ఎంపీలు ఉండగా బిల్లు అమలైతే ఈ సంఖ్య ఏకంగా 181కి చేరుతుందని ఆమె చెప్పారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ జనాభాలో సగభాగంగా ఉన్న మహిళలను ఇంటికే పరిమితం చేయలేరని, ఈ విషయాన్ని గుర్తించిన అన్ని రాజకీయ పార్టీలు మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదంలో సానుకూలంగా వ్యవహరించాయని చెప్పారు. 1996లో దేవెగౌడ, 2010లో సోనియా గాంధీ, 2023లో ప్రధాని నరేంద్ర మోదీ మహిళా బిల్లు కోసం చేసిన కృషికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కృషిని ప్రస్తావిస్తూ.. తెలంగాణ ఏర్పడిన నెల రోజుల్లోనే అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపిన విషయాన్ని గుర్తు చేశారు. అంతేగాక బీఆర్‌ఎస్ ఎంపీలు అనేకమార్లు లోక్‌సభలో లేవనెత్తారని, కేసీఆర్ కూడా కేంద్రానికి అనేక పర్యాయాలు లేఖలు రాశారని తెలిపారు. అయితే వెనుకబడిన తరగతులకు చెందిన మహిళలకు (ఓబీసీ) ప్రత్యేక కోటా లేకపోవడం దురదృష్టకరమని, దీని కోసం తమ పోరాటం కొనసాగుతుందని కవిత ప్రకటించారు. కాగా మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం కవిత చేసిన కృషిని, పోరాటాన్ని పలువురు వక్తలు అభినందించారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక వీడియోను ప్రదర్శించారు.

ఓయూలో హాస్టళ్ల నిర్మాణానికి కేంద్ర నిధులు

రూ.30 కోట్లు కేటాయించినట్టు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి



సాక్షి, న్యూఢిల్లీ: ఉస్మానియా యూనివర్సిటీలో రెండు హాస్టళ్ల నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.30 కోట్లు కేటాయించింది. ప్రధాన మంత్రి అనుసుచిత్ జాతి అభ్యుదయ్ యోజన (పీఎంఏజేఏవై) కింద వీటిని నిర్మించనున్నారు. బాలికలు, బాలురకు వేర్వేరుగా ఒక్కోదానిలో 250 మంది విద్యార్థులకు వసతి కల్పించేలా ఈ హాస్టళ్ల నిర్మాణం చేపడతారు. ఒక్కోదానికి రూ.14.60 కోట్ల చొప్పున ఖర్చవుతుందని అంచనా. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఈ వ్యయాన్ని భరించనుంది. తొలి విడతగా రూ.7.5 కోట్లు విడుదల కానున్నాయి. దీనికి సంబంధించి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఓ ప్రకటనలో వివరాలను వెల్లడించారు. గతేడాది తాను ఉస్మానియా యూనివర్సిటీలో పర్యటించినప్పుడు హాస్టళ్ల దుస్థితి చూసి.. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి వీరేంద్ర కుమార్‌తో మాట్లాడానని, రెండు హాస్టల్ భవనాలు నిర్మించాలని కోరానని అందులో పేర్కొన్నారు. వీరేంద్ర కుమార్ సానుకూలంగా స్పందించారని, వీలైనంత త్వరగా నిధులు విడుదల చేసేందుకు అంగీకరించారని కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు వీరేంద్ర కుమార్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ లేఖ రాసినట్టు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలో చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు ఈ రెండు కొత్త హాస్టళ్లను త్వరితగతిన అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

మైనార్టీలు భయంతో బతుకుతున్నారు

కేంద్ర మాజీ మంత్రి చిదంబరం

- మోదీ సర్కార్ హయాంలో ప్రమాదంలో ప్రజాస్వామ్యం
- దేశంలో మత స్వేచ్ఛ లేదు



సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి చిదంబరం, మాణిక్ రావ్ ఠాక్రే, రేవంత్ రెడ్డి తదితరులు

రాంగోపాల్‌పేట్ (హైదరాబాద్): దేశంలో క్రిస్టియన్, ముస్లిం మైనార్టీలు భయంతో బతుకుతున్నారని, ఈ వర్గాలవారు దేశ పౌరులే అయినప్పటికీ ద్వితీయ శ్రేణి పౌరులుగా ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి పి. చిదంబరం విమర్శించారు. శనివారం సికింద్రాబాద్‌లోని హరిహరకళా భవన్‌లో క్రిస్టియన్ కో–ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ క్రైస్తవ హక్కుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని అన్నారు. దేశంలో మత స్వేచ్ఛ లేదని ధ్వజమెత్తారు. 2017–21 సంవత్సరాల మధ్య మైనార్టీలపై 2,900 దాడులు జరిగినట్టు నేషనల్ క్రైమ్ రికార్డులో నమోదైందని తెలిపారు. విదేశాల నుంచి పేదలు, షెడ్యూల్డు తెగల విద్య, ఆరోగ్యం కోసం క్రైస్తవ మైనార్టీ సంస్థలకు నిధులు అందుతుంటే 6,622 సంస్థలకు మోదీ ప్రభుత్వం లైసెన్సులు రద్దు చేసిందన్నారు. 3.30 కోట్ల క్రైస్తవ జనాభా ఉంటే క్రైస్తవ మంత్రి ఒక్కరే ఉన్నారని అన్నారు. దేశంలో 42 శాతం మంది పట్టభద్రులు నిరుద్యోగులుగా ఉన్నారని, సోనియా గాంధీ ప్రత్యేక చొరవతో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, కానీ కాంగ్రెస్ కాకుండా మరో పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిఉంటే ఇలాంటి పరిస్థితి ఉండేది కాదన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడూ లేనంతగా గత 20 నెలల్లో 6.8 శాతం ధరలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో మోదీ పర్యటన సందర్భంగా కేసీఆర్‌ను తిడుతున్నారని కానీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ జాతీయ నాయకుడు బీఎల్ సంతోష్ రాష్ట్రంలో హంగ్ ఏర్పడుతుందని, ప్రభుత్వంలో బీజేపీ కీలకంగా ఉంటుందని అన్నారని.. అంటే బీఆర్‌ఎస్‌తో కలసి పాలిస్తారనేది అర్థం అవుతోందన్నారు. కర్ణాటక ఎన్నికలు మోదీ పీఠాన్ని కదిలించాయని, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలతో కేంద్రంలో బీజేపీ గద్దె దిగక తప్పదని పేర్కొన్నారు. మరో మారు బీజేపీ అధికారంలోకి వస్తే తెలంగాణ మరో మణిపూర్‌లా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాను దూషించే నాయకులు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్ ఠాక్రే, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ స్టడీ సర్కిల్‌లో 381 మందికి పోలీసు కొలువులు

అభ్యర్థులకు మంత్రి కొప్పుల అభినందనలు



సాక్షి, హైదరాబాద్: ఎస్సీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందిన 381 మంది అభ్యర్థులు పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించడం గర్వంగా ఉందని రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీసు నియామకాల బోర్డు చేపట్టిన ఉద్యోగాలకు రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ స్టడీ సర్కిల్ పరిధిలో 2,260 మంది అభ్యర్థులు శిక్షణ తీసుకున్నారని చెప్పారు. 33 జిల్లా కేంద్రాలలో ప్రిలిమినరీ పరీక్ష మాదిరిగా మెయిన్స్‌కు కూడా శిక్షణ ఇచ్చామని, అ తర్వాత ఫిజికల్ ఈవెంట్స్ కోసం 11 జిల్లా కేంద్రాలతోపాటు హైదరాబాద్‌లోని పేట్లబుర్జు పోలీసు ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ ఇచ్చామన్నారు. అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ చేత కోచింగ్ ఇప్పించడంతో పెద్ద సంఖ్యలో అభ్యర్థులు విజయం సాధించారని, పోలీసు ఉద్యోగాలకు ఎంపికైన 381 మంది అభ్యర్థులకు మంత్రి అభినందనలు తెలిపారు. ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను ఆదర్శంగా తీసుకొని ఇతర అభ్యర్థులు కూడా స్టడీ సర్కిల్లో శిక్షణ తీసుకుని ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు.

స్పందనే లేదు 'బాబూ'

- చంద్రబాబుపై కనిపించని సానుభూతి
- కాంతితో క్రాంతి కార్యక్రమానికీ స్పందన కరువు
- బాబు అరెస్టుతో సానుభూతి పొందాలని టీడీపీ ప్రయత్నాలు
- పట్టించుకోని ప్రజలు, పార్టీ కార్యకర్తలు
- బాబు అవినీతి చేశారని ప్రజలు నమ్ముతున్నారంటున్న విశ్లేషకులు

సాక్షి, అమరావతి: చంద్రబాబు అరెస్టుపై ప్రజల్లో ఏమాత్రం స్పందన కనిపించడంలేదు. తమ నాయకుడిని అరెస్టు చేసిన తర్వాత ప్రజల నుంచి సానుభూతి వెల్లువెత్తుతోందని ఆ పార్టీ నాయకులు చెప్పుకుంటున్నా, అది ఎక్కడా మచ్చుకైనా కనిపించడంలేదు. చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో టీడీపీ పలు కార్యక్రమాలు ప్రకటించి, వాటిలో పాల్గొనాలని ప్రజలకు పిలుపునిస్తున్నా, స్పందన ఉండటం లేదు. ప్రజలే కాదు.. ఆ పార్టీ శ్రేణుల్లోనూ స్పందన కరవైంది. శనివారం రాత్రి కూడా కాంతితో క్రాంతి అంటూ టీడీపీ చేపట్టిన కార్యక్రమం విఫలమైంది. రాత్రి 7 గంటలకు ప్రజలంతా ఇళ్లలో లైట్లు ఆర్పేసి కొవ్వొత్తులు వెలిగించి చంద్రబాబు అరెస్టుకు నిరసన తెలపాలని టీడీపీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమాన్ని ప్రజలు అసలు పట్టించుకునే లేదు. ఇలాంటి కార్యక్రమం ఒకటి జరుగుతోందనే విషయం కూడా చాలామందికి తెలియదు. రాజమహేంద్రవరంలో భువనేశ్వరి, ఢిల్లీలో లోకేశ్, అక్కడక్కడ కొందరు నేతలు, కొంతమంది మద్దతుదారులు ఇళ్లలో లైట్లు ఆర్పి, కొవ్వొత్తులు వెలిగించి సోషల్ మీడియాలో హంగామా చేశారు తప్ప ప్రజలు, ఆ పార్టీ కార్యకర్తలు కూడా స్పందించలేదు. అవినీతి చేసినందువల్లే చంద్రబాబు అరెస్టయి జైలుకు వెళ్లారని జనం నమ్మడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

దీపాలు వెలిగించి భువనేశ్వరి నిరసన..
ప్రత్యేక విమానంలో ఢిల్లీకి లోకేశ్, బ్రాహ్మణి

సాక్షి, రాజమహేంద్రవరం/మధురపూడి: స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా 'కాంతితో క్రాంతి' పేరుతో శనివారం రాత్రి 7 నుంచి 7.05 గంటల వరకు రాజమహేంద్రవరంలోని లోకేశ్ శిబిరంలో చంద్రబాబు సతీమణి భువనేశ్వరి, మహిళా నేతలు దీపాలు వెలిగించారు. అంతకు ముందే నారా లోకేశ్, బ్రాహ్మణి ప్రత్యేక విమానంలో మధురపూడి విమానాశ్రయం నుంచి ఢిల్లీ వెళ్లారు. కాగా, బాబు జ్యుడీషియల్ రిమాండ్ 27వ రోజుకు చేరింది.



సభలో కంటతడి పెట్టిన మంత్రి సత్యవతి. చిత్రంలో ఎంపీ మాలోత్ కవిత

నా తండాకు రోడ్డువేసి రుణం తీర్చుకున్నా..

- అమ్మానాన్న ఉండిఉంటే.. చూసి సంతోషించేవారు
- తలచుకొని కంటతడి పెట్టిన మంత్రి సత్యవతి

సాక్షి, మహబూబాబాద్: 'మా పెద్దతండాకు అప్పట్లో సక్రమంగా రోడ్డు లేదు. బడి కూడా లేదు. ఈ దుస్థితిని చూసి నా తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేసేవారు. మన తండా బాగుపడదా.. అని ఎప్పుడూ బాధపడేవారు. ఇప్పుడు నేను మంత్రిగా తండాకు కావాల్సిన వసతులు కల్పించా. చక్కటి రోడ్డు వేయించా. నా తల్లిదండ్రులు ఉండి ఉంటే ఈ అభివృద్ధిని చూసి సంతోషపడేవారు' అంటూ వారిని తలచుకుంటూ రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ కంటతడి పెట్టారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కురవి మండలం పెద్దతండా క్రాస్‌రోడ్డు నుంచి చెక్‌డ్యామ్ వరకు రూ.1.35 కోట్లలో నిర్మించతలపెట్టిన బీటీ రోడ్డుకు మంత్రి శంకుస్థాపన చేశారు. మంత్రి సత్యవతి మాట్లాడుతూ గతంలో తన తండా పరిస్థితిని వివరిస్తూ కన్నీటిపర్యంతమయ్యారు.

సత్యదేవుని ప్రదక్షిణ ప్రత్యేక దర్శన టికెట్ రూ.300



అన్నవరం: కాకినాడ జిల్లా అన్నవరంలో సత్యదేవుని ప్రదక్షిణ ప్రత్యేక దర్శనానికి రూ.300 టికెట్ ధర నిర్ణయించినట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ ఆజాద్ ప్రకటించారు. ఈ నెల 15 నుంచి అమలులోకి వస్తుందని తెలిపారు. ఇప్పటి వరకు రూ.200 టికెట్‌పై ప్రదక్షిణ దర్శనానికి అనుమతిస్తున్నారు. ప్రత్యేక దర్శనానికి మాత్రమే అనుమతిస్తామని.. అంతరాలయం లోపలకు అనుమతించరని స్పష్టం చేశారు. ఎప్పటిలాగానే ఉచిత దర్శనం కొనసాగుతుందని తెలిపారు. దసరా వేడుకలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఈ నెల 15వ తేదీ నుంచి స్వామివారి ప్రధానాలయంలోని ప్రదక్షిణ దర్శన మార్గంలో నాలుగు మూలలా బంగారు కల్పవృక్షం, బంగారు కామధేనువు, బంగారు హుండీ, బంగారు గంధపు గిన్నెలను ఏర్పాటు చేయనున్నారు. భక్తులు ప్రధానాలయంలో ప్రదక్షిణ చేస్తూ వీటిని దర్శించిన అనంతరం సత్యదేవుని దర్శించే అవకాశం కల్పించనున్నారు. సత్యదేవునికి అభిషేకం చేసిన గంధం ఈ గంధం గిన్నెలో వేస్తారు. భక్తులు వీటిని నుదిటిన ధరించే అవకాశం కల్పించనున్నారు.

ఆ మాటలనడానికి నోరెలా వచ్చింది

- టీడీపీ నేత బండారుపై పలువురు నటీమణుల ఆగ్రహం
- బండారూ.. నీకు సిగ్గులేదా అంటూ విరుచుకుపడిన నటి, ఎంపీ నవనీత్ కౌర్
- ప్రధాని కఠిన చర్యలు తీసుకోవాలని నటి రమ్యకృష్ణ డిమాండ్
- టీడీపీ నేతలు రాజకీయాలను దిగజారుస్తున్నారంటూ కవిత ఆవేదన

సాక్షి, అమరావతి: మంత్రి రోజాపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన టీడీపీ మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తిపై దేశవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతోంది. సహనటులు, జాతీయస్థాయి నేతలు, పక్క రాష్ట్రాల నేతలు రోజాకు మద్దతుగా గళం విప్పుతున్నారు. ఇప్పటికే నటులు ఖుష్బూ, రాధిక వంటి వారు బండారు సత్యనారాయణ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తాజాగా నటి, ఎంపీ నవనీత్ కౌర్, సినీ నటులు రమ్యకృష్ణ, కవిత వంటి వారు రోజాకు మద్దతుగా నిలిచారు. రోజా గురించి ఆ మాటలనడానికి నోరెలా వచ్చిందని మండిపడ్డారు. బండారుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పలు తెలుగు సినిమాల్లో నటించిన నటి, ఎంపీ (మహారాష్ట్ర అమరావతి లోక్‌సభ నియోజకవర్గం) నవనీత్ కౌర్ బండారుపై తీవ్రంగా విరుచుకుపడ్డారు.



ఎంపీ నవనీత్ కౌర్

రోజాకు మద్దతుగా ఆమె తెలుగులో మాట్లాడుతూ వీడియో విడుదల చేశారు. రోజాకు దేశంలోని మహిళా లోకమంతా మద్దతుగా నిలుస్తుందని చెప్పారు. 'మహిళా ప్రజా ప్రతినిధిపై ఇలాంటి మాటలు మాట్లాడటానికి సిగ్గులేదా? నీకు ఇంటిలో భార్య, కూతురు, సోదరి వంటి వాళ్లు ఎవ్వరూ లేరా? ఇంత నీచంగా మాట్లాడటానికి నోరెలా వచ్చింది? తెలుగు అమ్మాయిలాగా తెలుగులో మాట్లాడుతుంది, తెలుగు సినిమాల్లో పని చేసింది అంటూ ఏపీ, తెలంగాణ ఎంపీలు నన్ను ఎంతో గౌరవంగా చూస్తారు. ఎంతో మంది అగ్రహీరోలతో పని చేసి ప్రస్తుతం రాజకీయాల్లోకి వచ్చిన రోజాపై ఇంత దిగజారి మాట్లాడటానికి నీకు ఎంత ధైర్యం కావాలి' అంటూ బండారుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనకు రాజకీయాలు ముఖ్యమా లేక తెలుగు మహిళల గౌరవం ముఖ్యమా అన్నది తేల్చుకోవాలని అన్నారు.

ఇంత నీచంగా మాట్లాడతారా?
సినీ నటి రమ్యకృష్ణ



భారత్ మాతాకి జై అని గర్వంగా చెప్పుకొనే మన దేశంలోఒక మహిళపై ఇంత నీచంగా మాట్లడతారా అంటూ సినీ నటి రమ్యకృష్ణ బండారుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కులాలు, మతాలు, ప్రాంతాలు, జెండర్ తో సంబంధం లేకుండా బండారు వ్యాఖ్యలను అందరూ ఖండించాలన్నారు. ఓ మహిళగా, నటిగా, స్నేహితురాలిగా మంత్రి రోజాకి అండగా ఉంటానని చెప్పారు. నీచమైన వ్యాఖ్యలు చేసిన బండారు సత్యానారాయణను క్షమించకూడదన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

భువనేశ్వరి, బ్రాహ్మణి ఖండించాలి
సినీ నటి కవిత



తెలుగుదేశం పార్టీ నేతలు మహిళలపై దిగజారి మాట్లాడుతున్నారని సినీ నటి, తెలుగుదేశం పార్టీ మాజీ మహిళా నేత కవిత ధ్వజమెత్తారు. మహిళా మంత్రి రోజాపై బండారు సత్యానారాయణ అత్యంత హేయంగా మాట్లాడారని అన్నారు. ఆయన వ్యాఖలను భువనేశ్వరి, బ్రాహ్మణి వెంటనే ఖండించాలని డిమాండ్ చేశారు. దరిద్రపు మాటలు ఎలా మాట్లాడారో తెలియడంలేదని వ్యాఖ్యానించారు. టీడీపీ నాయకులు రాజకీయాలను ఇంతలా దిగజారుస్తారనుకోలేదన్నారు. బండారుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

టికెట్ల కేటాయింపులో సరైన వాటా

కాంగ్రెస్ అధిష్టానానికి కమ్మవారి ఐక్యవేదిక ప్రతినిధుల వినతి

సాక్షి, న్యూఢిల్లీ: వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల కేటాయింపుల విషయంలో తమకు సరైన వాటా ఇవ్వాలని కమ్మవారి ఐక్యవేదిక ప్రతినిధులు కోరారు. ఈ మేరకు మాజీ ఎంపీ రేణుకా చౌదరి నేతృత్వంలోని ప్రతినిధుల బృందం శనివారం కాంగ్రెస్ ఎంపీ, తెలంగాణ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ కె.మురళీధరన్‌ను కలిసి వినతిపత్రం అందించింది. ఈ సందర్భంగా తెలంగాణలోని తాజా రాజకీయ పరిస్థితులను మురళీధరన్‌కు వివరించారు.

కేటీఆర్ వ్యాఖ్యలు దురదృష్టకరం

సాక్షి, హైదరాబాద్: ఆశా వర్కర్ల సంఘాలను ఉద్దేశిస్తూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీ రామారావు వరంగల్‌లో చేసిన వ్యాఖ్యలను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు శనివారం ఒక ప్రకటనలో ఖండించారు. మంత్రులు ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని, పరిష్కరించని పక్షంలో కారణం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సందు చూసుకొని మెడపై కత్తి పెడతారా? అని మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించడం సరైంది కాదని పేర్కొన్నారు. ఎన్నికల కోసమే తాయిలాలు ప్రకటిస్తూ, శంకుస్థాపన రాళ్లు వేసుకుంటూ పోతున్నప్పుడు, ఎన్నికల ముందు తమ సమస్యలపై ఆశా వర్కర్లు ఆందోళన చేయడంలో తప్పేమిటని ప్రశ్నించారు.

పెరిక కార్పొరేషన్ ఏర్పాటుకు వినతి

సాక్షి, హైదరాబాద్: పెరిక కులస్తుల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని పెరికల రాజకీయ ఐక్య వేదిక, పెరిక కుల కార్పొరేషన్ సాధన సమితి సహాధ్యక్షుడు కోట మల్లికార్జున్ రావు డిమాండ్ చేశారు. ఈమేరకు బీజేపీ మేనిఫెస్టోలో ప్రకటించాలని కోరుతూ శనివారం బీజేపీ మేనిఫెస్టో కమిటీ, డ్రాఫ్టింగ్ కమిటీలకు వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రంలో జనాభా పరంగా పెరికలు పెద్ద సంఖ్యలోనే ఉన్నందున కార్పొరేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.



జీదల కిచ్చువానికి లేమి కలుగదు.
కన్నులు మూసికొనువానికి బహు శాపములు కలుగును.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు, భాద్రపద మాసం, **తిథి:** బ.నవమి ఉ.11.25 వరకు, తదుపరి దశమి, **నక్షత్రం:** పుష్యమి తె.4.36 వరకు (తెల్లవారితే సోమవారం), తదుపరి ఆశ్లేష, **వర్జ్యం:** ప.11.11 నుండి 12.55 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.06 నుండి 4.55 వరకు, **అమృతఘడియలు:** రా.9.35 నుండి 10.44 వరకు.

సూర్యోదయం : 5.54
సూర్యాస్తమయం : 5.42
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

జె.పి. నడ్డా (బీజేపీ అధ్యక్షుడు)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

హైదరాబాద్ నుంచి ఢిల్లీ రాగానే ఢిల్లీ నుంచి ఒక్క ఉదుటున ఊటీలో వెళ్లి పడినట్లుగా ఉంది నాకు! ఎండలేనా అవి?! మీటింగ్‌ని తాజ్‌కృష్ణలో పెట్టినా బాగుండేది. తీసుకెళ్లి సిటీ బయట స్టడీ సెంటర్‌లో పడేశారు. పాపం కేసీఆర్ ఫామ్ హౌస్ దాటి బయటికి ఎందుకు రారో ఇప్పుడు అర్థమవుతోంది.

"ఏంటి హైదరాబాద్ సంగతులు నడ్డాజీ.." అని అడుగుతున్నారు మోదీజీ... నా ఫీలింగ్స్‌ని ఏమాత్రం గమనించకుండా!

"కౌన్సిల్ మీటింగ్‌లో ఒక క్లారిటీ వచ్చేసింది మోదీజీ. తెలంగాణ ఓటర్లకు మనం ఇవ్వాల్సింది ఇచ్చేశాం. ఇక వాళ్లు మనకు వెయ్యాల్సింది వెయ్యడం ఒక్కటే మిగిలింది..." అన్నాను. ఆ మాటకు మోదీజీ నవ్వడం లాంటిదేమీ చేయలేదు.

"ఓటర్లకు మనం అన్నీ ఇచ్చేసినా కూడా, ఇంకా ఏదైనా వాళ్లకివ్వడానికి మన దగ్గర ఏదో ఒకటి ఉండాలి నడ్డాజీ! పైగా అది వాళ్లకు ఆసక్తి కలిగించేదై ఉండాలి..." అన్నారు!

అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్ మావైపు ఒకసారి చూసి, తిరిగి తమ చేతుల్లో ఉన్న



మ్యాపుల్లోకి తలదూర్చేశారు. ఎన్నికలు జరిగే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ మ్యాపులు అవి.

"మోదీజీ! ఓటర్లకు మనం అడిగినవీ అడగనివీ ఇచ్చేస్తున్నప్పుడు వాళ్లకింకా ఏదైనా ఆశను కల్పించడానికి స్పేస్ గానీ, స్కోప్ గానీ మనకు ఎక్కడ నుంచి వస్తుంది?" అన్నాను.

"స్పేస్ గానీ, స్కోప్ గానీ లేకుంటే భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడికి, భారత ఎన్నికల సంఘం ప్రధానాధికారికి తేడా ఏం ఉంటుంది నడ్డాజీ? ఓటర్లకు ఇవ్వడం, ఓటర్ల నుండి తీసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని ఎన్నికల కమిషనర్ అంటున్నారని చెప్పి... ఓటర్లకు ఏదో ఒక ఆశను కల్పించకుండా, వాళ్లలో ఓటేయాలన్న ఆసక్తిని రేకెత్తించకుండా ఉండటం... ప్రజాస్వామ్యానికి అసలుకే ప్రమాదం కదా..! " అన్నారు మోదీజీ నవ్వుతూ!

అమిత్‌షా, రాజ్‌నాథ్.. మ్యాపుల్లోంచి మా వైపు తలెత్తి చూశారు.

"మోదీజీ! మధ్యప్రదేశ్‌లో కాస్త అటు ఇటుగా మనం సగం, వాళ్లు సగం ఉన్నాం. రాజస్థాన్‌లో కాస్త ఇటు అటుగా వాళ్లు సగం, మనం సగం ఉన్నాం. ఛత్తీస్‌గఢ్‌లో వాళ్లే ఎక్కువమంది ఉన్నారు..." అన్నారు రాజ్‌నాథ్.

అమిత్‌షా చేతిలో రెండు మ్యాపులు ఉన్నాయి. ఒకటి మిజోరాం, ఇంకొటి తెలంగాణ. "మోదీజీ! మిజోరాంలో మనకు ఒకటి తప్ప ఇంకొక్కటి కూడా లేదు. తెలంగాణాలో మూడు తప్ప మరింకేమీ లేవు..." అని చెప్పారు అమిత్‌షా.

"దీనిని బట్టి మీకేమనిపిస్తోంది నడ్డాజీ?" అని నన్ను ప్రశ్నించారు మోదీజీ.

పెద్దగా ఆలోచించే అవసరం లేకుండానే మోదీజీ ప్రశ్నకు నేను సమాధానం చెప్పగలిగాను.

"ఈ ఐదు రాష్ట్రాల్లోనూ మన గెలుపు పూర్తిగా మీ మీద తప్ప, ఓటర్ల మీద కూడా ఆధారపడి లేదని నేను నమ్ముతున్నాను మోదీజీ..." అన్నాను.

"నా మాట నాకే చెబుతున్నారు..." అని పెద్దపెట్టున నవ్వారు మోదీజీ.

మధ్యప్రదేశ్‌కు 12,600 కోట్ల రూపాయల ప్రాజెక్టులు, రాజస్థాన్‌కు 5,000 కోట్ల ప్రాజెక్టులు, ఛత్తీస్‌గఢ్‌కు 26,000 కోట్ల ప్రాజెక్టులు, తెలంగాణకు 13,500 కోట్ల ప్రాజెక్టులు ఇచ్చేశాక, మిజోరాంకి కొన్ని వేల కోట్ల ప్రాజెక్టులు ఇవ్వబోతున్నాక... ఓటర్లకు ఇవ్వడానికి ఇక ఏమీ మిగిలి లేనప్పుడు కూడా మోదీజీ ఏదో ఒకటి ఇవ్వగలరని మొన్న నిజామాబాద్‌లోనే రుజువైంది.

"కేసీఆర్ ఢిల్లీ వచ్చి మాతో కలుస్తాం అని అడిగితే మేము ఒప్పుకోలేదు..." అనే రహస్యాన్ని బట్టబయలు చేసిన విధంగానే... మిగతా నాలుగు రాష్ట్రాలలో ఎవరెవరు ఎన్డీయేతో చేతులు కలపడానికి ఢిల్లీ వచ్చారో వచ్చే ఎన్నికల ర్యాలీలలో మోదీజీ రట్టు చేయబోతున్నారని నేను ఊహించగలిగాను.

ఓటర్లను వేల కోట్ల ప్రాజెక్టులు మాత్రమే కాదు... రహస్యాలూ ఆకర్షిస్తాయి.

బ్రెయిన్ డెడ్ పార్టీకి సానుభూతి వైద్యం



జనతంత్రం

వర్ధెల్లి మురళి



వచ్చే ఫిబ్రవరి లోగా చంద్రబాబుకు బెయిల్ దొరికే అవకాశం లేదు! ఆయన మీద నమోదైన కేసులు, న్యాయస్థానాల్లో సీఐడీ చేస్తున్న వాదనలు పరిశీలించిన న్యాయ నిపుణులు వ్యక్తం చేస్తున్న అభిప్రాయం ఇది!! ఈ లోగానే ఆయనకు ఊరట లభించాలంటే ఏదైనా అద్భుతం జరగాలి. పూర్వాశ్రమంలో ఇటువంటి అద్భుతాలు చంద్రబాబు వల్ల సాధ్యమయ్యేవి. ఆ మేజిక్ ఇప్పుడేమైపోయిందని బాబు అనుచరగణం కలవర పడిపోతున్నది. కొన్ని దశాబ్దాలుగా ఆయన్ను ఆశీర్వదిస్తూ వస్తున్న 'అద్భుత' దీపాలు కొన్ని ఇప్పుడు వానప్రస్థం స్వీకరించి మిణుకుమిణుకుమంటున్నాయి. కనుక ఇప్పుడు పాత మేజిక్ మీద ఆశ పెట్టుకోవడం కుదరకపోవచ్చు.

చంద్రబాబు మీద నమోదైన నేర శిక్షాస్మృతి సెక్షన్లు ఆరు మాసాల్లోగా బెయిల్ లభించడానికి అనుమతించవు. కనుకనే చంద్రబాబు తరఫు న్యాయవాదులు ఇదొక అక్రమ కేసుగా వాదిస్తూ విచారణే జరక్కుండా కొట్టివేయాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మరోపక్క చంద్రబాబు పార్టీ అనుయాయులు, యెల్లో మీడియా పెద్దలు సమష్టిగా 'అక్రమ కేసు' వాదాన్ని తీవ్రంగా ప్రచారంలో పెట్టే పనిలో నిమగ్నమయ్యారు. తప్పుడు సమాచారాన్ని అందజేసి కొందరు తటస్థుల చేత కూడా తమకు అనుకూలమైన ప్రకటనలు చేయించుకుంటున్నారు. యెల్లో మీడియా తనను తాను తాకట్టు పెట్టుకుంటూనే, బాబు సామాజిక వర్గాన్ని కూడా తాకట్టు పెడుతూ ఒక కృత్రిమ సానుభూతి వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తున్నది.

ఇందుకోసం వారొక తప్పుడు వాదాన్ని తయారుచేసి అందుకు అనుగుణంగా లా పాయింట్లు లాగుతున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో అవినీతి జరిగిందా లేదా అనే చర్చను వారు పక్కనబెట్టి సాంకేతిక అంశాలను ముందుకు తెస్తున్నారు. ఆ సాంకేతిక అంశాలు కూడా న్యాయస్థానాల పరిశీలన ముందు నిలబడేవి కావని న్యాయకోవిదులు ఘంటాపథంగా చెబుతున్నారు. 'అవినీతి నిరోధక చట్టం (సవరణ, 2018) సెక్షన్ 17ఏ ప్రకారం చంద్రబాబును అరెస్టు చేయాలంటే (మాజీ ముఖ్యమంత్రి కనుక) గవర్నర్ అనుమతి తప్పనిసరి. ఇక్కడ గవర్నర్ అనుమతి తీసుకున్నట్టు రికార్డు చేయలేదు కనుక కేసు కొట్టేయండి' అని కోర్టులో వాదిస్తున్నారు. 'ఒకసారి కేబినెట్ ఆమోదించిన తర్వాత దీన్ని 'స్కామ్' అని ఎట్లా అంటారు? ఇచ్చేయండి బెయిల్' అని అభ్యర్థిస్తున్నారు. ఈ కేసులో దుర్వినియోగమైన డబ్బులు బాబు ఇంటికి చేరినట్టుగా సాక్ష్యాలు చూపలేదు గనుక ఆయన్నెట్లా బాధ్యుడిని చేస్తారని వారు ప్రశ్నిస్తున్నారు.

ఇటువంటివే మరికొన్ని సాంకేతిక అంశాలను రూపొందించుకొని చంద్రబాబు అరెస్టు అక్రమమనే వాదాన్ని యెల్లో మీడియా ప్రచారం చేస్తున్నది. ఈ రకమైన ప్రచారంతో సానుభూతిని సృష్టించడానికి పడరాని పాట్లు పడుతున్నది. ఇది రాజకీయ దురుద్దేశంతో, కక్షపూరితంగా నమోదైన కేసుగా చిత్రిస్తున్నది. ఒకవేళ రాజకీయ కక్షే నిజమైతే ఆ కక్ష ఏ ప్రభుత్వానిది? కేంద్రానిదా... రాష్ట్రానిదా? ఎందుకంటే ఈ కేసు 2016లోనే వెలుగు చూసింది. వెలుగులోకి తెచ్చింది కేంద్ర ఏజెన్సీలు. అప్పుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వయంగా చంద్రబాబు నాయుడే!

పుణేలో ఉన్న కొన్ని డొల్ల కంపెనీలు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ కోసం జీఎస్టీకి దరఖాస్తు చేసుకున్నాయి. సరుకులను కొనుగోలు చేసినప్పుడు చెల్లించిన జీఎస్టీలో మళ్లీ వాటిని అమ్మేసినప్పుడు కంపెనీలు పన్ను రాయితీని క్లెయిమ్ చేస్తాయి. సరుకులను సొంతానికి కాకుండా వ్యాపారం కోసం ఉపయోగించడం వల్ల ఈ రాయితీ లభిస్తుంది. ఎన్నడూ లక్ష రూపాయల వ్యాపారం కూడా చేసినట్టు చూపని కంపెనీలు హఠాత్తుగా భారీ ప్రమాణంలో ట్యాక్స్ ఇన్‌పుట్‌ను క్లెయిమ్ చేయడంతో జీఎస్టీ అధికారులకు అనుమానం వచ్చి తనిఖీ చేశారు. ఈ తనిఖీలో డొల్ల కంపెనీల బాగోతం బయటపడింది.

సరుకులు ఎక్కడా కొనకుండానే, అమ్మకుండానే బోగస్ ఇన్‌వాయిస్ (బిల్లులు)లు సృష్టించారని తేలిపోయింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోసం సరుకులు సరఫరా చేస్తున్నట్టుగా బోగస్ ఇన్‌వాయిస్‌లు ఉండడంతో ఆ రాష్ట్ర ప్రజాధనాన్ని ఎవరో ఈ రకంగా కొల్లగొడుతున్నారని జీఎస్టీ అధికారులకు అర్థమైంది. దాంతో వారు ఈ సమాచారాన్ని రాష్ట్ర సీబీడీకి అందజేశారు. ముఖ్యమంత్రిగా అప్పుడు చంద్రబాబు ఉన్న కారణంగా కేసు ముందుకు కదల్లేదు. తర్వాత ఈ వ్యవహారంలోకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టొరేట్ (ఈడీ) అధికారులు కూడా ప్రవేశించి కేసులు నమోదు చేశారు. ఈడీ, జీఎస్టీ అధికారులు కేంద్ర ప్రభుత్వంలో భాగం కనుక, ఈ కేసును వెలికితీసింది వారే కనుక రాజకీయ కక్ష, దురుద్దేశం నిజమైతే కేంద్రానికే ఉండాలి కదా!

ఇక అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 17ఏ సంగతి చూద్దాం. దీని ప్రకారం నిందితుడి అరెస్టుకు అతని నియామక అధికారి (అపాయింటింగ్ అథారిటీ) ముందస్తు అనుమతి అవసరమని ఈ సెక్షన్ చెబుతున్నది. ముఖ్యమంత్రిగా నియమించేది గవర్నర్ కనుక ఆయన అనుమతి ముందస్తుగా ఉండాలని తెలుగుదేశం వాదన. అరెస్టయినప్పుడు ఆయన ముఖ్యమంత్రి కాదు, ఎమ్మెల్యే మాత్రమే అనే సంగతిని కూడా పక్కనపెడదాం. సీఐడీ చేస్తున్న వాదన ప్రకారం ఈ సెక్షన్ అమల్లోకి

సీమెన్స్‌తో ఒప్పందాన్ని కేబినెట్ ఆమోదించిన తర్వాత అమలులో జరిగిన దుర్వినియోగానికి ముఖ్యమంత్రి ఎలా బాధ్యత వహిస్తారు అనేది యెల్లో మీడియా అమాయకంగా అడుగుతున్న మరో ప్రశ్న. ఒకవేళ కేబినెట్ భేటీ జరిగిందనే అనుకున్నా అనంతరం వెలువడిన జీవోలో ఏమున్నది? ఈ స్కీమ్‌కు సీమెన్స్ కంపెనీ 90 శాతం నిధులను ఉచితంగా కేటాయించడానికి ముందుకు వచ్చింది. మిగిలిన పదిశాతం రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తే చాలని ఉన్నది. కేబినెట్ జరిగి ఉంటే ఇదే విషయాన్ని చెప్పి ఉంటారు. కానీ ఆచరణలో ఒప్పందం ఎలా జరిగింది? ఎవరి మధ్యన జరిగింది?

రాష్ట్ర ప్రభుత్వం తరఫున నైపుణ్యాభివృద్ధి సంస్థ సదరు ఒప్పందంలో భాగస్వామి కావాలి. కానీ, కాలేదు. డిజైన్‌టెక్ అనే ఓ ప్రైవేట్ సంస్థ భాగస్వామిగా మారింది. సీమెన్స్ సంస్థ తరఫున ఆ సంస్థ ఇండియా అధికారి దొంగ సంతకంతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. అది అతని రెగ్యులర్ సంతకం కాదనీ, దొంగ సంతకమనీ నిరూపణ అయింది. అతని ఉద్యోగం ఊడింది. ఒప్పందంతో తమకు సంబంధం లేదని సీమెన్స్ కంపెనీ అధికారిక ప్రకటన చేసింది. న్యాయస్థానానికి కూడా లిఖిత పూర్వకంగా చెప్పింది. ఇదంతా బోగస్ వ్యవహారమనీ, దురుద్దేశపూర్వకంగా జరిగిందని చెప్పడానికి ఇవన్నీ సరైన కారణాలు కావా?

వచ్చింది 2018లో! కానీ ఈ స్కామ్ జరిగిందీ, జీఎస్టీ, ఈడీలు కేసులు నమోదు చేసిందీ అంతకుముందే కనుక గవర్నర్ అనుమతి అవసరం లేదు. ఇక్కడ గమనించవలసిన ముఖ్యమైన మరో విశేషమేమిటంటే చంద్రబాబు మీద కేవలం అవినీతి నిరోధక చట్టం కేసులు మాత్రమే నమోదు కాలేదు. సీఆర్‌పీసీ సెక్షన్లయిన 120బి, 107, 409 రెడ్ విత్ 34 సెక్షన్ల కింద కూడా కేసులు పెట్టారు. అవినీతి నిరోధక చట్టానికి జరిగిన సవరణ సీఆర్‌పీసీ సెక్షన్ల కింది జరిగిన అరెస్టులకు కూడా వర్తిస్తుందా? అందుకు ఏదైనా ఉదాహరణ ఉన్నదా? 409 రెడ్ విత్ 34 కేసులో ఆరు నెలల వరకు బెయిల్ రావడం కష్టమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

సీమెన్స్‌తో ఒప్పందాన్ని కేబినెట్ ఆమోదించిన తర్వాత అమలులో జరిగిన దుర్వినియోగానికి ముఖ్యమంత్రి ఎలా బాధ్యత వహిస్తారు అనేది యెల్లో మీడియా అమాయకంగా అడుగుతున్న మరో ప్రశ్న. ఒకవేళ కేబినెట్ భేటీ జరిగిందనే అనుకున్నా అనంతరం వెలువడిన జీవోలో ఏమున్నది? ఈ స్కీమ్‌కు సీమెన్స్ కంపెనీ 90 శాతం నిధులను ఉచితంగా కేటాయించడానికి ముందుకు వచ్చింది. మిగిలిన పదిశాతం రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తే చాలని ఉన్నది. కేబినెట్ జరిగి ఉంటే ఇదే విషయాన్ని చెప్పి ఉంటారు. కానీ ఆచరణలో ఒప్పందం ఎలా జరిగింది? ఎవరి మధ్యన జరిగింది?

రాష్ట్ర ప్రభుత్వం తరఫున నైపుణ్యాభివృద్ధి సంస్థ సదరు ఒప్పందంలో భాగస్వామి కావాలి. కానీ, కాలేదు. డిజైన్‌టెక్ అనే ఓ ప్రైవేట్ సంస్థ భాగస్వామిగా మారింది. సీమెన్స్ సంస్థ తరఫున ఆ సంస్థ ఇండియా అధికారి దొంగసంతకంతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. అది అతని రెగ్యులర్ సంతకం కాదనీ, దొంగ సంతకమనీ నిరూపణయింది. అతని ఉద్యోగం ఊడింది. ఒప్పందంతో తమకు సంబంధం లేదని సీమెన్స్ అధికారిక ప్రకటన చేసింది. న్యాయస్థానానికి కూడా లిఖిత పూర్వకంగా చెప్పింది. ఇదంతా బోగస్ వ్యవహారమనీ, దురుద్దేశ పూర్వకంగా జరిగిందని చెప్పడానికి ఇవన్నీ సరైన కారణాలు కావా?

మరో కీలకమైన విషయం – జీవోలో చెప్పినదాని ప్రకారం సీమెన్స్ సంస్థ 90 శాతం నిధుల్లో ఒక్క పైసా విడుదల చేయకుండానే రాష్ట్ర ప్రభుత్వం వాటా మొత్తం రూ.371 కోట్లను విడుదల చేయడం! దాన్ని డిజైన్‌టెక్ అనే ప్రైవేట్ సంస్థ ఖాతాకు మళ్లించడం! ఇలా విడుదల చేయడం నిబంధనలకు విరుద్ధమని అధికారులు నోట్ ఫైల్‌లో రాసినా చంద్రబాబు పట్టుబట్టి విడుదల చేయించారు. ఈ మేరకు నోట్‌ఫైళ్లలో ఆయన ఆదేశాలు జారీ చేశారు. 13 చోట్ల సీఎం సంతకాలు చేశారని సీఐడీ ఆధారాలు చూపెట్టింది. స్కామ్ పూర్తిగా సీఎం కనుసన్నల్లో దురుద్దేశ పూర్వకంగా జరిగిందనడానికి ఇంతకంటే రుజువులేం కావాలి?

ఈ మొత్తం వ్యవహారంలో కీలకపాత్ర పోషించిన గంటా సుబ్బారావు అనే వ్యక్తి, డిజైన్‌టెక్ కంపెనీ అధిపతి, సీమెన్స్ ఇండియాలోని ఉద్యోగి– ఈ ముగ్గురితో కలిసి కుట్రపూరితంగా నాటి ముఖ్య మంత్రి పథక రచన చేశారనడానికి కావల్సిన ఆధారాలు ఇవన్నీ! ఇక్కడే సీఆర్‌పీసీ సెక్షన్ 409, సెక్షన్ 34 వర్తిస్తున్నాయి. సెక్షన్ 409 అంటే బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్! నమ్మక ద్రోహానికి పాల్పడటం! ప్రజలు నమ్మకంతో అప్పగించిన ముఖ్యమంత్రి పదవిని స్వార్థ ప్రయోజనాల కోసం గానీ, ఇతరుల ప్రయోజనాల కోసం గానీ వినియోగించడం!! ప్రజాధనానికి పరిరక్షకుడిగా ఆయన్ను ప్రజలు నియమించారు. ఆ నమ్మకాన్ని వమ్ముచేస్తూ ఆ ధనాన్ని షెల్ కంపెనీలకు తరలించడంలో కీలకపాత్రను పోషించారు. సెక్షన్ 34 – ఈ స్కామ్ వెనుకనున్న దురుద్దేశానికి వర్తిస్తుంది. ఈ రెండు సెక్షన్లూ రుజువైతే కనీసం పదేళ్ల జైలుశిక్ష పడుతుంది.

'సదరు స్కామ్ డబ్బులు బాబు జేబులోకే వెళ్లాయనేందుకు రుజువేమిటి? అది రుజువు చేయకుండా ఎలా కేసు పెడతారు? ఎలా అరెస్టు చేస్తార'ని మరో ప్రశ్నను టీడీపీ వారూ, యెల్లో మీడియా వారూ సంధిస్తున్నారు. బాబు మీద నమోదు చేసిన సీఆర్‌పీసీ 120బి, 107 సెక్షన్లు ఏం చెబుతున్నాయి? కుట్రలో భాగస్వామి అయితే చాలు సెక్షన్ 120బి వర్తిస్తుంది. దానికి ప్రత్యక్ష సాక్ష్యం ఉండనక్కర్లేదు. అందుకు అనుమానం, ఆస్కారం కలిగించే పరిస్థితులుంటే చాలు. అంటే సర్కమ్‌స్టెన్షియల్ ఎవిడెన్స్ చాలు. 107 అంటే ఒక నేరాన్ని ప్రోత్సహించడం. కనుక చంద్రబాబు జేబులోకి డబ్బులు వెళ్లాయా లేదా అనే విషయాన్ని అరెస్టుకు ముందో, రిమాండ్‌కు ముందో నిర్ధారణ చేయవలసిన అవసరం లేదు. ఇక్కడో ఉదాహరణ చెప్పుకోవచ్చు. 'ఏ' అనే వ్యక్తి కుట్రపూరితంగా, దురుద్దేశంతో 'బి' అనే వ్యక్తిని కిడ్నాప్ చేశాడు. 'బి' బంధువులకు ఫోన్ చేసి 'సి'అనే వ్యక్తికి డబ్బు చేరిస్తే విడుదల చేస్తానని చెప్పాడు. డబ్బు 'సి' చేతికి చేరుతుంది. డబ్బు నా చేతికి రాలేదు కనుక నేను నేరస్థుడిని కాదని 'ఏ' అనేవాడు బుకాయిస్తే చెల్లుతుందా?

షెల్ కంపెనీల ద్వారా డబ్బును చంద్రబాబు గూటికి చేర్చడంలో ఆయన పీఏ శ్రీనివాస్ ముఖ్య భూమికను పోషించాడని సీఐడీ భావిస్తున్నది. అతడికి నోటీసులు ఇవ్వగానే దేశం విడిచి పారిపోయాడు. కుట్ర జరిగిందనడానికి ఇది మరో బలమైన సాక్ష్యం. రెండు రోజుల క్రితం ఏసీబీ న్యాయస్థానంలో సీఐడీ తరఫున వాదించిన ఏఏజీ సుధాకర్‌రెడ్డి ఓ కొత్త విషయాన్ని చెప్పారు. స్కామ్ సొమ్ములో ఓ 27 కోట్లు విరాళంగా తెలుగుదేశం పార్టీ ఖాతాకు చేరాయని ఆయన చెప్పారు. 27 కోట్ల విరాళం విషయాన్ని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు కూడా నిర్ధారించారు. ఈ ఆరోపణకు సీఐడీ

ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ ఒక జీవచ్ఛవంలా తయారైంది. రక్త ప్రసరణ దాదాపుగా నిలిచిపోయింది. సొంత పుత్రుడు, బావమరిది పార్టీని ఉద్ధరిస్తారనే నమ్మకాన్ని చంద్రబాబు కూడా కోల్పోయి ఉంటారు. వైసీపీ వారు దత్తపుత్రుడిగా అభివర్ణించే పవన్ కల్యాణ్‌ను రాజమండ్రి సెంట్రల్ జైలుకు పిలిపించుకున్నారు. చెవిలో ఏం చెప్పారో తెలియదు కానీ, బయటికి రాగానే పవన్ కల్యాణ్ ఆవేశంతో మాట్లాడారు. తెలుగుదేశం – జనసేన పార్టీలు వచ్చే ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తాయని ప్రకటించారు. ఆయన పక్కన మామాఅల్లుళ్లు చేతులు కట్టుకొని అనుచరుల్లా నిలబడిపోయారు. తాను 'అలగా జనం'గా పరిగణించే వారి సమక్షంలో బాలయ్య బ్రాండ్ బ్లడ్డూ, బ్రీడూ తల వంచుకొని నిలబడాల్సి వచ్చింది.

ఆ పూటకు అలా గడిచిపోయింది. ఆ తర్వాత మూడు వారాలపాటు చినబాబూ లేడు, పవన్‌బాబూ లేడు. బాలయ్య బాబు పెద్దగా సందడి చేయలేదు. చినబాబు ఢిల్లీలో దాక్కు న్నారు. అరెస్టు భయంతో పారిపోయాడని పార్టీ శ్రేణులు భావించాయి. వారి నైతిక స్థైర్యం పూర్తిగా దెబ్బతిన్నది. పార్టీలో కదలిక కోసం నానాతంటాలు పడవలసి వస్తున్నది.

వారు ఆధారాలు చూపగలిగితే తెలుగుదేశం పార్టీ ఆస్తులనూ, ఖాతాలనూ సీజ్ చేసే పరిస్థితి రావచ్చు. అదే జరిగితే మూలిగే నక్కపై తాటిపండు పడినట్టే!

ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ ఒక జీవచ్ఛవంలా తయారైంది. రక్తప్రసరణ దాదాపుగా నిలిచిపోయింది. సొంత పుత్రుడు, బావమరిది పార్టీని ఉద్ధరిస్తారనే నమ్మకాన్ని చంద్రబాబు కూడా కోల్పోయి ఉంటారు. వైసీపీ వారు దత్తపుత్రుడిగా అభివర్ణించే పవన్ కల్యాణ్‌ను రాజమండ్రి సెంట్రల్ జైలుకు పిలిపించుకున్నారు. చెవిలో ఏం చెప్పారో తెలియదు కానీ, బయటికి రాగానే పవన్ కల్యాణ్ ఆవేశంతో మాట్లాడారు. తెలుగుదేశం – జనసేన పార్టీలు వచ్చే ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తాయని ప్రకటించారు. ఆయన పక్కన మామాఅల్లుళ్లు చేతులు కట్టుకొని అనుచరుల్లా నిలబడిపోయారు. తాను 'అలగా జనం'గా పరిగణించే వారి సమక్షంలో బాలయ్య బ్రాండ్ బ్లడ్డూ, బ్రీడూ తల వంచుకొని నిలబడాల్సి వచ్చింది.

ఆ పూటకు అలా గడిచిపోయింది. తర్వాత మూడు వారాలపాటు చినబాబూ లేడు, పవన్‌బాబూ లేడు. బాలయ్య బాబు పెద్దగా సందడి చేయలేదు. చినబాబు ఢిల్లీలో దాక్కున్నారు. అరెస్టు భయంతో పారిపోయాడని పార్టీ శ్రేణులు భావించాయి. మొన్న రాష్ట్ర సీఎం ఢిల్లీకి వెళ్లగానే చినబాబు రాజమండ్రికి తిరిగొచ్చారు. తీరా సీఎం రాష్ట్రానికి రాగానే, చినబాబు భార్యను తీసుకొని మళ్లీ ఢిల్లీ బాట పట్టాడు. కార్యకర్తల నైతిక స్థైర్యం పూర్తిగా దెబ్బతిన్నది. పార్టీలో కదలిక కోసం నానాతంటాలు పడవలసి వస్తున్నది. చివరికి బాబు సొంత సామాజిక వర్గంలో భావోద్వేగాలను రెచ్చగొట్టి నిరసన కార్యక్రమాలను మమ అనిపిస్తున్నారు. వారం రోజుల కిందటే మళ్లీ రంగప్రవేశం చేసిన పవన్ కల్యాణ్ కూడా తెలుగుదేశం పరిస్థితిపై బహిరంగ వ్యాఖ్యానాలు చేయవలసి వచ్చింది. ఆ పార్టీ పూర్తిగా బలహీనపడినందువల్లనే తాము యువరక్తం ఎక్కించవలసి వస్తున్నదని ఆయన సభలోనే ప్రకటించారు.

తెలుగుదేశం – జనసేన పార్టీలు ఉమ్మడిగా కృషిచేసినా పవన్ సభలు గతంతో పోలిస్తే బోసిపోతున్నాయి. రెండు పార్టీల పొత్తు పట్ల జనసేనలో వ్యతిరేకత, తెలుగుదేశం శ్రేణుల మనోధైర్యం దెబ్బతినడం ఈ పరిస్థితికి కారణం. జనస్పందన తగ్గడంతో పవన్ కూడా షాక్ తిన్నట్టున్నారు. గతంలో పదిహేను రోజులకో, నెలకో మాట మార్చేవాడు. ఇప్పుడు ప్రతిరోజూ మారుస్తున్నారు. ఒకరోజు ఎన్డీఏ నుంచి బయటకొచ్చానంటాడు. ఆ మరుసటి రోజే ఎన్డీఏలోనే ఉన్నానని అంటాడు. అవినీతి రెండు రకాలని ఓ కొత్త భాష్యాన్ని చెప్పుకొస్తున్నారు. చంద్రబాబు చేసిన అవినీతి 'ఆమోదయోగ్యమైన'దేనట! ఇదెక్కడి దౌర్భాగ్యం! పైగా ప్రజలే అవినీతిపరులంటూ శాపనార్థాలు పెడుతున్నారు. ఆయన పూర్తిగా బ్యాలెన్స్ కోల్పోయారు. జనం నవ్వుకునే పరిస్థితి ఏర్పడింది. చంద్రబాబు ఆశలు పెట్టుకున్న అస్త్రాలన్నీ ఇలా విఫలమవుతున్నాయి. ఈ స్థితిలో ఆయన ఇంకో ఆరు నెలలు జైల్లోనే ఉంటే పార్టీ బ్రెయిన్ డెడ్ ఖాయం. బయటకు వచ్చి అవయవదానం చేయవలసిందే! ఈ స్థితిని తప్పించడానికి యెల్లో మీడియా తెగ ప్రయాస పడు తున్నది. 'ప్రజాస్వామ్యం కోసం' అనే ముసుగులో మేధావుల పేరుతో కావలసినవారిని కొందరిని సమీకరించి ఒక సానుభూతి వాతావరణాన్ని సృష్టించడానికి తంటాలు పడుతున్నారు. అధినేత అవినీతికి ఇప్పుడు పార్టీ మూల్యం చెల్లిస్తున్నది. అది పతనోన్ముఖాన వేగంగా జారిపోతున్నది. ఎలాగోలా బతికించాలని యెల్లో మీడియా తాపత్రయం. 'అక్క ఆరాటమే గాని బావ బతికేట్టు లేడు!'

vardhelli1959@gmail.com

జనుల కోసం తపించాడతడు!

సందర్భం



ఎం.డి. మునీర్

పుట్టిన ప్రతి జీవి జీవితం బాగుండాలని తపించారాయన. జీవించే హక్కు కోసం తన చివరి ఊపిరి వరకు ఆయన పోరాడారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించారాయన. చట్టాల ఉల్లంఘనను నిలదీశారు. ఆయనే కె. బాలగోపాల్! హింస ఏదైనా, ఎవరు చేసినా ఈ హక్కుల నేత, ప్రజల న్యాయవాది వ్యతిరేకించే వారు. అది రాజ్య హింస అయినా, ప్రైవేట్ వ్యక్తుల హింస అయినా దేనినీ సహించే వారు కాదు. అభివృద్ధి పథకాల పేరిట ప్రజల జీవించే హక్కును ప్రభుత్వాలు హరిస్తున్నాయనీ; నేల, నీరు, అడవులు వంటి ప్రకృతి ఇచ్చిన సంపదను కోట్లాదిమంది జీవనోపాధికి ఉపయోగించాలనీ సెజ్‌లను వ్యతిరేకిస్తూ పోరాటం చేశారు. భూ నిర్వాసితుల పక్షాన నిలబడ్డారు.

బాలగోపాల్ సర్ 2009 అక్టోబర్ 8న ఆకస్మికంగా హైదరాబాద్‌లో మరణించారు. ప్రముఖ జర్నలిస్ట్, ఆయన సహచరి వసంత లక్ష్మి, వారి కొడుకు కళ్ళ ముందే ఆయన ఊపిరి వదిలారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పౌరహక్కుల నిజమైన ఉద్యమ గొంతు మూగవోయింది. సర్ ఇలా అకస్మాత్తుగా వెళ్ళిపోయి 14 ఏండ్లు దాటుతున్నా ఆయన ఎక్కడో ఇంకా ఉన్నట్లు అనిపిస్తుంది. ఆయన చివరిసారిగా మంచిర్యాలలోని మా ఇంటికి భార్యాకుమారులతో కలిసి వచ్చి భోజనం చేసి శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ గనిని సందర్శించి నిర్వాసితులతో మాట్లాడిన విషయాలూ, ఆయన నింపిన మనోధైర్యం నేటికీ గుర్తుకు వస్తున్నాయి. ఆ తర్వాత కొద్ది రోజులకే ఆయన మరణవార్త కలిచి వేసింది. హడావిడిగా మిత్రులతో హైదరాబాద్ వెళ్లి ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నాను. ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరపాలనీ, పోలీసుల మీద హత్యా నేరం కింద కేసులు నమోదు చేయాలనీ, సంఘటనా స్థలానికి వెళ్లి నిజనిర్ధారణ చేసి మరీ డిమాండ్ చేసే వారు బాలగోపాల్. లాయర్‌గా ప్రాక్టీస్ మొదలు పెట్టిన తర్వాత చాలా కేసులను ఆయన తీసుకుని వాదించారు. రాజ్యానికి ఆయనంటే గుబులు, ఆందోళన. అందుకే ఆయన్ని భౌతిక దాడులతో భయపెట్టే ప్రయత్నం చేశారు. కొత్తగూడెంలో పోలీసులు



బాల గోపాల్ మీద ప్రీ ప్లాన్డ్‌గా దాడి చేసి కొట్టి, గాయపరిచి చచ్చిపోయాడని భావించి కాలువలో పడేసి వెళ్లిపోయారు. అప్పుడు ఆయనను చూసిన కొందరు అభిమానులు కాపాడారు.

కష్టపడే వారికి కనీస వేతనాల కోసం, ఆదివాసీల హక్కుల కోసం; బొగ్గు గని కార్మికుల, కాంట్రాక్టు కార్మికుల జీవితాల మెరుగు కోసం; కాలుష్య రహిత సమాజం కోసం... మొత్తంగా మానవ హక్కుల కోసం ఆయన పోరాడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చాలా బూటకపు ఎన్‌కౌంటర్లు జరిగినపుడు బాలగోపాల్ వెంట వచ్చిన టీమ్‌తో నేనూ వెళ్లే వాడిని. ఆయన, నేను కలిసి కాగజ్ నగర్ నుంచి ఒక సంఘటనలో ఒకే సైకిల్ మీద నిజ నిర్ధారణకు వెళ్లిన సందర్భం ఇంకా గుర్తుంది. ఓపెన్ కాస్ట్ గనులు సృష్టించే విధ్వంసం మీద పోరాట సందర్భం అది. ఆ గనులు వద్దని ప్రజలు చేసిన ఉద్యమంలో బాలగోపాల్ పాత్ర కీలకంగా ఉండేది.

లాకప్ డెత్‌లకు వ్యతిరేకంగా కూడా ఆయన కేసులు వేశారు. రాజ్యంతో పోరాడారు. కార్మికుల న్యాయమైన సమ్మె పోరాటాలను కూడా సమర్థించి వాటిల్లో పాల్గొని మద్దతు ఇచ్చేవారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని ఆకాంక్షించే వారు. ఉద్యమానికి మద్దతు కూడా ఇచ్చారు. ఆయన లేని లోటు ఆయన మరణించి 14 ఏండ్లు దాటినా ఇంకా భర్తీ చేసేవారు రాలేదు. బాల గోపాల్ లాంటి మనుషుల కొరత ఈ సమాజానికి ఉంది. ప్రశ్నించే వారి మీద ఉపా లాంటి కేసులు పెరిగాయి. మానవ హక్కులు ఎక్కడికక్కడ హరించబడుతున్నాయి. దేశంలో ఒక వర్గానికి చెందిన వారిని కులం, మతం పేరు ఎమీద తీవ్ర అణచివేతకు గురి చేస్తున్నారు. లాకప్ లలో పెట్టి, పబ్లిక్‌గా చిత్రహింసలకు గురి చేస్తున్నారు. విద్వేషాలను రెచ్చగొట్టే ఉపన్యాసాలు, పెరుగుతున్న అమానవీయ చర్యలు, తద్వారా అధికారం నిలబెట్టుకునే ప్రయత్నం, దేశంలో పెరిగిన నిరుద్యోగం, అసమానతలు, ఆకలి, అధిక ధరలు, ఆర్థిక ఇబ్బందులు, దేశ ప్రజలను విడదీసి పాలించే విధానం... ఇన్నింటి మధ్య నలుగుతున్న జనం హక్కుల గురించి ప్రశ్నించేవారు కరవవుతున్నారు. బాల గోపాల్ మళ్ళీ రావడం కుదరదు. కాబట్టి బుద్ధిజీవులే అందుకు సిద్ధం కావాలి. అందుకు సమయం ఇదే, ఛలో ఛలో కాలం పిలుస్తోంది. బాల గోపాల్ పిలుపు ఎక్కడి నుంచో వినిపిస్తున్నట్లుంది. ఛలో ఛలో కహీన్ దేర్ న హోజాయే!

వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు I 99518 65223
(నేడు హైదరాబాద్ ఎస్‌వీకేలో బాలగోపాల్ 14వ సంస్మరణ సభ)

సందేహం వద్దు!

సందేహంతో మొదలుపెట్టే ఏ పని కూడా సఫలం చెందే అవకాశం ఉండదు. 'చంచలాత్మకృతము సంకల్ప రహితంబునైన జపము లెల్ల హాని బొందు' అని కొఱవి గోపరాజు తన రచనయైన 'సింహాసన ద్వాత్రింశిక' కావ్యంలో ఈ భావాన్నే సూత్రీకరించినట్లుగా చెప్పాడు. 'నిలకడ లేని స్వభావం కలవాడు మనసులో గట్టి పట్టుదల లేకుండా చేసే ప్రయత్నాలు విఫలమవుతాయి' అని ఆ మాటల అర్థం. అందువలన, ఏ ప్రయత్నానికైనా స్థిర చిత్తం, దృఢ సంకల్పం అనే రెండు లక్షణాలు ముఖ్యం. ఈ రెండూ ఒక మనిషిలో ఉండాలంటే ఆ మనిషికి తన మీద తనకు, అలాగే తాను చేసే ప్రయత్నం యొక్క ఔన్నత్యం మీద ప్రగాఢమైన విశ్వాసం ఉండడం ముఖ్యం. అందుకే దేవుడు, మంత్రం, ఔషధం, తీర్థం, నిత్యం పాటించే ధర్మ సంబంధమైన విధులు వంటివాటి యెడల ఒక వ్యక్తి భావన ఎంత నమ్మకంతో కూడినదై ఉంటుందో, వాటిని ఆచరించడంలో ఆ వ్యక్తికి సమకూరే ఫలం కూడా అంత సంతృప్తికరంగా ఉంటుంది అని పెద్దలు చెబుతారు. కాబట్టి, చేసే పని ఏదైనా ఆ పని మంచి చెడులను గురించి ముందుగానే క్షుణ్ణంగా ఆలోచన చేసుకుని, మంచిదని నిర్ణయించుకున్న పనిని సందిగ్ధం లేని చిత్తంతో చేయడం ముఖ్యం. సందేహం లేని కర్మాచరణమే సత్ఫలితానికి మూలం.



– భట్టు వెంకటరావు

సాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదల

• వరుసగా ఎనిమిదో ఏడాది నీటి విడుదల



ఎడమకాల్వ హెడ్‌రెగ్యులేటర్ వద్ద ఇంజనీర్లతో కలిసి స్విచ్ఛాన్ చేస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

నాగార్జునసాగర్: రాష్ట్రం ఏర్పా టయ్యాక వరుసగా ఎనిమిదో ఏడాది సాగర్ ఎడమ కాల్వకు శనివారం అధికారులు నీటిని విడుదల చేశారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు (ఎన్‌ఎస్పీ) ఇంజ నీర్లతో కలిసి ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ స్విచ్ఛాన్ చేసి తూముల ద్వారా ఎడమ కాల్వకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షా భావ పరిస్థితులలో నీటి విడుదలకు ఆలస్యమైనప్పటికీ జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రితో కలిసి రైతుల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోగా వెంటనే నీటి విడుదలకు ఆదేశాలు జారీచేశారని తెలిపారు. ప్రాజెక్టు ఎస్‌ఈ నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ రోజుకు 0.5టీఎంసీ చొప్పున పది రోజులపాటు ఐదు టీఎంసీల నీటిని ఎడమకాల్వ ద్వారా మొదటిజోన్ రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు.

హుక్కా సెంటర్ల పిటిషన్లపై తీర్పు వాయిదా

సాక్షి, హైదరాబాద్: పోలీసులు తమ వ్యాపార కార్యకలాపాల్లో జోక్యం చేసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ పలు హుక్కా సెంటర్లు దాఖలు చేసిన పిటిషన్లలో హైకోర్టు తీర్పు వాయిదా వేసింది. సిగరెట్లు, పొగాకు ఉత్పత్తుల చట్టం నిబంధనల మేరకు హుక్కా సెంటర్లు నిర్వహిస్తున్నా పోలీసులు జోక్యం చేసుకుని ఇబ్బందులు కలిగిస్తున్నారని రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన 60 హుక్కా సెంటర్ల యాజమాన్యాలు ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ పిటిషన్లపై సుదీర్ఘ వాదనలు విన్న జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి తీర్పు రిజర్వు చేశారు. అంతకుముందు పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ చట్టపరంగా నిర్వహిస్తున్న తమ వ్యాపారంలో అన్యాయంగా పోలీసులు జోక్యం చేసుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వ న్యాయవాది వాదిస్తూ 'హుక్కా సెంటర్, హుక్కా పార్లర్ అనే పదాలకు చట్టాల్లో చోటు లేదు. 'స్మోకింగ్ రూమ్'లను మాత్రమే చట్టప్రకారం గుర్తించింది. హుక్కా కేంద్రాలు మైనర్లను ఆకర్షిస్తూ, వారి జీవితాలు విచ్ఛిన్నం కావడానికి కారణం అవుతున్నాయి. స్మోకింగ్ రూమ్‌ల మధ్య అవసరమైన దూరానికి సంబంధించిన నియమాలు పాటించడంలేదు. హుక్కా కేంద్రాలలో బొగ్గును ఉపయోగించడం వివాదాస్పద అంశం. బొగ్గును కాల్చడం ద్వారా ఉత్పత్తి అయ్యే అదనపు కార్బన్ మోనాక్సైడ్ హుక్కా పొగతో పాటు పీలుస్తున్నారు. ఏదైనా ప్రాంగణంలో బొగ్గు నిల్వ చేయడానికి జీహెచ్‌ఎంసీ చట్ట ప్రకారం లైసెన్స్ అవసరం. పిటిషనర్లు హుక్కా సేవలతోపాటు రెస్టారెంట్లు, బేకరీలు, స్నూకర్ పార్లర్లను నిర్వహించడం ద్వారా పక్కదారి పట్టిస్తున్నారు' అని చెప్పారు.

వ్యవసాయ భూమిలో 74 కోతుల కళేబరాలు

• సిద్దిపేట జిల్లా మునిగడపలో కలకలం



కుప్పలుగా కోతుల కళేబరాలు

జగదేవ్‌పూర్ (గజ్వేల్): సిద్దిపేట జిల్లా మునిగడప గ్రామంలోని ఓ వ్యవసాయ భూమిలో కుప్పలుగా కోతుల కళేబరాలు పడిఉండటం కలకలం రేపింది. శనివారం ఉదయం అటువైపు వెళ్తున్న రైతులు.. 74 కోతుల కళేబరాలు చూసి గ్రామస్తులకు సమాచారం అందించారు. అటవీశాఖ రేంజ్ అధికారి కిరణ్, సెక్షన్ అధికారి షెకావత్ వచ్చి కళేబరాలను పరిశీలించారు. ఒకేసారి పెద్దఎత్తున కోతులు చనిపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. కోతులకు విషం, విద్యుత్‌షాక్ ఇచ్చి చంపారా? అనే కోణంలో దర్యాప్తు చేపట్టామని పోలీసులు తెలిపారు. పశువైద్యాధికారి రాకేష్ ఆధ్వర్యంలో కోతులకు పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం అక్కడే గుంత తీసి పాతిపెట్టారు.



వణుకుతున్న జనం

సీజనల్ వ్యాధులు పంజా విసురుతున్నాయి. వాతావరణ మార్పులతో ఫ్లూ, విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. హైదరాబాద్‌లోని ఫీవర్ ఆస్పత్రితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రులకు జ్వర బాధితులు పోటెత్తుతున్నారు

30 సభలు.. ముప్పేట దాడి

▶ మొదటి పేజీ తరువాయి

30 నిర్వహించాలని.. మొత్తంగా 60 సభలు చేపట్టాలని బీజేపీ నిర్ణయించింది.

మోదీతో మరో 2, 3 సభలు!

ఇప్పటికే ప్రధాని మోదీ రాష్ట్రంలో రెండు సభల్లో పాల్గొనగా.. షెడ్యూల్ వెలువడ్డాక మరో రెండు, మూడు సభల్లో పాల్గొనే అవకాశాలు ఉన్నాయని బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. మోదీ పాలమూరు, నిజామాబాద్ సభలకు వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన భారీ మద్దతు పార్టీకి ఊపు తెచ్చిందని అంటున్నాయి. దీనికితోడు బీఆర్‌ఎస్‌ను ఎన్డీయేలో చేర్చుకునేందుకే నిరాకరించామని, ఇక మిత్రత్వానికి అవకాశమెక్కడ ఉందంటూ మోదీ కుండబద్దలు కొట్టడం కూడా రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులను, ఎన్నికల వాతావరణాన్ని మార్చేసిందని బీజేపీ రాష్ట్ర నేతలు చెప్తున్నారు. తాజాగా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, పార్టీ సంస్థాగత, రాజకీయ కార్యకలాపాల్లో కీలకపాత్ర నిర్వహించే బీఎల్ సంతోష్, తరుణ్ ఛుగ్, సునీల్ బన్సల్, ప్రకాశ్ జవదేకర్ వంటి నేతలు పాల్గొన్న రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో ఎన్నికల కార్యాచరణ ప్రణాళికలు, వ్యూహాలు ఖరారయ్యాయని వివరిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడే నాటికే కార్యాచరణ మొదలుపెట్టాలని నిర్ణయించారని అంటున్నారు.

అసంతృప్తి దారికి!

ఇటీవలి మోదీ సభలు, అగ్ర నేతల బుజ్జగింపులతో పార్టీలోని అసంతృప్త నేతలు చాలా వరకు దారిలో పడినట్టేనని బీజేపీ రాష్ట్ర నాయకత్వం అంచనా వేస్తోంది. తాజాగా నడ్డాను కలసిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఈటల రాజేందర్, విజయశాంతి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తదితరులు తమ మనసులోని సందేహాలు నివృత్తి చేసుకున్నారని, అభిప్రాయాలను వివరించారని సమాచారం. ఎమ్మెల్యేలుగా పోటీ చేసేందుకు విజయశాంతి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి విముఖత వ్యక్తం చేసినట్టు తెలిసింది. మల్కాజిగిరి లోక్‌సభ సీటు నుంచి పోటీ చేసేందుకు విజయశాంతి ఆసక్తి వ్యక్తం చేసినట్టు సమాచారం.

అగ్రనేతల సభలు ఇలా..

ఈ నెల 10న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాజేంద్రనగర్, ఆదిలాబాద్ నియోజకవర్గాల పరిధిలో నిర్వహించే బహిరంగ సభల్లో పాల్గొంటారు. ఈ నెల 27న ఉమ్మడి రంగారెడ్డి, మెదక్ జిల్లాల పరిధిలో (శేరిలింగంపల్లిలో ఉండే అవకాశం) జరిగే సభకు హాజరవుతారు. ఇక ఈ నెల 10 నుంచి 27 తేదీల మధ్య ప్రధాని మోదీ ఉమ్మడి మెదక్ లేదా నల్లగొండ సభల్లో.. మరో రెండు ఉమ్మడి జిల్లాల పరిధిలో జేపీ నడ్డా సభలు ఉంటాయని బీజేపీ వర్గాలు తెలిపాయి. ఈ నెల 20, 21వ తేదీల్లో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఖమ్మం, నల్లగొండ జిల్లా పరిధిలో జరిగే సభల్లో పాల్గొంటారని వెల్లడించాయి. హైదరాబాద్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాల పరిధిలో ఏదో ఒకచోట యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సభ ఉంటుందని వివరించాయి. మహారాష్ట్రకు ఆనుకుని ఉన్న తెలంగాణ జిల్లాల్లో మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, కర్ణాటక సరిహద్దులోని తెలంగాణ ప్రాంతాల్లో కర్ణాటక మాజీ సీఎం యడ్యూరప్ప సభలు ఉంటాయని చెప్పాయి. నెలాఖరులోగా ఖమ్మం లేదా కొత్తగూడెంలో ప్రధాని మోదీ సభ ఉండొచ్చని బీజేపీ వర్గాలు పేర్కొన్నాయి. చివరిగా హైదరాబాద్‌లో నిర్వహించే ప్రధాని మోదీ భారీ బహిరంగ సభతో బీజేపీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని ముగించనున్నట్టు వెల్లడించాయి.

21 మంది అభ్యర్థులతో తొలి జాబితా!

బీజేపీ అభ్యర్థుల ఖరారుకు సంబంధించి కసరత్తు వేగంగా సాగుతోంది. శనివారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జి ప్రకాశ్ జవదేకర్, సహ ఇన్‌చార్జి సునీల్ బన్సల్, పార్టీ సీనియర్లు కె.లక్ష్మణ్, బండి సంజయ్, డీకే అరుణ, ఈటల రాజేందర్, ఇతర నేతలు సమావేశమయ్యారు. ఈ భేటీలో 38 నియోజకవర్గాలకు అభ్యర్థులపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర పార్టీ ముఖ్య నేతల నుంచి ఆయా స్థానాలకు వారు సూచించే పేర్లతో జాబితాలు తీసుకున్నట్టు తెలిసింది. సంఘ్ పరివార్, జిల్లా ఇన్‌చార్జులు, అధ్యక్షుల ద్వారా, ఇతర రూపాల్లో ఆయా స్థానాల కోసం అభ్యర్థుల పేర్లను సేకరించారు. గతంలో ఎంపీలుగా ఉన్న వారు, ఇతర నేతలు ఎమ్మెల్యేగా పోటీచేస్తారా? చేస్తే ఏయే స్థానాలను పరిగణనలోకి తీసుకుంటే మంచిదనే అంశంపైనా భేటీలో చర్చ జరిగినట్టు తెలిసింది. మొత్తం 38 స్థానాలపై చర్చ జరిగినా.. 21 స్థానాల్లో అభ్యర్థులను ప్రాథమికంగా ఖరారు చేసినట్టు సమాచారం. పితృపక్షాలు, అమావాస్య ఉండటంతో.. అవి ముగిశాక ఈ నెల 14 తర్వాత తొలి జాబితా విడుదల చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది.

బీజేపీ తొలి జాబితా అంచనాలు ఇవీ..

నియోజకవర్గం	అభ్యర్థి
అంబర్‌పేట	జి.కిషన్‌రెడ్డి
గద్వాల	డీకే అరుణ
దుబ్బాక	ఎం.రఘునందన్‌రావు
కరీంనగర్	బండి సంజయ్
మహబూబ్‌నగర్	ఏపీ జితేందర్‌రెడ్డి
హుజూరాబాద్/గజ్వేల్	ఈటల రాజేందర్/ జమున
నిర్మల్	ఎ.మహేశ్వర్‌రెడ్డి
మునుగోడు	కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి
సూర్యాపేట	సంకినేని వెంకటేశ్వర్‌రావు
కల్వకుర్తి	టి.ఆచారి
కుత్బుల్లాపూర్	కూన శ్రీశైలంగౌడ్
ఆందోల్	బాబూ మోహన్
మహబూబాబాద్	హుస్సేన్ నాయక్
ముషీరాబాద్	బండారు విజయలక్ష్మి
బోథ్	సోయం బాపూరావు
ఖానాపూర్	రమేశ్ రాథోడ్
కోరుట్ల	ధర్మపురి అర్వింద్
గోషామహల్	టి.రాజాసింగ్/ఎం.విక్రమ్‌గౌడ్
నిజామాబాద్ అర్బన్	యెండల లక్ష్మీనారాయణ/ ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా
కొత్తగూడెం	రంగా కిరణ్

'కృష్ణా' గెజిట్‌పై కేవియట్!

- సుప్రీంకోర్టులో దాఖలు చేయనున్న తెలంగాణ
- గెజిట్‌పై ఏపీ కేసు వేసే అవకాశం ఉండటంతో ముందు జాగ్రత్త చర్యలు
- ఏపీ కేసు వేస్తే తమ వాదనలూ వినాలని కోరనున్న తెలంగాణ

సాక్షి, హైదరాబాద్: ఏపీ, తెలంగాణ మధ్య కృష్ణా జలాల పంపకంపై కృష్ణా ట్రిబ్యునల్–2కు అదనపు విధివిధానాలను జారీచేస్తూ కేంద్రం జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ విషయంలో సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్ వేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆ గెజిట్ నోటిఫికేషన్‌ను సవాలు చేస్తూ ఎవరైనా సుప్రీంకోర్టులో పిటిషన్ వేస్తే.. తెలంగాణ వాదనలు విన్నాకే ఏ నిర్ణయమైనా తీసుకోవాలని కోరనుంది. ఉమ్మడి ఏపీకి గతంలో కృష్ణా ట్రిబ్యునల్–1 గంపగుత్తగా కేటాయించిన 811 టీఎంసీలను.. ఇప్పుడు ఏపీ, తెలంగాణ మధ్య పంచేందుకు కేంద్రం శుక్రవారం గెజిట్ జారీ చేసిన విషయం తెలిసిందే. పోలవరం ప్రాజెక్టు ద్వారా 80 టీఎంసీల గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు తరలిస్తే.. దానికి ప్రతిగా నాగార్జునసాగర్ ఎగువ ఉన్న రాష్ట్రాలు 80 టీఎంసీల కృష్ణా జలాలను వాడుకోవడానికి గతంలో బచావత్ ట్రిబ్యునల్ వెసులుబాటు కల్పించిందని.. ఆ నీళ్లను సైతం ఇరు రాష్ట్రాల మధ్య పంచాలని కేంద్రం సూచించింది. అయితే ఈ గెజిట్ నోటిఫికేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఏపీ ప్రభుత్వం.. త్వరలో సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశాలు ఉన్నాయి. దీనితో తెలంగాణ సర్కారు ముందుగానే కేవియట్ పిటిషన్ వేయాలని నిర్ణయించింది.

ఎన్నికలపై ఎక్సైజ్ నిఘా

- రంగంలోకి ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు
- రాష్ట్ర సరిహద్దుల్లో 21 శాశ్వత చెక్‌పోస్టులు
- బస్, రైల్వేస్టేషన్లు, విమానాశ్రయాల్లో విస్తృత తనిఖీలు
- ఇప్పటివరకు రూ.1.14 కోట్ల విలువైన 14,227 లీటర్ల మద్యం స్వాధీనం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అప్రమత్తమైంది. అతి త్వరలో ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం ఉండడంతో అధికారులు ప్రత్యేకంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను రంగంలోకి దింపారు. రాష్ట్ర సరిహద్దుల వెంట వాహనాలను తనిఖీ చేసేందుకు 21 శాశ్వత ఎక్సైజ్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో 8, మహారాష్ట్ర సరిహద్దులో 8, కర్ణాటక సరిహద్దులో 4, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో ఒక చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. ఈ చెక్‌పోస్టుల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రధాన కార్యాలయం వద్ద కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానించారు. పోలీసులు, ఇతర ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల సమన్వయంతో 89 ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులు, 4 సరిహద్దు మొబైల్ పెట్రోలింగ్ పార్టీలు, 8 ఇన్‌కమింగ్ రైలు మార్గాల నుండి వచ్చే రైళ్లను తనిఖీ చేయడానికి 13 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. బస్‌స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు.

అదుపులో 29,663 మంది

ఈనెల 5న కేంద్ర ఎన్నికల సంఘం సమీక్షా సమావేశం తర్వాత ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యకలాపాలు విస్తృతమయ్యాయి. ఇప్పటివరకు రూ.1.14 కోట్ల విలువైన 14,227 లీటర్ల మద్యం, 1,710 కిలోల బెల్లం, 170 కిలోల గంజాయి, 21 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 29,663 మంది అనుమానాస్పద వ్యక్తులు, నిందితులను అదుపులోకి తీసుకున్నారు. 14 మందిపై పీడీ యాక్టు నమోదు చేశారు. రాష్ట్రంలో నేర చరిత్ర ఉన్న 8,362 మంది నిఘా పరిధిలో ఉన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించండి

సాక్షి, హైదరాబాద్: సవాలక్ష సమస్యలతో మధ్యాహ్న భోజన పథకం అభాసుపాలవుతున్నా పట్టించుకోకుండా సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకమంటూ హడావుడి చేస్తున్నారని, విద్యార్థులను అడ్డం పెట్టి రాజకీయాలు చేసే స్థితికి బీఆర్‌ఎస్ నేతలు దిగజారారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేవని, మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు ఇవ్వడం లేదని, కనీసం వంట నిర్వహణ ఖర్చులు చెల్లించడం లేదని, గ్యాస్ సిలెండర్లు కూడా సరఫరా చేయలేని స్థితిలో ప్రభుత్వం ఉందని తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు శనివారం రేవంత్‌రెడ్డి బహిరంగలేఖ రాశారు.

వర్గీకరణతోనే మాదిగ ఉప కులాలకు లబ్ధి

• మందకృష్ణ మాదిగ



అలంపూర్ సభలో మాట్లాడుతున్న మందకృష్ణ

అలంపూర్ /అలంపూర్ రూరల్: ఎస్సీ వర్గీకరణతోనే మాదిగ ఉప కులా లకు లబ్ధి కలుగుతుందని ఎమ్మార్పీఎస్ వ్యవ స్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అన్నారు. వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని కోరుతూ శనివారం ఆయన పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా బాలబ్రహ్మేశ్వర స్వామి, జోగుళాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. షా–అలీ– పహిల్వాన్ దర్గాలో చాదర్ సమర్పించారు. రాత్రి ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. పార్టీలు ఎన్నికలకు సిద్ధమవుతున్న సమయంలో వర్గీకరణ కోసం పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. వర్గీకరణపై రెండు కమిషన్లు వేసినా మాదిగలకు అన్యాయమే జరిగిందని వివరించారు. 1999లో అప్పటి రాష్ట్రపతి కేఆర్ నారాయణ హయాంలో వర్గీకరణ వచ్చిందని, 2004 నవంబర్ వరకు ఇది అమలు జరిగిందని అన్నారు. అయితే కొంతమంది స్వార్థపరులు సుప్రీంకోర్టులో వర్గీకరణ రద్దు చేసే విధంగా పని చేశారని విమర్శించారు.

మాదిగల మరో యుద్ధయాత్ర

సాక్షి, హైదరాబాద్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక అన్ని విధాలుగా మాదిగలు అణచివేతకు గురయ్యారని, ఎస్సీ వర్గీకరణ మొదలుకుని మాదిగ డిక్లరేషన్ ప్రకటించేవరకు ఎమ్మార్పీఎస్ మరో యుద్ధయాత్రకు సిద్ధమవుతోంది. ఇందులోభాగంగా ఈ నెల 10న సూర్యాపేటలో తొలి సభ, నవంబర్ 23న లక్షమందితో హైదరాబాద్‌లోని ఇందిరాపార్కులో లక్షమందితో నిరసనసభ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపాయ్య, రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఓ సమావేశంలో కార్యాచరణను ప్రకటించారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు 23 ఎంఎల్‌ఏ స్థానాలను కేటాయించడంతోపాటు డప్పు, చెప్పు వృత్తిదారులకు రూ.4వేల పింఛను ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి సహకరించడం లేదు

• 'గుర్తింపు' ఎన్నికలపై హైకోర్టులో కేంద్రం పిటిషన్

సాక్షి, హైదరాబాద్: సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి సంస్థ సహకరించేలా ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం హైకోర్టులో మధ్యంతర అప్లికేషన్ (ఐఏ) దాఖలు చేసింది. ఎన్నికలకు సింగరేణి యాజమాన్యం సహకరించడంలేదని కేంద్ర కార్మిక శాఖ తరఫున డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ శ్రీనివాసులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. 'గత నెల 27న సమావేశం ఏర్పాటు చేస్తే సింగరేణి యాజమాన్యం హాజరు కాలేదు. తుది ఓటరు జాబితా ఇప్పటివరకు ప్రకటించలేదు. కోర్టు ఆదేశాలతో ఈ నెల 28న ఎన్నికలు నిర్వహించేలా షెడ్యూల్ సిద్ధం చేశాం. అయితే యాజమాన్యం సహాయ నిరాకరణ కారణంగా ఎన్నికలపై ముందుకు వెళ్లలేకపోతున్నాం. ఎన్నికల నిర్వహణకు సహకరించేలా సింగరేణి యాజమాన్యాన్ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలి' అని పిటిషన్‌లో పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం దాఖలు చేసిన ప్రధాన పిటిషన్‌లో వాదనలు ఈనెల 11కు వాయిదా పడిన విషయం తెలిసిందే. కేంద్ర కార్మిక శాఖ పిటిషన్‌పై కూడా అదే రోజున సీజే ధర్మాసనం విచారణ జరపనుంది.

సింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేసిన యాజమాన్యం..: సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలను ప్రస్తుత పరిస్థితుల్లో నిర్వహించలేమని, గడువు కావాలని యాజమాన్యం గత నెల హైకోర్టును ఆశ్రయించింది. ఆరు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు ఈ ఎన్నికలను వాయిదా వేయాలని కోరుతూ ప్రభుత్వానికి లేఖలు రాశారని చెప్పింది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సింగిల్ జడ్జి.. గతంలో అక్టోబర్‌లో నిర్వహించాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను పాటించాలని ఆదేశించారు. దీంతో సింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేస్తూ సింగరేణి యాజమాన్యం అప్పీల్‌కు వెళ్లింది. ఈ అప్పీల్‌పై ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం విచారణ చేపట్టింది.

కలుషిత ఆహారం తిని 70 మందికి అస్వస్థత

• ఆదిలాబాద్ జిల్లాలో ఘటన



ఇంద్రవెల్లి ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో చికిత్స పొందుతున్న బాధితులు

ఇంద్రవెల్లి: ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం మెండపల్లి గ్రామంలో కలుషిత ఆహారం తిని సుమారు 70 మంది అస్వస్థతకు గురయ్యారు. జిల్లాలో కలకలం సృష్టించిన ఘటన వివరాలిలా ఉన్నాయి. ఈ నెల 5న గ్రామానికి చెందిన ముండే బలిరామ్ ఇంట్లో పెద్దల పేర్లతో పితృపక్ష పూజలు నిర్వహించి అన్నం, పప్పు, బూరెలతో కూడిన భోజనం ఏర్పాటు చేశారు. వ్యవసాయ పనులకు వెళ్లి వచ్చి సాయంత్రం 5గంటల తర్వాత భోజనం చేసిన వారిలో కొందరు శుక్రవారం సాయంత్రం వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురయ్యారు. వీరిని మండల కేంద్రంలోని పలు ఆస్పత్రులకు తరలించి చికిత్స అందించారు. మరో పక్క శనివారం తెల్లవారు జాము నుంచి ఒక్కొక్కరిగా సుమారు 70 మంది అస్వస్థతకు గురయ్యారు. పరిస్థితి విషమంగా ఉన్న కనరే రాధాబాయి, ముండే సుగంధ, సింధుబాయి, బలిరామ్, అంజలి, యమునాబాయి, మానే సునీత, ఊర్మిళ, ముండే జ్యోతిలను ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. కాడే డిగంబర్, కాడే సాక్షి, కాడే అనిత, కాడే కార్తీక్, కాడే నానేశ్వర్, శిరశాట్ ఊర్మిళ, ముండే ఐశ్వర్యం, రాములును అంబులెన్స్‌లో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మరికొందరు ఆదిలాబాద్, నిర్మల్ జిల్లా కేంద్రాల్లోని ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇంద్రవెల్లి ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించారు. భోజన కార్యక్రమం నిర్వహించిన ముండే బలిరామ్ ఇంటి బోరు బావి తాగునీరు, అస్వస్థతకు గురైన వారి మూత్రం నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించినట్లు వైద్యుడుశ్రీకాంత్ తెలిపారు.



గాజాస్ట్రిప్ నుంచి ఇజ్రాయెల్ వైపు దూసుకెళ్తున్న రాకెట్లు



హమాస్ మిలిటెంట్ల రాకెట్లతో ఇజ్రాయెల్‌లోని అష్కెలాన్‌లో చెలరేగిన మంటలు

ఇజ్రాయెల్‌పై హమాస్ దాడులు

- దేశంలోకి భారీగా చొరబడ్డ మిలిటెంట్లు
- వీధుల్లో స్వైరవిహారం, విచ్చలవిడి కాల్పులు
- 20 నిమిషాల్లో 5 వేల రాకెట్ల ప్రయోగం
- వందకు పైగా మృతులు, భారీగా క్షతగాత్రులు
- గాజాపై భారీఎత్తున ఇజ్రాయెల్ ప్రతిదాడులు

టెల్ అవీవ్: ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య తీవ్ర యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. పాలస్తీనాకు చెందిన హమాస్ మిలిటెంట్లు శనివారం గాజా స్ట్రిప్ నుంచి ఇజ్రాయెల్‌పైకి వేలాది రాకెట్లు ప్రయోగించారు. ఆ వెంటనే గాజా గుండా భూ, వాయు, సముద్ర మార్గాల్లో పెద్ద సంఖ్యలో చొరబడ్డారు. పండుగ వేళ ఆదమరచిన ఇజ్రాయెలీలపైకి ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. ఎక్కడ పడితే అక్కడ కాల్పులకు, విధ్వంసానికి దిగారు. దాడుల్లో కనీసం 100 మందికి పైగా మరణించగా వెయ్యి మందికి పైగా గాయపడ్డట్టు చెబుతున్నారు. సరిహద్దుల ప్రాంతాల్లో పౌరులతో పాటు సైనికులను కూడా మిలిటెంట్లు బందీలుగా పట్టుకున్నారు. వారిని, చేజిక్కించుకున్న ఇజ్రాయెల్ సైనిక వాహనాలను గాజా వీధుల్లో ఊరేగిస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఊహించని దాడితో బిత్తరపోయిన ఇజ్రాయెల్ తేరుకుని హుటాహుటిన సైన్యాన్ని రంగంలోకి దించింది. ఇరువర్గాల ఎక్కడికక్కడ మధ్య భీకర పోరు సాగుతోంది. కాల్పులు, మోర్టార్లు, రాకెట్ల మోతతో దేశం దద్దరిల్లుతోంది. తాము ముట్టడిలో ఉన్నామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ ప్రకటించారు. ''ఇది దాడి కాదు, మాపై పూర్తిస్థాయి యుద్ధమే''అని పేర్కొన్నారు. దీనికి పాలస్తీనా అతి భారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ''ముందుగా చొరబాటుదారులను ఏరేస్తాం. అనంతరం భారీ స్థాయిలో ప్రతీకారం తీర్చుకుని తీరతాం''అని ప్రకటించారు. దాడుల నేపథ్యంలో ఇజ్రాయెల్‌లో ఎమర్జెన్సీ ప్రకటించారు. గత కొన్నేళ్లలో ఆ దేశంపై జరిగిన అతి తీవ్ర దాడి ఇదే. మరోవైపు ఇజ్రాయెల్ ప్రతి దాడిలో గాజాలో ఇప్పటికే 200 మందికి పైగా మరణించినట్టు, 2000 మంది దాకా గాయపడ్డట్టు పాలస్తీనా ఆరోగ్య శాఖ చెబుతోంది.

14 చోట్లనుంచి చొరబాటు...!

ఇజ్రాయెల్‌లోకి కనీసం 7 నుంచి 14 ప్రాంతాల గుండా మిలిటెంట్లు చొచ్చుకొచ్చినట్టు చెబుతున్నారు. తొలుత వివాదాస్పద గాజా స్ట్రిప్ నుంచి తెల్లవారుజామున రాకెట్ల వర్షం కురిపించారు. 20 నిమిషాల్లోనే 5 వేలకు పైగా రాకెట్లు ప్రయోగించారు. దాంతో జెరూసలేం, టెల్ అవీవ్‌తో పాటు దేశమంతటా వాయుదాడి సైరన్లు మోగాయి. ఆ వెంటనే మిలిటెంట్లు దేశంలోకి చొచ్చుకొచ్చారని ఇజ్రాయెల్ సైన్యం పేర్కొంది. దక్షిణాన గాజా–ఇజ్రాయెల్ సరిహద్దుల్లో కంచెలను పేల్చేసి మోటార్ సైకిళ్లు, వాహనాల్లో, పారా గ్లైడర్ల ద్వారా కూడా దూసుకొచ్చి దాడులకు దిగారు. ప్రతిగా సైన్యం కూడా గాజాపైకి వేలాది రాకెట్లు ప్రయోగించింది. అల్ హక్సా మసీదుపై ఇజ్రాయెల్ అకృత్యాలకు, గాజాపై ఏళ్ల తరబడి అణచివేతకు ప్రతీకారంగా ఈ దాడికి దిగినట్టు హమాస్ మిలిటరీ వింగ్ నేత మొహమ్మద్ దెయిఫ్ పేర్కొన్నాడు. దీన్ని 'ఆపరేషన్ అల్ అక్సా ఫ్లడ్'గా అభివర్ణించాడు. తూర్పు జెరూసలేం నుంచి ఉత్తర ఇజ్రాయెల్ దాకా ఉన్న పాలస్తీనియన్లంతా యుద్ధంలో పాల్గొనాలని పిలుపునిచ్చాడు. ఈ దాడి నెతన్యాహూ నాయకత్వ సామర్థ్యంపై పలు సందేహాలు లేవనెత్తింది. న్యాయవ్యవస్థలో సంస్కరణల పేరుతో దేశ ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి, భారీ ఆందోళనలకు ఆయన కారకుడవడం తెలిసిందే. దాడి నేపథ్యంలో సైనిక ఉన్నతాధికారులతో ఆయన పరిస్థితిని సమీక్షించారు.

ఇజ్రాయెల్‌కు అన్నివిధాలా అండ: మోదీ

ఇజ్రాయెల్‌పై దాడి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విచారం వెలిబుచ్చారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ఆ దేశానికి అండగా ఉంటామని ప్రకటించారు. బాధిత పౌరులు, కుటుంబాల క్షేమం కోసం ప్రార్థిస్తున్నానంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దాడిని అమెరికా, పాశ్చాత్య దేశాలు తీవ్రంగా ఖండించగా. ఇరు దేశాలూ సంయమనం పాటించాలని పలు ఇతర దేశాలు కోరాయి.

అక్కడి భారతీయులకు అడ్వైజరీ

ఉద్రిక్తతల నేపథ్యంలో ఇజ్రాయెల్‌లోని భారతీయులు జాగ్రత్తగా ఉండాలని కేంద్రం సూచించింది. అనవసరంగా ఇళ్ల నుంచి బయటికి రావద్దని పేర్కొంది. ఈ మేరకు అక్కడి భారత ఎంబసీ ఇంగ్లిష్‌తో పాటు హిందీ, మరాఠా, తెలుగు, తమిళ్, మలయాళం, కన్నడ భాషల్లో అడ్వైజరీ జారీ చేసింది. ఇజ్రాయెల్‌లో 18 వేల మంది దాకా భారతీయులున్నారు.



ఇజ్రాయెల్ దాడులతో గాజా సిటీలోని బహుళ అంతస్తుల భవనాన్ని కమ్ముకున్న మంటలు, పొగ



జెరూసలేంలోని మాగెన్ డేవిడ్ ఆడమ్ ఎమర్జెన్సీ కేంద్రంలో రక్తదానం చేస్తున్న ఇజ్రాయెలీలు

ఇజ్రాయెల్ X పాలస్తీనా

వందేళ్ల కుంపటి..!

ఇజ్రాయెల్, పాలస్తీనా వివాదం ఇప్పటిది కాదు. దీనికి వందేళ్ల చరిత్ర ఉంది. మొదటి ప్రపంచ యుద్ధం సమయం నుంచి ఇదొక రావణకాష్టంలా రగులుతూనే ఉంది. మొదటి ప్రపంచ యుద్ధంలో పాలస్తీనా ప్రాంతాన్ని పరిపాలిస్తున్న ఒట్టోవా సామ్రాజ్యం ఓటమి పాలైంది. బ్రిటన్ ఆ ప్రాంతాన్ని తన నియంత్రణలోకి తెచ్చుకుంది. ఆ ప్రాంతంలో యూదులు తక్కువ సంఖ్యలోనూ, అరబ్బులు ఎక్కువ సంఖ్యలో ఉండేవారు. పాలస్తీనా ప్రాంతంలో యూదుల రాజ్యాన్ని ఏర్పాటు చేసే బాధ్యత ప్రపంచ దేశాలు బ్రిటన్‌కు అప్పగించడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణలు మొదలయ్యాయి. పాలస్తీనా తమ పూర్వీకులకు చెందిన ప్రాంతమని తమకే హక్కు ఉందని యూదులు వాదిస్తే, అరబ్బులు అదే తమ మాతృభూమి అని దానిని వదల్లేమని కరాఖండీగా చెబుతూ వచ్చారు. 1920–40 సంవత్సరాల మధ్య పాలస్తీనాలో యూదుల శరణార్థుల సంఖ్య భారీగా పెరిగింది. ఆ తర్వాత రెండో ప్రపంచ యుద్ధం కాలంలో యూరప్‌లో యూదులపై ఊచకోతతో ఎందరో పాలస్తీనాకు పారిపోయి వచ్చి తలదాచుకున్నారు. పాలస్తీనా ప్రాంతంలో యూదులు సంఖ్య పెరిగిన కొద్దీ ఇరు వర్గాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరగడం ఆరంభమైంది. అదే సమయంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటం ఎక్కువైంది.

ఐక్యరాజ్యసమితి ప్రతిపాదనలు

యూదులు, అరబ్బుల మధ్య సమస్య పరిష్కారానికి ఐక్యరాజ్య సమితి ఒక ప్రతిపాదన చేసింది. పాలస్తీనాను రెండుగా విభజించి యూదులకు, అరబ్బులకు పంచి ఇచ్చి జెరూసలేంను అంతర్జాతీయ నగరంగా ప్రకటించాలని ప్రతిపాదించింది. దీనికి యూదులు అంగీకరించినప్పటికీ, అరబ్బులు వ్యతిరేకించారు. దీంతో ఆనాటి ఐక్యరాజ్యసమితి ప్రతిపాదనలు అమల్లోకి రాలేదు.

ఇజ్రాయెల్ ఆవిర్భావంతో యుద్ధవాతావరణం

ఇరువర్గాల మధ్య రాజీ కుదర్చలేని తెల్లదొరలు 1948లో ఆ ప్రాంతాన్ని వీడి వెళ్లిపోయారు. దీంతో యూదులు ఇజ్రాయెల్ ప్రత్యేక దేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్టుగా ప్రకటించారు. దీనిని పాలస్తీనియన్లు తీవ్రంగా వ్యతిరేకంచడంతో యుద్ధం వచ్చింది. చుట్టుపక్కల ఉన్న అరబ్బు దేశాలు కూడా సైనిక చర్యలకు దిగాయి. ఫలితంగా లక్షలాది మంది పాలస్తీనీయులు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని పారిపోయారు. అప్పట్నుంచి ఇరు ప్రాంతాల మధ్య యుద్ధ వాతావరణం కొనసాగుతూనే ఉంది.


హమాస్ ఏర్పాటుతో సంక్షోభం

1987లో ఇస్లామిక్ రెసిస్టెన్స్ మూవ్‌మెంట్ హమాస్ సంస్థ ఆవిర్భావం తర్వాత సంక్షోభం మరింత ముదిరింది. పాలస్తీనాకు చెందిన మతాధికారి షేక్ అహ్మద్ యాసిన్ స్థాపించిన హమాస్ తొలుత రాజకీయ పార్టీగా ఉంది. ఆ తర్వాత ఇజ్రాయెల్‌పై దాడులే లక్ష్యంగా ముందుకు సాగింది. దీంతో చాలా దేశాలు దీనిని ఒక ఉగ్రవాద సంస్థగా ముద్ర వేశాయి. 2000 సంవత్సరంలో అమెరికాకు అధ్యక్షుడిగా ఉన్న బిల్ క్లింటన్ ఇరు ప్రాంతాల మధ్య ఉద్రిక్తతల నివారణకు క్యాంప్ డేవిడ్ శిఖరాగ్ర సదస్సును ఏర్పాటు చేసినా ఫలితం లేకుండా పోయింది. 2006లో పాలస్తీనాలో జరిగిన ఎన్నికల్లో హమాస్ అత్యధిక స్థానాలు దక్కించుకోవడంతో ఇజ్రాయెల్, అమెరికా పాలస్తీనియన్లకు ఆర్థిక సాయాన్ని నిలిపివేశాయి. ప్రస్తుతం గాజా సిటీ హమాస్ ఆధీనంలో ఉంది. వెస్ట్‌బ్యాంక్ ప్రాంతం ఇజ్రాయెల్ అధీనంలో ఉండడంతో తరచూ ఉద్రిక్తతలు రాజుకుంటూనే ఉన్నాయి. డొనాల్డ్ ట్రంప్ హయాంలో మరోసారి ఇజ్రాయెల్, పాలస్తీనాల మధ్య శాంతి స్థాపనకు ప్రయత్నాలు జరిగినా అవి ఫలవంతంకాలేదు. దీంతో సమస్య అలాగే ఉండిపోయింది. –సాక్షి, నేషనల్ డెస్క్

కొలిక్కి రాని సమస్యలివే..!

ఇజ్రాయెల్ జెరూసలేం మొత్తాన్ని తన రాజధానిగా ప్రకటించుకుంటే, పాలస్తీనియన్లు తూర్పు జెరూసలేంను తమ భవిష్యత్ రాజధానిగా ప్రకటించుకున్నారు.

- 2005లో గాజా నుంచి ఇజ్రాయెల్ సేనలు వైదొలగినప్పటికీ ఐక్యరాజ్య సమితి ఇప్పటికీ ఆ ప్రాంతాన్ని ఆక్రమిత భూభాగంగానే చూస్తోంది.
- వెస్ట్‌బ్యాంక్ ప్రాంతం ఇప్పటికి ఇంకా ఇజ్రాయెల్ ఆధీనంలో ఉంది.
- ఇజ్రాయెల్, పాలస్తీనాల మధ్య ఉద్రిక్తతలకు కేంద్రంగా తూర్పు జెరూసలేం, గాజా, వెస్ట్ బ్యాంక్ మారాయి.
- వెస్ట్‌బ్యాంక్‌లో ఇజ్రాయెల్ అంతర్జాతీయ నిబంధనల్ని తోసిరాజని ఎన్నో అక్రమ కట్టడాలను నిర్మించింది. వాటిని తొలగించే అంశంలో వివాదం నెలకొంది.
- పాలస్తీనా శరణార్థుల భవిష్యత్‌పై ఆందోళనలతో ఇరు వర్గాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి.



టపాసుల దుకాణంలో ఘోర అగ్నిప్రమాదం

- 12 మంది మృతి.. మరో పది మందికి గాయాలు
- పలు వాహనాలు దగ్ధం
- తమిళనాడు– కర్ణాటక సరిహద్దుల్లో ఘటన



హోసూరు (తమిళనాడు): హోసూరు–బెంగళూరు జాతీయ రహదారిపై తమిళనాడు సరిహద్దులో ఉన్న అత్తిపల్లి వద్ద శనివారం సాయంత్రం ఓ బాణాసంచా దుకాణంలో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో రెండు లారీలతో సహా పలు వాహనాలు బూడిదయ్యాయి. 12 మంది కార్మికులు మరణించారు. మరో పదిమంది తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. కర్ణాటక, తమిళనాడు సరిహద్దుల్లోని అత్తిపల్లి వద్ద శనివారం సాయంత్రం నవీన్ అనే వ్యక్తికి చెందిన టపాసుల గోదాములోకి లారీల్లో వచ్చిన స్టాక్‌ను 20 మందికి పైగా సిబ్బంది అన్‌లోడ్ చేస్తున్నారు. ఈ సమయంలో అకస్మాత్తుగా అగ్నిప్రమాదం సంభవించింది. బాణసంచా ధాటికి చెలరేగిన మంటలు పక్క పక్కనే ఉన్న దుకాణాలకు, వాహనాలకు వ్యాపించాయి. సమాచారం అందుకున్న ఇరు రాష్ట్రాల సరిహద్దుల్లోని అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని రెండు గంటలకు పైగా శ్రమించి మంటలను అదుపు చేశారు. దుకాణంలో ఉన్న రూ.1.50 కోట్ల విలువైన బాణాసంచాతో పాటుగా ఆస్తినష్టం వాటిల్లినట్లు సమాచారం. దుకాణ యజమాని సహా నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని అగ్నిమాపక సిబ్బంది రక్షించి ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో రెండులారీలతో పాలు పలు వాహనాలు దగ్ధమయ్యాయి. మొత్తం 12 మంది మరణించినట్లు పోలీసులు పేర్కొన్నారు. వీరంతా తమిళనాడు వాసులే. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. టపాసులను అన్‌లోడ్ చేసే సమయంలో విద్యుత్ తీగలు తగలడం వల్లే ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు.

గల్లంతైన వారిలో 62 మంది సురక్షితం

- సిక్కిం ఆకస్మిక వరదల్లో 30కి చేరిన మరణాలు
- గల్లంతైన వారి కోసం కొనసాగుతున్న అన్వేషణ

గ్యాంగ్‌టక్/జల్పాయ్‌గురి: సిక్కింలో తీస్తా నదికి బుధవారం సంభవించిన ఆకస్మిక వరదల్లో గల్లంతైన వారిలో 62 మంది సురక్షితంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. దీంతో, గల్లంతైన వారి సంఖ్య 143 నుంచి 81కి తగ్గిపోయింది. మరోవైపు, వరదల్లో మృతుల సంఖ్య 30కి చేరుకుంది. మరో వైపు, గల్లంతైన వారి ఆచూకీ కోసం గాలింపు ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. వరదల్లో గల్లంతైన 22 మంది ఆర్మీ సిబ్బందిలో మరో రెండు మృతదేహాలు శనివారం బయటపడ్డాయి. దీంతో, ఇప్పటి వరకు 9 మంది జవాన్ల మృతదేహాలు లభ్యమైనట్లు అధికారులు చెప్పారు. నాలుగు జిల్లాల్లోని సుమారు 42 వేల మంది ప్రజలపై వరదలు ప్రభావం చూపగా, 1,320 నివాసాలు దెబ్బతిన్నాయని, 13 వంతెనలు కొట్టుకుపోయాయని రాష్ట్ర యంత్రాంగం శనివారం తెలిపింది. తీవ్రంగా గాయపడిన 26 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని తెలిపింది. మంగన్ జిల్లాలోని లచెన్, లచుంగ్‌ల్లో వరద ముంపులో చిక్కుకున్న సుమారు 3వేల మంది పర్యాటకులు సురక్షితంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. వారిని బయటకు తరలించేందుకు వైమానిక దళానికి చెందిన ఎంఐ–17 హెలికాప్టర్లతో ప్రయత్నించినప్పటికీ వాతావరణం అనుకూలించలేదని అధికారులు చెప్పారు. చుంగ్‌థంగ్ ప్రాంతంలో చిక్కుకుపోయిన పర్యాటకులకు హెలికాప్టర్ ద్వారా అత్యవసరాలను సరఫరా చేశారు. సింగ్‌టమ్, బర్దంగ్, రంగ్‌పోల్లోని వారిని రక్షించే పనుల్లో ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు తలమునకలై ఉన్నాయి. అనూహ్య వరదలతో చుంగ్‌థంగ్ పట్టణం 80 శాతం మేరకు తీవ్రంగా దెబ్బతింది. వరద ప్రభావిత మాంగన్ జిల్లాను సీఎం ప్రేమ్ సింగ్ తమాంగ్ శనివారం సందర్శించారు. సహాయక కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. అన్ని శాఖల అధికారులతో కూడిన అధికారుల కేంద్ర బృందం ఆదివారం వరద ప్రభావిత ప్రాంతాలకు పంపుతున్నట్లు కేంద్ర మంత్రి అజయ్‌కుమార్ మిశ్రా చెప్పారు. ఇలా ఉండగా, వచ్చే అయిదు రోజులపాటు మంగన్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

ఆ 150 మంది తృటిలో తప్పించుకున్నారు

తీస్తా నదికి సమీపంలోని సిక్కిం– పశ్చిమబెంగాల్ సరిహద్దుల్లో రైల్వే సొరంగం పనుల్లో పాల్గొంటున్న సుమారు 150 మంది కార్మికులు ఆకస్మిక వరదల నుంచి వెంట్రుకవాసిలో తప్పించుకున్న విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. ఎగువ నుంచి భారీగా వరద ముంచుకొస్తున్న సమాచారాన్ని అధికారులు కాలింపాంగ్ జిల్లా జీరో మైల్ ప్రాంతం వద్ద ఉన్న ప్రైవేట్ రైల్వే కాంట్రాక్ట్ సంస్థకు చేరవేశారు. సంస్థ అధికారులు వెంటనే ఒక సెక్యూరిటీ గార్డును హుటాహుటిన కార్మికులుండే క్యాంపునకు పంపించారు. పగలంతా పనులు చేసి, అలసిపోయి క్యాంపుల్లో నిద్రిస్తున్న కార్మికులను గార్డు అప్రమత్తం చేశారు. దాదాపు 150 మంది కార్మికులు ఉన్నఫళంగా విలువైన పత్రాలు, దగ్గరున్న డబ్బు, కట్టుబట్టలతో అక్కడి నుంచి అడ్డదారిన బయలుదేరారు. దాదాపు 20 నిమిషాల అనంతరం ప్రధాన రహదారికి వద్దకు చేరుకున్నారు. అప్పటికే వరద దిగువనున్న వారి క్యాంపును మింగేయడం కళ్లారా చూసి కార్మికులు షాక్ అయ్యారు. అప్పటికే అక్కడున్న ట్రక్కుల్లో 2 కిలోమీటర్ల దూరంలోని రాంబి బజార్‌లో ఏర్పాటు చేసిన క్యాంప్‌నకు చేరుకున్నారు. వీరంతా అస్సాం, బిహార్, పంజాబ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన వారు.

రాజస్తాన్‌లోనూ కులగణన: సీఎం గెహ్లోత్

జైపూర్: బిహార్ బాటలో రాజస్తాన్ నడుస్తోంది. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్రంలో కులగణన చేపడతామని సీఎం అశోక్ గెహ్లోత్ ప్రకటించారు. బిహార్ ప్రభుత్వం చేపట్టిన విధానంలో రాష్ట్రంలో సైతం కుల గణన నిర్వహిస్తామని సీఎం చెప్పారు. భిన్న కులాలు ఉన్న మన దేశంలో ఏఏ కులం వారు ఎంతెంత మంది ఉన్నారో తేలితే సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా చేయవచ్చునని చెప్పారు. ఈసారి ఎన్నికల ప్రచారంలో 'కామ్ కియా దిల్‌సే, కాంగ్రెస్ ఫిర్‌సే' అన్నది తమ నినాదమని సీఎం వెల్లడించారు.

మిల్లెట్ల పిండిపై 5% పన్ను

జీఎస్‌టీ కౌన్సిల్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి సీతారామన్

న్యూఢిల్లీ: తృణ ధాన్యాల ఆధారిత పిండిపై 5 శాతం పన్ను విధించాలని జీఎస్‌టీ కౌన్సిల్ సమావేశం నిర్ణయించినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. లూజుగా విక్రయించే కనీసం 70 శాతం తృణధాన్యాల పిండిపై ఎలాంటి పన్ను ఉండదని ఆమె తెలిపారు. అదే ప్యాకేజీ రూపంలో లేబుల్‌తో విక్రయించే పిండిపై మాత్రం 5 శాతం పన్ను ఉంటుందని వివరించారు. జీఎస్‌టీ అప్పిలేట్ ట్రిబ్యునల్ (జీఎస్‌టీఏటీ)ప్రెసిడెంట్‌కు 70 ఏళ్లు, సభ్యులకైతే 67 ఏళ్ల గరిష్ట వయోపరిమితి విధించాలని కూడా 52వ జీఎస్‌టీ కౌన్సిల్ సమావేశం నిర్ణయించిందన్నారు. గతంలో ఇది వరుసగా 67, 65 ఏళ్లుగా ఉండేదన్నారు. మొలాసెస్‌పై ప్రస్తుతమున్న 28 శాతం జీఎస్‌టీని, 5 శాతానికి తగ్గించడంతోపాటు మానవ అవసరాల కోసం వినియోగించే డిస్టిల్డ్ ఆల్కహాల్‌కు జీఎస్‌టీ నుంచి మినహాయింపు కల్పించినట్లు మంత్రి చెప్పారు. ఒక కంపెనీ తన అనుబంధ కంపెనీకి కార్పొరేట్ గ్యారెంటీ ఇచ్చినప్పుడు, ఆ విలువను కార్పొరేట్ గ్యారెంటీలో 1 శాతంగా పరిగణిస్తారు. దీనిపై జీఎస్‌టీ 18 శాతం విధించాలని కూడా కౌన్సిల్ నిర్ణయించిందన్నారు.

కొత్తరూపుతో ఎయిరిండియా విమానాలు

న్యూఢిల్లీ: కొత్త, ఆకర్షణీయమైన రూపును సంతరించుకున్న ఎయిరిండియా విమానాలు త్వరలోనే సేవలందించనున్నాయి. ఫ్రాన్సులోని టౌలౌజ్‌లో ఉన్న వర్క్‌షాపులో ఉన్న ఏ350 విమానాల ఫొటోలు తాజాగా బయటకు వచ్చాయి. ఈ విమానాలు మరికొద్ది రోజుల్లోనే భారత్‌కు రానున్నాయని టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిరిండియా శనివారం 'ఎక్స్'లో తెలిపింది. 2025కల్లా ఎయిరిండియాలోని మొత్తం విమానాలన్నీ కొత్త లోగో, కొత్త రూపుతో కనిపిస్తాయని పేర్కొంది. తమ విమానాలు ది విస్టా లోగోతో ఆబర్‌గిన్– గోల్డ్ లుక్‌తో కనిపించేందుకు ఎయిర్‌బస్– బోయింగ్‌తో రూ.3 వేల కోట్లతో ఒప్పందం కుదుర్చుకుంది.

అఫ్గాన్‌లో భూకంపం..15 మంది మృతి

ఇస్లామాబాద్: అఫ్గానిస్తాన్‌లో సంభవించిన భూకంపంలో 15 మంది చనిపోగా మరో 40 మందికి పైగా గాయాలపాలయ్యారు. భూకంపం తాకిడికి హీరట్ ప్రావిన్స్ జెందా జాన్ జిల్లాలోని నాలుగు గ్రామాల్లోని డజన్లకొద్దీ ఇళ్లు ధ్వంసమయినట్లు అఫ్గాన్ జాతీయ విపత్తు సంస్థ తెలిపింది. అఫ్గాన్–ఇరాన్ సరిహద్దులకు సమీపంలోని హీరట్ పరిసరాల్లో శనివారం మధ్యాహ్నం కనీసం ఏడుసార్లు భూమి కంపించినట్లు అమెరికా జియోలాజికల్ సర్వే(యూఎస్‌జీఎస్) పేర్కొంది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.3గా నమోదైందని పేర్కొంది. భూకంప నష్టం, మృతులకు సంబంధించి తాలిబన్ ప్రభుత్వం ఎటువంటి ప్రకటన చేయలేదు.

కెనడాలో కూలిన విమానం.. ఇద్దరు భారతీయ పైలట్లు మృతి

ముంబై: కెనడాలోని బ్రిటిష్ కొలంబియా రాష్ట్రంలో శనివారం సంభవించిన విమాన ప్రమాదంలో ఇద్దరు భారతీయ ట్రెయినీ పైలట్లు సహా ముగ్గురు మృతి చెందారు. డబుల్ ఇంజిన్ తేలికపాటి విమానం చిల్లివాక్ నగరంలోని ఓ హోటల్ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో కూలిపోయిందని అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ముంబైకి చెందిన శిక్షణ పైలట్లు అభయ్ గద్రూ, యశ్ విజయ్ రాముగాడెతోపాటు మరో పైలట్ కూడా ప్రాణాలు కోల్పోయారన్నారు.

భారత్–కెనడాల మధ్య ఉద్రిక్తతలు సమసిపోవాలి

రిషి సునాక్, జస్టిన్ ట్రూడో ఏకాభిప్రాయం

లండన్: భారత్–కెనడాల మధ్య విభేదాలు సమసిపోవాల్సిన అవసరం ఉందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో, భారత సంతతికి చెందిన బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ అభిప్రాయపడ్డారు. భారత్–కెనడాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ రిషి సునాక్, ట్రూడోలు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. కెనడాలో ఖలిస్తానీ వేర్పాటువాది, భారత్‌లో మోస్ట్ వాంటెడ్ లిస్ట్‌లో ఉన్న హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ ఏజెంట్ల హస్తముందనేందుకు ఆధారాలున్నాయంటూ ట్రూడో చేసిన ప్రకటన ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలకు కారణమైంది. అదేవిధంగా, బ్రిటన్‌లోని ఓ గురుద్వారా కమిటీ సమావేశానికి వెళ్లిన భారత దౌత్యాధికారి విక్రమ్ దొరైస్వామిని ఖలిస్తానీ అనుకూలవాదులు అడ్డుకోవడం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ఇరు దేశాల ప్రధానులు సంభాషించుకున్నారు. భారత్‌తో విభేదాలకు పరిష్కారం కనుగొనాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. అదే సమయంలో, జెనీవా ఒప్పందంతోపాటు దేశాల సార్వభౌమాధికారాన్ని, చట్ట నియమాలను గౌరవించాలన్నారు. భారత్‌తో సంబంధాలు త్వరలోనే మెరుగుపడతాయని రిషి సునాక్ ఆశాభావం వ్యక్తం చేశారు.

మళ్లీ సీఎం కమ్మంటారా?

ప్రజలనే అడిగిన శివరాజ్

భోపాల్: అసెంబ్లీ ఎన్నికల ముంగిట బీజేపీ అధిష్టానం తనను పక్కన పెట్టబూస్తోందన్న వార్తల నేపథ్యంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'నేను మంచి పాలనే అందిస్తున్నానా? మళ్లీ మామ (తనను ఉద్దేశించి) సీఎం కావాలనుకుంటున్నారా?' అని నేరుగా శనివారం దిండోరీలో ఎన్నికల ప్రచార ర్యాలీలో నేరుగా ప్రజలనే అడిగారు! అవునని వారినుంచి సమాధానాలు రాబట్టారు. కొద్దికాలంగా సమావేశాలు, ర్యాలీల్లో చౌహాన్ ఇలాగే భావోద్వేగాలు ప్రదర్శిస్తున్నారు. 230 స్థానాలున్న మధ్యప్రదేశ్ శాసనసభకు త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. బీజేపీ ఇప్పటికే 79 మంది అభ్యర్థుల జాబితా విడుదల చేసింది. ఈ జాబితాలో కేంద్ర మంత్రులు నరేంద్ర సింగ్ తోమర్, ఫగ్గన్ సింగ్ కులస్తే, సీనియర్ నేత కైలాస్ విజయవర్గీయ వంటివారు స్థానం సంపాదించారు. అయితే రాష్ట్రానికి అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా కొనసాగిన శివరాజ్‌కు బీజేపీ అధిష్టానం మళ్లీ అవకాశం ఇవ్వడం లేదంటూ పుకార్లు షికారు చేస్తుండటంతో శివరాజ్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్ ఎద్దేవా చేసింది.

గగన్‌యాన్‌లో కీలక ప్రయోగానికి ఇస్రో సిద్ధం

ఈ నెలాఖరుకి క్రూ ఎస్కేప్ సిస్టమ్ పనితీరుని నిర్ధారించే మానవరహిత టీవీ–డీ1 పరీక్షలు

సూళ్లూరుపేట(తిరుపతి జిల్లా): అంతరిక్షంలోకి మనుషుల్ని పంపించే ప్రతిష్టాత్మక గగన్‌యాన్ మిషన్‌కు సంబంధించి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) కీలక పరీక్షలకు సిద్ధమైంది. ఈ మిషన్‌లో క్రూ ఎస్కేప్ వ్యవస్థ పనితీరును అంచనా వేయడానికి మానవరహిత ఫ్లైట్ టెస్ట్‌ల నిర్వహణకు సన్నాహాలు చేస్తోంది. ఈ నెలాఖరుకి ఫ్లైట్ టెస్ట్ వెహికల్ అబార్ట్ మిషన్–1(టీవీ–డీ1)ను ప్రయోగించనుంది. మానవ రహిత ప్రయోగాలతో సామర్థ్య నిర్ధారణ చేస్తే మానవసహిత ప్రయోగాలకు సోపానం కానున్నాయి. గగన్‌యాన్ మిషన్‌లో క్రూ ఎస్కేప్ వ్యవస్థ అత్యంత కీలకమైనది. అంతరిక్షం నుంచి వ్యోమగాములను తిరిగి భూమిపైకి సురక్షితంగా దిగడానికి క్రూ ఎస్కేప్ వ్యవస్థ సాయపడుతుంది. టీవీ–డీ1ను ప్రయోగించడంలో పీడన రహిత క్రూ మాడ్యుల్ చిత్రాలను ఇస్రో విడుదల చేసింది. క్రూ మాడ్యుల్, క్రూ ఎస్కేప్ వ్యవస్థలతో కూడిన పేలోడ్‌లను రాకెట్ సాయంతో నింగిలోకి ప్రయోగిస్తారు. తిరిగి వచ్చినప్పుడు భూమికి దాదాపు 17 కిలోమీటర్ల ఎత్తులో వ్యోమనౌక నుంచి క్రూ మాడ్యూల్ విడిపోతుంది. అక్కడ్నుంచి వ్యోమగాములు పారాచూట్ల సాయంతో శ్రీహరి కోటకు 10 కిలోమీటర్ల దూరంలో బంగాళఖాతం తీరంలో దిగేలా ఏర్పాట్లు చేశారు. ఎల్‌వీఎం3 రాకెట్ ద్వారా మొదటిసారిగా క్రూ మాడ్యూల్‌ను అంతరిక్షంలోకి తీసుకెళ్లి దానిని మళ్లీ బంగాళాఖాతంలోకి సురక్షితంగా దించే ప్రయోగాన్ని చేసేందుకు సిద్ధమవుతున్నారు. భారత నావికా దళం సాయంతో క్రూ మాడ్యుల్ ప్రయోగాన్ని ఇస్రో చేపట్టనుంది. గగన్‌యాన్ సన్నద్ధతలో ఈ ప్రయోగం అత్యంత కీలకమైన ఘట్టంగా ఇస్రో పేర్కొంది.



సిద్ధంగా ఉన్న క్రూ ఎస్కేప్ సిస్టం

నన్ను పోలీస్ లాకప్‌కు పంపొద్దు

ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ పిటిషన్

న్యూఢిల్లీ: ఈడీ ప్రధాన కార్యాలయం నుంచి తనను పోలీస్ లాకప్‌కు తరలించకుండా అడ్డుకోవాలంటూ ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్‌సింగ్ కోర్టును కోరారు. ఢిల్లీలోని రాజ్ అవెన్యూ కోర్టులో శనివారం ఈ మేరకు పిటిషన్ వేశారు. ఢిల్లీ మద్యం విధానం కుంభకోణంలో మనీ లాండరింగ్ ఆరోపణలపై ఈడీ ఆయనను బుధవారం అరెస్టు చేయడం తెలిసిందే. కోర్టు ఆయనకు ఈనెల 10 దాకా రిమాండ్ విధించింది. దీంతో ఆయనను ఈడీ ప్రధాన కార్యాలయంలోని లాకప్ రూంలో ఉంచారు. అక్కడ పురుగు మందులు కొడుతున్నారనే నెపంతో తుగ్లక్ రోడ్ పోలీస్ స్టేషన్‌కు తరలించేందుకు ప్రయత్నించారని సంజయ్ సింగ్ ఆరోపించారు. తనను టార్చర్ చేసేందుకు కుట్ర పన్నారన్నారు. తరలింపు ప్రయత్నాన్ని అడ్డుకోవడంతో అమానవీయంగా వ్యవహరించారన్నారు.





శ్రీకృష్ణా.. జయకృష్ణా

మంగళ వాయిద్యాలు.. కోలాట, సాంస్కృతిక ప్రదర్శనలు.. విదేశీయుల నృత్యాలు.. శ్రీకృష్ణ నామస్మరణల మధ్య శనివారం నగరంలో రాధాగోవిందుడి శోభాయాత్ర వైభవంగా సాగింది. తెలంగాణచౌక్ నుంచి నగర వీధుల గుండా ఉజ్వలపార్క్ వద్దఉన్న ఆలయ నిర్మాణ ప్రతిపాదిత స్థలం వరకు యాత్ర సాగింది. యాత్రను మంత్రి కమలాకర్, మేయర్ సునీల్‌రావు, సీపీ సుబ్బారాయుడు ప్రారంభించి ఆలయ నిర్మాణ ప్రతిపాదిత స్థలం వద్ద శిలాఫలకం ఆవిష్కరించారు. మంత్రి కమలాకర్ మాట్లాడుతూ.. నగర శివారులో శ్రీకృష్ణుడి మందిరానికి మూడు ఎకరాలు కేటాయించామని, రూ.20కోట్లతో ఆలయం నిర్మిస్తామని తెలిపారు. కలెక్టర్ డాక్టర్ గోపి, గ్రంథాలయసంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, ఇస్కాన్ టెంపుల్ బాధ్యులు నరహరిస్వామి, డాక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి, కోమాళ్ల రాజేందర్‌రెడ్డి, మందల నగేశ్, రాజభాస్కర్‌రెడ్డి, తుమ్మల రమేశ్‌రెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

– కరీంనగర్‌కల్చరల్



ఉన్నత చదువు..
పోలీస్ కొలువు

బీటెక్.. ఎంటెక్.. ఎంఫార్మసీ..ఎంబీఏ వంటి కోర్సులు చదివిన వారు కార్పొరేట్ ఉద్యోగాలకు వెళ్లకుండా కానిస్టేబుల్ ఉద్యోగాల వైపు మళ్లారు. మల్టీనేషనల్ కంపెనీలు ఆహ్వానిస్తున్నా.. గవర్నమెంట్ నౌకరీపై మక్కువతో పరీక్షలు రాశారు. ఇటీవల వెల్లడించిన ఫలితాల్లో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పలువురు ఉన్నత విద్యావంతులు కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు. వీరిలో తల్లిదండ్రుల కల నెరవేర్చిన వారు కొందరైతే.. పరిస్థితులతో ఇటు వైపు వచ్చిన వారు మరికొందరు..

8లో▸

న్యూస్‌రీల్

అంబేడ్కర్ రాజ్యాంగం ద్వారానే తెలంగాణ



మాట్లాడుతున్న బోయినపల్లి వినోద్‌కుమార్

చొప్పదండి: డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ ఆధ్వర్యంలో రాజ్యాంగాన్ని రూపొందించకపోతే భారత దేశం విచ్ఛిన్నమయ్యేదని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. చొప్పదండి మండలం రెవెల్లె గ్రామంలో శనివారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలను వినోద్‌కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆవిష్కరించారు. వినోద్ కుమార్ మాట్లాడుతూ.. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే తెలంగాణ ఏర్పాటు జరిగిందని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. ఎంపీపీ చిలుక రవీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్, నాయకులు గెల్లు శ్రీనివాస్, వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, ఇప్పలపల్లి సాంబయ్య, సర్పంచ్ కొత్తూరి లింగమ్మ, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బాబు పాల్గొన్నారు.

డీలర్లకు శిక్షణతో రైతులకు మేలు



కేవీకేలో మాట్లాడుతున్న ఏడీఏ సరళ

జమ్మికుంట: అగ్రి డీలర్లు వ్యవసాయ పరిజ్ఞానంపై శిక్షణ ఇవ్వడం ద్వారా రైతుల పంట నిర్వహణకు ఉపయోగకరంగా ఉంటుందని ఎస్‌ఏఎంఈటీఐ హైదరాబాద్ ఏడీఏ సరళ పేర్కొన్నారు. శనివారం జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో అగ్రిడీలర్ల శిక్షణ ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ సరళ, జమ్మికుంట వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కేవీకే ప్రధాన కార్యదర్శి విజయ్‌గోపాల్‌రెడ్డి, హుజూరాబాద్ ఏడీఏ సునీత మాట్లాడుతూ రైతులు మోతాదుకు మించిన రసాయనాలు వాడుతున్నారని తద్వారా నేలసారం, పంట నాణ్యత, దిగుబడి తగ్గుతోందని అన్నారు. జీవ రసాయనాలు వాడేలా అగ్రిడీలర్లు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం వారికి సర్టిఫికెట్లు అందించారు. కేవీకే సీనియర్ శాస్త్రవేత్త వెంకటేశ్వర్‌రావు, దేశి ఫెసిలిటేటర్ రామచందర్‌రావు పాల్గొన్నారు.


'ఎమ్మెల్యే సారూ... మా ఊరికి రావొద్దు'



రోడ్డుపై రాసిన నినాదాలు

గంగాధర(చొప్పదండి): తమ గ్రామాన్ని మండలంగా ప్రకటించే వరకూ ఎమ్మెల్యే రవిశంకర్ తమ ఊరికి రావద్దని కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామస్తులు రోడ్డుపై నినాదాలు రాసి నిరసన తెలిపారు. గర్శకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామాలవారు కొన్నేళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో గర్శకుర్తిని మండలంగా ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. నాలుగేళ్లు గడిచినా మండలం ఏర్పాటు కాకపోవడంతో కొద్దిరోజుల క్రితం రెండు నెలలకుపైగా నిరాహార దీక్షలు చేశారు. ఎమ్మెల్యే హామీతో విరమించారు. హామీ ఇచ్చి మళ్లీ నెలలు గడుస్తున్నా.. మండల ప్రకటన రాకపోవడంతో రోడ్లపై ఇలా రాతలతో నిరసన వ్యక్తం చేశారు.

ముగిసిన జైలు అదాలత్



జైలు అదాలత్ నిర్వహిస్తున్న న్యాయమూర్తి

కరీంనగర్‌క్రైం: జిల్లా జైలులో పెద్దపల్లి చీఫ్ జుడీషియల్ మెజిస్ట్రేట్ కె.అర్జున్ ఆధ్వర్యంలో శనివారం జైలు అదాలత్ నిర్వహించారు. జిల్లా జైలుకు సంబంధించి 10మంది ఖైదీలకు 18 కేసులను పరిష్కరించి జైలుశిక్ష, జరిమానా విధించారు. జైలు సూపరింటెండెంట్ జి.సమ్మయ్య, జైలర్లు బి.రమేశ్, పి.శ్రీనివాస్, డిప్యూటీజైలర్లు ఎ.శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.



ఎలక్షన్ సిబ్బంది ఆన్‌లైన్!

- సాధారణ ఎన్నికలకు యంత్రాంగం సన్నద్ధం
- ఇక నేరుగా ఉద్యోగుల ఖాతాకు భత్యం

కరీంనగర్ అర్బన్:

రెండు, మూడు రోజుల్లో శాసనసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కానుండగా అధికార యంత్రాంగం కసరత్తు ముమ్మరం చేసింది. ఎన్నికల్లో వివిధ దశలు, విభాగాల్లో ఉద్యోగులను కేటాయించడం పరిపాటి. ఈ క్రమంలో జిల్లా యంత్రాంగం ఎన్నికల పరంగా ఉద్యోగసేనను సిద్ధం చేస్తోంది. సదరు ప్రక్రియ చివరి దశకు చేరగా ఈవీఎం యంత్రాలు, వీవీప్యాట్లు ర్యాండమైజేషన్ మూడో విడత కూడా వారం రోజుల్లో నిర్వహించనున్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, ఉద్యోగుల వివరాలు అంతర్జాలంలో నిక్షిప్తం చేస్తున్నారు. 42 అంశాలతో వివరాలు పొందుపరుస్తున్నారు.

సకాలంలో ధ్రువపత్రాలు అందేనా?

ఎన్నికల్లో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగ, ఉపాధ్యాయులకు భత్యాన్ని నేరుగా బ్యాంకు ఖాతాల్లోనే జమ చేయనున్నారు. ఇతర సిబ్బందికి చెల్లించే భత్యాలు ఖాతాల్లోనే జమవుతాయి. ప్రతీసారి ఎన్నికల్లో పాల్గొన్న సిబ్బందికి విధుల ధ్రువపత్రాల జారీలో ఆలస్యమవుతోంది. పోలింగ్ జరిగిన రోజు రాత్రికల్లా యంత్రాలను అందజేసిన తర్వాత ప్రత్యేక కేంద్రాల ద్వారా ధ్రువపత్రాలను ఇవ్వాలి. ఏటా పత్రాలు పొందడంలో జాప్యం తలెత్తుతోంది. ఎన్నికల విధుల్లో పాల్గొన్నట్లు సర్వీస్ పుస్తకాల్లో నమోదు చేసుకోవడం.. అవసరమైన ఆర్జిత సెలవులు పొందడానికి కష్టతరమవుతోంది. ఈ సారైనా సకాలంలో ఎన్నికల సిబ్బందికి ధ్రువపత్రాలు అందేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

వివరాలు, ఓటరు ఐడీ నమోదు

ఎన్నడూ లేని విధంగా ఉద్యోగుల ఓటరు గుర్తింపు కార్డులతో పాటు బ్యాంకు ఖాతానంబర్, ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్ నమోదు చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ క్రమంలో ప్రతి ఉద్యోగి వివరాలను ఆయాశాఖల పర్యవేక్షకులు నమోదు చేస్తున్నారు. ఉద్యోగి పేరు, పనిచేస్తున్న శాఖ, సొంత మండలం, నియోజకవర్గం, విధుల్లో ఎప్పుడు చేరారు? పదవీ విరమణ ఎప్పుడు, ప్రస్తుతం పనిచేస్తున్న చోట ఎన్నాళ్ల నుంచి ఉన్నారు? తదితర వివరాలు ఆన్‌లైన్ చేస్తున్నారు. ఆ వివరాల ఆధారంగా ఎన్నికల విధులు అప్పగించనున్నారు. సొంత మండలంలో కాకుండా మరో మండలంలో విధులు నిర్వహించాల్సి ఉంటుంది. సొంత ప్రాంతంలో బాధ్యతలు అప్పగిస్తే స్థానిక ప్రభావం ఉంటుందన్న ఉద్దేశంతో ఈ విధానాన్ని అవలంబిస్తున్నారు. వెబ్‌సైట్‌లో వివరాల నమోదు ప్రక్రియ పూర్తయిన తదుపరి పోలింగ్‌కు ఒకరోజు ముందు వరకు ఎవరికి ఎక్కడ విధులన్నది అత్యంత గోప్యం. అసెంబ్లీ ఎన్నికలకు 7500 మంది సిబ్బంది అవసరముండగా వారందరి వివరాలను అంతర్జాల ప్రత్యేక యాప్ ద్వారా వడబోసి ఎన్నికల సిబ్బందిని ఎంపిక చేయనున్నారు.



వివరాలు నమోదు చేస్తున్న సిబ్బంది

జిల్లాలో పోలింగ్ కేంద్రాలు
1338

సిబ్బంది అవసరం
7500

నియోజకవర్గాలు : 4
(కరీంనగర్, చొప్పదండి, మానకొండూరు, హుజూరాబాద్)

నియోజకవర్గాల వారీగా పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల సంఖ్య

నియోజకవర్గం	పోలింగ్ కేంద్రాలు	ఓటర్లు
కరీంనగర్	390	3,28,490
చొప్పదండి	327	2,28,932
మానకొండూరు	316	2,15,688
హుజూరాబాద్	305	2,40,827

త్వరలోనే శిక్షణ

ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సామగ్రిని పోలింగ్‌కు ముందు ఆయా నియోజకవర్గాలకు సరఫరా చేయనున్నారు. ఇప్పటికీ రెండు దశల్లో ర్యాండమైజేషన్ జరుగగా మరోసారి నిర్వహించనున్నారు. 1338 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందుకు అనుగుణంగా ఈవీఎంలు, వీవీప్యాట్లు సరఫరా చేయనున్నారు. కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు , వీవీప్యాట్ పరికరాలు అవసరానికి మించి పంపించారు. ఎన్నికల అధికారులు, సిబ్బందికి ఎన్నికలకు సంబంధించిన కరదీపికలు అందజేయగా ఇప్పటికే కలెక్టరేట్‌లో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎన్నికల్లో వ్యవహరించిన తీరు, పోలింగ్ రోజున తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోస్టల్ బ్యాలెట్, తదితర అంశాలపై నోడల్ అధికారులు శిక్షణనిచ్చారు. జిల్లా, మండలస్థాయిల్లో మరోసారి శిక్షణనివ్వనున్నారు.

రాజకీయాలు వేరు.. అభివృద్ధి వేరు



చింతకుంటలో అంబేడ్కర్ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి గంగుల కమలాకర్

- మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ కార్పొరేషన్: అభివృద్ధికి రాజకీయాలతో సంబంధం లేదని, రాజకీయాలకతీతంగా నగరంలో పనులు చేపడుతున్నామని బీసీ సంక్షేమ, పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శనివారం నగరంలోని 52వ డివిజన్ ముకరాంపురలో సీఎం హామీ నిధులతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు మేయర్ వై.సునీల్‌రావుతో కలిసి శంకుస్థాపన చేశారు. మంత్రి మాట్లాడుతూ నగరంలోని అన్ని డివిజన్‌లను సమాంతరంగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదిస్తే, నగరాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. స్థానిక కార్పొరేటర్ అఖిల్ ఫిరోజ్, నగరపాలకసంస్థ కో ఆప్షన్ సభ్యుడు అమ్జద్ అలీ, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమి తదితరులు పాల్గొన్నారు.

జ్ఞాన సముపార్జనకు అంబేడ్కర్ భవనం వేదిక కావాలి

కొత్తపల్లి(కరీంనగర్): కేసీఆర్ పాలనలోనే దళితుల జీవితాల్లో వెలుగులు నిండాయని మంత్రి కమలాకర్ అన్నారు. కొత్తపల్లి మండలం చింతకుంటలో రూ.8 కోట్ల వ్యయంతో నిర్మించిన అంబేడ్కర్ భవన్‌ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అత్యాధునిక హంగులతో నిర్మించిన అంబేద్కర్ భవనం గొప్పక్షేత్రంగా మారి దళితుల అభ్యున్నతికి దోహదపడాలన్నారు. దళితులకు ఒక వేదిక ఉండాలనే ఉద్దేశంతో రాజసం ఉట్టిపడేలా అంబేద్కర్ భవనాన్ని నిర్మించామని, ఈ భవనం జ్ఞాన సముపార్జనకు కేంద్రం కావాలని పిలుపునిచ్చారు. నిర్మాణంలో ఉన్న మైనారిటీ భవనాన్ని పరిశీలించిన మంత్రి త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. క్రిస్టియన్ భవనానికి అర ఎకరం కేటాయించినట్లు తెలిపారు. మేయర్ సునీల్‌రావు, ఆర్అండ్‌బీ ఎస్ఈ చందర్‌సింగ్, డీఈ రవీందర్, ఏఈ లక్ష్మణ్‌నావు, ఎంపీపీ పిల్లి శ్రీలత, జెడ్పీటీసీ పిట్టల కరుణ, కార్పొరేటర్ వంగపల్లి రాజేందర్‌రావు, కోఆప్షన్ సభ్యులు అమ్జద్ అలీ, సాబీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ



మాట్లాడుతున్న కలెక్టర్ బి.గోపి

- టీం వర్క్ సమన్వయంతోనే సక్సెస్
- కలెక్టర్ బి.గోపి

కరీంనగర్ అర్బన్: రానున్న సాధారణ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ బి.గోపి ఆదేశించారు. ఉద్యోగులు, అధికారులకు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీపీతో కలిసి ఆర్వో, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎంసీసీ, సీ విజిల్, ఎంసీఎంసీ విధుల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఎన్నికల సమయంలో ప్రచారాలు, పెయిడ్ న్యూస్, ఖర్చులపై వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాల్సి ఉంటుందని తెలిపారు. సందేహాలను ఆర్వో బుక్‌ను చదివి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. సీపీ సుబ్బారాయుడు మాట్లాడుతూ.. జిల్లాలో 5 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షించాల్సి ఉంటుందని, పోలీస్‌శాఖతో పాటు ఇతర శాఖల అధికారులు కూడా సమన్వయం కావాలన్నారు. ఎక్కడ అక్రమంగా మద్యం , నగదు తరలించకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో డ్రగ్స్, గంజాయిని సమూలంగా నివారించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, డీఎఫ్‌వో బాలమణి, డీపీవో వీరబుచ్చయ్య, సీపీవో కొమరయ్య, ఇన్‌చార్జి డీఆర్వో పవన్ కుమార్, ఆర్డీవో కుందారపు మహేశ్వర్, ఏసీపీలు ప్రతాప్, కరుణాకర్‌రావు పాల్గొన్నారు.

రాఖీ చాలెంజ్‌లో కరీంనగర్ ఆర్టీసీకి మూడోస్థానం



ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చేతులమీదుగా రివార్డు అందుకుంటున్న అధికారులు

విద్యానగర్(కరీంనగర్): ఆర్టీసీ నిర్వహించిన రాఖీ పౌర్ణమి చాలెంజ్–2023లో కరీంనగర్ రీజియన్ రాష్ట్రస్థాయిలో మూడోస్థానంలో నిలిచింది. మొదటి స్థానంలో వరంగల్,ద్వితీయ స్థానంలో నల్గొండ రీజియన్ నిలిచాయి. శనివారం హైదరాబాద్ ఆర్టీసీ కళాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ ఎండీ సజ్జనార్ చేతుల మీదుగా కరీంనగర్ బృందం తరఫున జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.వినోద్ కుమార్, రీజినల్ మేనేజర్ ఎన్.సుచరిత రూ.50వేల నగదు పురస్కారం అందుకున్నారు.

డ్రోన్ షో నేటికి వాయిదా

కరీంనగర్‌కల్చరల్: కరీంనగర్ కేబుల్ బ్రిడ్జి తీరంలో డ్రోన్ షో ప్రదర్శనలో భాగంగా శనివారం హైదరాబాద్ నుంచి వచ్చిన కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. జానపద పాటలకు నగరవాసులు నృత్యాలు చేశారు. తీగల వంతెన ప్రాంతం జనసందోహంగా మారింది. కొన్ని సాంకేతిక కారణాల వల్ల డ్రోన్ షోను ఆదివారానికి వాయిదా వేశారు.



రాజన్న ఆదాయం రూ.1.68 కోట్లు

వేములవాడ:రాజన్నకు హుండీల ద్వారా రూ.1.68 కోట్ల ఆదాయం వచ్చింది. నగదుతోపాటు 242 గ్రాముల బంగారం, 13 కిలోల వెండి సమకూరినట్లు ఆలయ ఈవో కృష్ణప్రసాద్, ఏఈవో ప్రతాప నవీన్ తెలిపారు. కట్టుదిట్టమైన భద్రత, సీసీ కెమెరాల నిఘా మధ్య శనివారం గుడిలోని ఓపెన్‌స్లాబ్‌లో హుండీ లెక్కింపు చేపట్టారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

కొత్తపల్లి: గ్రామీణ ప్రాంతాల ప్రజలు చట్టాలపై అవగాహన కలిగిఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్ తెలిపారు. కొత్తపల్లి మండలం మల్కాపూర్‌లో శనివారం నిర్వహించిన ఉచిత న్యాయ సేవా శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరై ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జస్టిస్ కుమారయ్యలా కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.జలజ అధ్యక్షత వహించగా సర్పంచ్ గొట్టె జ్యోతి, ఎంపీటీసీ పండగ గంగమ్మ, కళాశాల డైరెక్టర్ జి.కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

వాగేశ్వరిలో బాడీబిల్డింగ్ పోటీలు



విజేతకు ప్రశంసాపత్రం అందిస్తున్న శ్రీనివాసరెడ్డి

తిమ్మాపూర్: మండలకేంద్రంలోని వాగేశ్వరి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం బాడీ బిల్డింగ్, బెస్ట్ ఫిజిక్ పోటీలు నిర్వహించారు. సీపీ ఎల్.సుబ్బారాయుడు, కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ జి.శ్రీనివాస్‌రెడ్డి పోటీలను ప్రారంభించారు. సీపీ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన స్థానిక విద్యార్థులకు కూడా పోటీలపై అవగాహన కలుగుతుందని యాజమాన్యాన్ని అభినందించారు. కళాశాల జాయింట్ సెక్రటరీ డాక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు వి.వినోద్, సీహెచ్.ప్రకాశ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పోగ్రామ్ చైర్మన్ డాక్టర్ గులాబ్ సింగ్ చౌహాన్, కరీంనగర్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ సెక్రటరీ, కళాశాల పీడీ ఎస్.దామోదర్ పాల్గొన్నారు.

ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనాలు ఇవ్వాలి



మాట్లాడుతున్న గీట్ల ముకుందరెడ్డి

కరీంనగర్‌కల్చరల్: ఆశ కార్యకర్తలకు ఫిక్స్‌డ్ వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి డిమాండ్ చేశారు. ఆశ కార్యకర్తల సమ్మె 13వ రోజు కొనసాగగా.. ముకుందరెడ్డి సంఘీభావం ప్రకటించారు. కేటీఆర్ షాద్‌నగర్, హనుమకొండ సభలో ఆశ కార్యకర్తలకు దేశంలో అందరి కన్నా ఎక్కువగా జీతాలు ఇచ్చేది తామే అని అబద్దాలు ఆడుతున్నారని అన్నారు. పోలీసులు రాజకీయ పార్టీ నాయకులుగా వ్యవహరించకుండా ప్రభుత్వ అధికారులుగా పనిచేయాలన్నారు. ఎర్రజెండాతోనే అంగన్‌వాడీ కార్యకర్తలు విజయం సాధించారని, ఆశ కార్యకర్తలు కూడా అదే ఎర్రజెండా కింద విజయం సాధించే వరకు సమ్మె జరుగుతుందని అన్నారు. తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెళ్ల శ్రీలత, జిల్లా అధ్యక్షులు శారద, పద్మ, శోభ, విజయ లక్ష్మి, రాజమణి, లలిత, శైలజ, రజియా, లక్ష్మి, శంకరమ్మ, పరిమిత, స్వరూప, లక్ష్మి, సదాలక్ష్మి, సరోజన, సుహాసిని, లత పాల్గొన్నారు.

మ్యాన్‌హోల్‌లో పడి వృద్ధురాలికి గాయాలు

చొప్పదండి: చొప్పదండిలో మురుగునీటి కాలువ నిర్మాణం చేసిన కంట్రాక్టర్ మ్యాన్ హోల్‌ను అలాగే వదిలి వేయడంతో ఓ వృద్ధురాలు శనివారం అందులో పడి తీవ్ర గాయాలపాలైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. చొప్పదండి పట్టణ కేంద్రంలోని హైవే మీద స్థానిక యూనియన్ బ్యాంక్ వద్ద ఉన్న మ్యాన్ హోల్‌లో పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం బంజేరుపల్లి గ్రామానికి చెందిన భ్యాక కనకమ్మ(70)పడిపోయింది. గమనించిన స్థానిక యువకులు వెంటనే వృద్ధురాలును మ్యాన్ హోల్ నుండి బయటకు తీశారు. గాయాలు కావడంతో వైద్యశాలకు తరలించారు.

ఉన్నత చదువు.. పోలీస్ కొలువు



- బీటెక్, ఎంటెక్, ఎంఎస్సీ, ఎం.ఫార్మసీ చదివి.. కానిస్టేబుళ్లుగా ఎంపిక
- తల్లిదండ్రుల కోరిక
- ప్రభుత్వ ఉద్యోగమంటే మక్కువ
- లక్ష్యాన్ని చేరుకున్న యువత



కరీంనగర్‌క్రైం: వారంతా.. బీటెక్, ఎంటెక్, ఎంఎస్సీ, ఎం.ఫార్మసీ వంటి ఉన్నత చదువులు చదివారు. తల్లిదండ్రుల కోరిక, ప్రభుత్వ ఉద్యోగం.. అందులోనూ పోలీస్ శాఖలో కొలువుపై మక్కువతో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యారు. చివరికి కానిస్టేబుళ్లుగా ఎంపికై, లక్ష్యాన్ని చేరుకున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అలాంటి అభ్యర్థులపై ప్రత్యేక కథనం.

పోలీస్ కావాలనుకున్నా..



మాది మంచిర్యాల. నేను ఎం.ఫార్మసీ చేశాను. చిన్నప్పటి నుంచి పోలీస్ అవ్వాలనుకున్న. అమ్మానాన్న రజిత–ఎల్లయ్య. నాన్న అటెండర్. వారి ప్రోత్సాహంతో ఉద్యోగం కరీంనగర్‌లో శిక్షణ తీసుకున్న. కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యా.
– తోకల అనూష, ఎం.ఫార్మసీ

ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యం



చిన్ననాటి నుంచి ప్రభుత్వ ఉద్యోగం చేయాలని లక్ష్యం ఉండేది. అమ్మనాన్న సత్తమ్మ–నర్సయ్య. నాన్న తాపీమేస్త్రీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఎంబీఏ చేశాను. కరీంనగర్‌లో కోచింగ్ తీసుకొని, సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యా.
– ప్రవళిక, ఎంబీఏ

అమ్మానాన్న కల



మాది అంతర్గాం మండలంలోని మద్దిరాల. నేను పోలీస్ కావాలనేది మా అమ్మానాన్న పద్మ–లింగయ్య కల. ప్రస్తుతం ఎమ్మెస్సీ మ్యాథమేటిక్స్ చదువుతున్న. కరీంనగర్‌లో శిక్షణ పొంది, టీఎస్ఎస్పీ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించా.
– మాటేటి సందీప్, ఎమ్మెస్సీ మ్యాథమేటిక్స్

నాన్న పోలీస్ అవ్వాలనేవారు



మాది కొత్తపల్లి మండలంలోని కమాన్‌పూర్. నాన్న తిరుపతి కానిస్టేబుల్‌గా పనిచేస్తూ 20 13లో గుండె పోటుతో చనిపోయా రు. నాకు ఒక అక్క, చెల్లి ఉన్నారు. మాలో ఒకరు పోలీస్ అవ్వాలని నాన్న అనేవారు. నేను ఎ మ్మెస్సీ కెమిస్ట్రీ పూర్తి చేసి, ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపిక య్యా.
– కట్ట సాయిచైతన్య, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ

ఆనందంగా ఉంది



రుద్రంగి: మాది రుద్రంగి. అమ్మానాన్న నన్ను ప్రభుత్వ ఉద్యోగిగా చూడాలని కలలుగన్నారు. వాటిని నిజం చేస్తూ నేను ఫైర్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాను. వారి కోరిక తీర్చినందుకు చాలా ఆనందంగా ఉంది.
తోకల శశిధర్, బీటెక్

పోలీస్ కావాలన్నదే కోరిక



కోరుట్ల రూరల్: మాది పైడిమడుగు. బీటెక్ కంప్యూటర్ సైన్స్ పూర్తి చేశాను. ఏదో ఒకరోజు పోలీస్ కావాలన్నదే నా కోరిక. హైదరాబాద్‌లో కోచింగ్ తీసుకొని, మొదటి ప్రయత్నంలోనే ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించా.
– దొమ్మటి మణిదీప్, బీటెక్

పోలీస్ డ్రెస్ అంటే ఇష్టం



కోరుట్ల రూరల్: మాది పైడిమడుగు. నాకు చిన్నప్పటి నుంచి పోలీస్ డ్రెస్ అంటే ఇష్టం. బాసర ట్రిపుల్ ఐటీలో బీటెక్ పూర్తి చేశా. హైదరాబాద్‌లో పోలీస్ కోచింగ్ తీసుకొని, మొదటి ప్రయత్నంలోనే ఏఆర్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించా.
– అరిసె రోహిత్,

ఇది నాలుగో కొలువు



నేను ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ ఓయూలో పూర్తి చేశాను. ప్రస్తుతం సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యా. ఇది నాకు నాలుగో ప్రభుత్వ కొలువు. మొదట ఎస్పీఎఫ్ కానిస్టేబుల్‌గా, తర్వాత జైల్ వార్డెన్‌గా, పంచాయతీ సెక్రటరీ ఉద్యోగాలు వచ్చాయి. కానీ వెళ్ళలేదు.అమ్మనా న్న, భార్య ప్రోత్సాహంతోనే సాధించగలిగా ను.
– కృష్ణంరాజు, ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ

నాన్న స్ఫూర్తితోనే..



రామడుగు: నేను బీటెక్ ఫైనలియర్ చదువుతున్నాను. మా నాన్న హెడ్ కానిస్టేబుల్. ఆయన స్ఫూర్తితోనే నేను ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించా. చాలా సంతోషంగా ఉంది.
దూలుముట్టి సాహిత్‌రెడ్డి, బీటెక్

అమ్మా, తమ్ముడు చదివించారు



సైదాపూర్: నాన్న చిన్నతనంలోనే చనిపోయాడు. అమ్మ బట్టలు కుడుతూ, తమ్ముడు కూలీ పనులు చేస్తూ నన్ను ఎం.టెక్ చదివించారు. ప్రైవేటు ఉద్యోగం చేస్తూ.. రెండుసార్లు మెయిన్స్‌లో ఫెయిలయ్యాను. పేదరికం కారణంగా కోచింగ్ తీసుకోకుండానే మూడో ప్రయత్నంలో సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యా.
నాంపల్లి శివకుమార్, ఎం.టెక్

జైల్ వార్డెన్‌గా ఎంపికయ్యా



మల్యాల: మాది తాటిపల్లి అనుబంధ గ్రామం కొంపల్లి. అమ్మానాన్నా కమల–గంగారాం. నేను ఎంఏ ఎకనామిక్స్ పూర్తి చేశాను. గ్రూప్స్‌కి సన్నద్ధమై, కానిస్టేబుల్ పరీక్ష రాసి, జైల్ వార్డెన్ ఉద్యోగానికి ఎంపికయ్యా.
కల్లెం మహేందర్, ఎంఏ ఎకనామిక్స్

వ్యవసాయ పనులకు వెళ్తూ..



ఎల్లారెడ్డిపేట: మాది అక్కపల్లి గ్రామం. అమ్మానాన్న రాజవ్వ–కొమురయ్య. నేను వ్యవసాయ పనులకు వెళ్తూ బీటెక్ వరకు చదివా. అమ్మానాన్న కష్టం చూసి, ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనుకున్న.సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యా.
– మమత, బీటెక్

ప్రైవేటు ఇంజనీర్‌గా చేస్తూ..



రుద్రంగి: మాది రుద్రంగి. నేను బీటెక్ చదివాను. ప్రైవేటు ఇంజనీర్‌గా పనిచేస్తూనే పోలీస్ ఉద్యోగం అంటే ఇష్టంతో ఎస్సై పోస్టుకు దరఖాస్తు చేశాను. రెండు మార్కుల తేడాతో ఆ ఉద్యోగం కోల్పోయాను. ప్రస్తుతం ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యా.
– బాసని సూర్యప్రకాశ్, బీటెక్

నాన్న కోరిక..



బోయినపల్లి(చొప్పదండి): మాది తడగొండ గ్రామం. నేను బీటెక్ చదివాను. నాన్న తిరుపతిరెడ్డికి నేను ఎస్సై కావాలని కోరిక. ఇటీవల ఎస్సై పరీక్షా ఫలితాల్లో కొద్దిలో జాబ్ మిస్సయ్యాను. ఎక్సైజ్ కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చింది.
– గోగూరి సాయికృష్ణారెడ్డి, బీటెక్

ప్రభుత్వ ఉద్యోగం చేయాలని..



చందుర్తి(వేములవాడ): మాది మల్యాల గ్రామం. నేను ఎంబీఏ పూర్తి చేశాను. నాన్న నర్సయ్య వ్యవసాయం, అమ్మ లక్ష్మి బీడీలు చేస్తున్నారు. రెండేళ్లుగా ఓ ప్రైవేట్ కంపెనీలో మార్కెటింగ్ ఉ ద్యోగం చేస్తూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతు న్న. ప్రస్తుతం కానిస్టేబుల్ ఉద్యోగం సాధించా.
– మేరుగు ఉదయ్, ఎంబీఏ

అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగం వదిలి..



ఎల్లారెడ్డిపేట: మాది ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం. అమ్మానాన్న వరలక్ష్మి–కుబేరస్వామి. నేను ఎంటెక్ పూర్తి చేశాను. హైదరాబాద్‌లోని ఓ ప్రై వేటు ఇంజినీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేస్తున్న. నాన్న ప్రభుత్వ టీచర్. నేను ఉద్యోగం వదిలేసి, ఇంటి వద్దే చదివి, సివిల్ కా నిస్టేబు ల్ ఉద్యోగం సాధించా. సాయి రామకృష్ణ, ఎం.టెక్

మొదటి ప్రయత్నంలోనే..



వేములవాడరూరల్: మాది చెక్కపల్లి. నేను ఎమ్మెస్సీ స్టాటిస్టిక్స్ చదివాను. ప్రభుత్వ, బ్యాంకు ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతుండగా కానిస్టేబుల్ నోటిఫికేషన్ వచ్చింది. దీంతో సన్నద్ధమై, మొదటి ప్రయత్నంలోనే సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యా.
మెతుకు మమత, ఎమ్మెస్సీ స్టాటిస్టిక్స్

అన్నయ్య స్ఫూర్తితో..



కోల్‌సిటీ: నాన్న ధర్మారావు రైతు. అమ్మ లక్ష్మి గృహిణి. అన్నయ్య సివిల్ కానిస్టేబుల్. అన్నయ్య స్ఫూర్తితో పోలీస్ కొలువు సాధించాలనేది లక్ష్యం. తొలిప్రయత్నం విఫలమైంది. మరింత పట్టుదలతో రెండోసారి సివిల్ కానిస్టేబుల్ కొలువు సాధించిన.
– కొమ్మరినేని ధర్మేందర్‌రావు, బీకాం కంప్యూటర్స్, ముస్త్యాల

ఎస్సై కొలువు లక్ష్యం



కోల్‌సిటీ: నాన్న మల్లయ్య మేస్త్రీ, అమ్మ లక్ష్మి గృహిణి. గోదావరిఖనిలో మూడు నెలల శిక్షణ తీసుకున్న. ఎస్సై జాబ్ కోసం పరీక్ష రాస్తే రాలేదు. సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన. చాలా సంతోషంగా ఉంది. ఎలాగైనా ఎస్సై కొలువ సాధిస్తా..
– తడకపెల్లి అనిల్‌కుమార్, బీటెక్(మెకానికల్), తెలుకుంట, జూలపల్లి

సివిల్స్ సాధిస్తా



కోల్‌సిటీ: నాన్న శ్రీనివాస్ సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుడు. అమ్మ మమత. సివిల్స్‌లో జాబ్ కొట్టాలని నా ఆశ. చాలా ప్రిపేర్ అయ్యా. కానీ గ్రూప్–1 వాయిదా పడింది. ఇప్పుడు ఓపెన్ కేటగిరీలో ఫైర్ విభాగంలో ఉద్యోగం వచ్చింది. ఈ కొలువు చేస్తూనే సివిల్స్‌కు ప్రిపేరవుత.
– గుంటుకు వివేక్, బీటెక్ (మెకానికల్), గోదావరిఖని

అనుకోకుండా వచ్చింది



కోల్‌సిటీ: నాన్న నారాయణ, అమ్మ లక్ష్మి. చిన్నవ్యాపారం చేస్తడు. గోదావరిఖనిలో పోలీసు ఉద్యోగం శిక్షణ తీసుకున్న. కానీ, అనుకోకుండా ఐటీ, కమ్యూనికేషన్ సెల్‌లో కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చింది. హ్యాపీగా ఉంది.
– ఈర్ల సాయికిరణ్, బీటెక్(ఎలక్ట్రానిక్స్), మల్యాలపల్లి

ఇసుకలారీని ఢీకొట్టిన ట్రాలీ ఆటో







బోల్తా పడిన ఆటో.. గాయపడిన క్షతగాత్రులు

కరీంనగర్‌రూరల్: దుర్శేడ్ సబ్‌స్టేషన్ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పదిమంది మహారాష్ట్ర కూలీలు గాయపడ్డారు. ఇద్దరికి తీవ్రగాయాలు కావడంతో వైద్యచికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. మిగితా కూలీలు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బ్లూకోల్ట్స్ పోలీసులు, స్థానికుల వివరాల మేరకు.. మంచిర్యాల జిల్లా చెన్నూరులో శనివారం నిర్వహించిన వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు బహిరంగసభలో ఫ్లెక్సీలు, బ్యానర్లను హైదరాబాద్‌నుంచి వచ్చిన మహారాష్ట్ర కూలీలు కట్టారు. తిరిగి హైదరాబాద్‌కు ట్రాలీఆటోలో వెళ్తున్న క్రమంలో మధ్యాహ్నం 2.30గంటల సమయంలో రాజీవ్‌రహదారిలో దుర్శేడ్‌సబ్‌స్టేషన్ సమీపంలో రోడ్డుపై నిలిచిన ఇసుక లారీని ట్రాలీఆటో పక్కనుంచి ఢీకొట్టుకుంటూ పోతు పక్కనే ఉన్న ప్రహరీని ఢీకొని బోల్తాపడింది. ఈ ప్రమాదంలో పదిమంది కూలీలు గాయాపడ్డారు. వెంటనే బ్లూకోల్ట్స్ పోలీసులు గాయపడిన కూలీలను అంబులెన్స్‌లో జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరు కూలీల పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యచికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. అయితే ప్రమాదంపై పోలీస్‌స్టేషన్‌లో ఎవరు ఫిర్యాదు చేయలేదని, భాషా సమస్యతో గాయపడిన కూలీల వివరాలు పూర్తిగా తెలియలేదని రూరల్‌పోలీసులు తెలిపారు.

రెనేలో ఉచిత మోకీలు మార్పిడి శస్త్ర చికిత్సలు

కరీంనగర్‌టౌన్: రెనే హాస్పిటల్, శ్రీలక్ష్మీ మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం 10 మందికి ఉచిత మోకాలు కీలు మార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లు ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ బంగారి స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసిన 10 మందికి శస్త్ర చికిత్సలు చేస్తామన్నారు. ఒక్కొక్కరికి రూ.1.5 లక్షల విలువగల ఈ శస్త్ర చికిత్సని మందులతో సహా పూర్తి ఉచితంగా చేస్తామని వెల్లడించారు.



లక్కీ డ్రా ఓపెన్ చేస్తున్న శ్యాంప్రసాద్‌లాల్

పోస్టల్ ఏజెంట్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

విద్యానగర్(కరీంనగర్): భారతీయ తపాలాశాఖ కరీంనగర్ డివిజన్ పరిధిలో కమీషన్ ద్వారా పోస్టల్ జీవితబీమా, రూరల్ పోస్టల్ జీవితబీమా పాలసీలు సేకరించేందుకు ఏజెంట్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కరీంనగర్ డివిజన్ తపాలాశాఖ సూపరింటెండెంట్ కె.శివాజీ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులై, 18–50 ఏళ్ల మధ్య ఉన్న కరీంనగర్ డివిజన్ పరిధిలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తి కలిగిన వారు దరఖాస్తులు ఈనెల 25లోపు కరీంనగర్ డివిజన్ ఆఫీస్‌లో అందించాలని సూచించారు. ఏజెంట్లుగా నియామకం అయిన వారు సెక్యూరిటీ డిపాజిట్ కింద రూ.5వేలు చెల్లించాల్సి ఉంటుందని, వివరాలకు పీఎల్‌ఐ డెవలప్‌మెంట్ ఆఫీసర్ వంగల దిలీప్ 9490783275ను సంప్రదించాలని సూచించారు.

నేడు ఎలగందుల ఖిల్లాలో శ్రమదానం

కొత్తపల్లి(కరీంనగర్):ఎలగందుల ఖిల్లాలో ఆదివారం ఉదయం 7గంటల నుంచి శ్రమదానం చేపట్టనున్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం జిల్లాశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ శ్రమదానంలో కలెక్టర్ బి.గోపి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో పాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి అధికారులు, సిబ్బంది, ఈజీఎస్ ఉద్యోగులు పాల్గొననున్నారు.

క్లుప్తంగా

అంబేడ్కర్ సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ



కరీంనగర్‌రూరల్: కరీంనగర్ మండలం మొగ్దుంపూర్‌లో సీడీపీ నిధులు రూ.10లక్షలతో నిర్మించనున్న అంబేడ్కర్ సంఘం నూతన భవన నిర్మాణానికి శనివారం సర్పంచ్ జక్కం నర్సయ్య భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కూకట్ల తిరుపతి, ఎంపీటీసీ డి.పుష్ప అంజిరెడ్డి, వార్డు సభ్యులు రజిత, మహేశ్వరీ, క్రాంతికుమార్, అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు వద్లూరి అశోక్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, తిరుపతి, సంజయ్, పరమేశ్వర్, మునీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర శస్త్ర చికిత్స

కరీంనగర్‌రూరల్: లయన్స్ క్లబ్ ఆఫ్ బొమ్మకల్ ఆధ్వర్యంలో కాట్నపల్లికి చెందిన వృద్ధురాలు బుచ్చమ్మకు శనివారం రేకుర్తి కంటి ఆస్పత్రిలో ఉచితంగా నేత్ర శస్త్ర చికిత్స చేయించారు. ఇప్పటి వరకు 75మందికి ఉచితంగా నేత్ర శస్త్ర చికిత్సలు చేయించినట్లు క్లబ్ ప్రతినిధులు చింతల కిషన్, చిదుర సురేశ్‌లు తెలిపారు. అనంతరం రోగికి పండ్లు, బ్రెడ్ అందించారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి, అబ్దుల్ మతీన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



యువకులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

కరీంనగర్‌రూరల్: కరీంనగర్ మండలం మొగ్దుంపూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శనివారం పోలీస్ కానిస్టేబుళ్లుగా ఎంపికైన యువకులు బండి శ్రవణ్, దాడి రాజు, సంజయ్, తంగెల్లపల్లి చందు, బండి శ్రావణ్, తమ్మడబోయిన రమేశ్, గొల్లె అజయ్, పోతర్ల పూజ, తాండ్ర రాజులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కం నర్సయ్య, ఉప సర్పంచ్ కూకట్ల తిరుపతి, ఎంపీటీసీ పుష్ప, పంచాయతీ కార్యదర్శి సల్మాన్, వార్డు సభ్యులు ఎం.శ్రీనివాస్, సీహెచ్.శ్రీనివాస్, ఎం.శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లాస్థాయి యోగాసన స్పోర్ట్స్ చాంపియన్‌షిప్ పోటీలు

కరీంనగర్‌స్పోర్ట్స్: కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లాస్థాయి యోగాసన స్పోర్ట్స్ చాంపియన్‌షిప్ పోటీలను నగరంలోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో నిర్వహించనున్నట్లు జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సర్దార్ రవీందర్ సింగ్, నాగిరెడ్డి సిద్ధారెడ్డిలు తెలిపారు. సబ్ జూనియర్, జూనియర్స్ బాలబాలికలు, సీనియర్స్ విభాగంలో మహిళలకు, పురుషులకు ప్రొఫెషనల్ విభాగంలో, ఆర్టిస్టిక్, రిథమిక్ విభాగంలో కూడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో ఎంపికైన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నామని అన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు 8న ఉ. 9 గంటలకు అంబేడ్కర్ స్టేడియంలో ఆధార్ కార్డుతో రిపోర్టు చేయాలని పేర్కొన్నారు.

ఐదుగురి బైండోవర్

కరీంనగర్‌క్రైం: కరీంనగర్ టూటౌన్ పోలీసులు ఐదుగురు పాత నేరస్తులను బైండోవర్ చేశారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు టూటౌన్ సీఐ రాంచందర్‌రావు తెలిపారు.

త్రీటౌన్‌లో ఇద్దరు..

కరీంనగర్ త్రీటౌన్ పోలీసులు ఇద్దరు పాత నేరస్తులను బైండోవర్ చేశారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

పవర్‌కట్ ప్రాంతాలు

కొత్తపల్లి: విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనులు చేపడుతున్నందున ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు 11కేవీ ఆటోనగర్ ఫీడర్ పరిధిలోని అంబేడ్కర్ స్టేడియం, తిరుమల్‌నగర్, హనుమాన్‌నగర్, గణేశ్‌నగర్, కమాన్, దోబీవాడ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్-2 ఏడీఈ ఎం.సుధీర్ కుమార్ తెలిపారు.

జాడలేని జూనియర్ కళాశాలల క్రీడా పోటీలు

- స్పందించని అధికారులు.. పోటీలపై అస్పష్టత
- పొరుగు జిల్లాలో ప్రారంభమైన పోటీలు.. మన జిల్లాలో ఇంకా ఖాతా తెరువని వైనం



కరీంనగర్‌స్పోర్ట్స్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్జీఎఫ్ఐ) ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి ఏటా ఒలింపిక్స్ లాంటి మెగా పోటీలకు దీటుగా సుమారు 90కి పైగా క్రీడాంశాల్లో జాతీయస్థాయిలో పండుగలా పోటీలు జరుగుతుంటాయి. ఈనేపథ్యంలో కరోనా కారణంగా 2019-20లో చివరిసారిగా ఎస్జీఎఫ్ఐ పోటీలు జరుగగా, మూడేళ్ల తర్వాత ప్రస్తుతం జరుగుతున్నాయి. కాగా పక్క జిల్లాలో ఇప్పటికే కళాశాలల క్రీడా సమాఖ్యకు పోటీలు ప్రారంభం కాగా ఉమ్మడి జిల్లాకు వచ్చేసరికి అధికారుల్లో అలసత్వం చోటుచేసుకోవడం విశేషం.

స్పందించని అధికారులు.. పోటీలపై అస్పష్టత

ఓ పక్క మూడేళ్ల అనంతరం పోటీలు ప్రారంభం కాగా మనకెందుకులే అన్నట్లు వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తున్నారు జిల్లా ఇంటర్ బోర్డు అధికారులు. ఉద్యోగ అవకాశాల్లో 2 శాతం రిజర్వేషన్, ఉన్నత విద్యావకాశాల్లో స్పోర్ట్స్ కోటాతో పాటు ఎన్నో అవకాశాలు కేవలం స్పోర్ట్స్ కోటాతో రానున్నాయి. ఇక ఇంటర్ విద్యార్థులకైతే ఎంసెట్‌లో ఎంతగానో ఉపయోగపడనున్నాయి. ఇవన్నీ మరిచిన జిల్లా అధికారులు పక్క జిల్లాలను చూసైన మారడం లేదు. పోటీలపై స్పష్టత లేకపోవడం, ఎస్జీఎఫ్ కార్యదర్శిని నేటికి కూడా నియమించకపోవడం విశేషం.

ఉమ్మడి జిల్లాకు ఒక్కడే..

కళాశాలల క్రీడా పోటీలు నిర్వహించడానికి జిల్లాకు చెందిన సీనియర్ ఫిజికల్ డైరెక్టర్‌ను ఎస్జీఎఫ్ కార్యదర్శిగా నియమిస్తారు. ఇక్కడున్న దురదృష్టం ఏమిటంటే సుమారు ఆరేళ్లకు పైగా జూనియర్ కళాశాలలో ఒక్కరే పీడీ ఉండడం విశేషం. గతంలో జగిత్యాల జిల్లాలోని ఎస్కేఎన్ఆర్ కళాశాలలో పనిచేసిన మధుజాన్సన్ ప్రస్తుతం కరీంనగర్‌లోని ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో పీడీగా పనిచేస్తున్నారు. ఎస్జీఎఫ్ కార్యదర్శిగా మూడు దఫాలుగా అతనే పోటీలను నిర్వహిస్తుండగా ప్రస్తుతం కూడా తనే నిర్వహించాల్సి వస్తుంది. మధుజాన్సన్‌కు ప్రత్యామ్నాయం లేకపోవడంతో ఒక్కడే కార్యదర్శిగా ఉంటున్నారు.

పోటీలు జరిగేనా..?

కళాశాల క్రీడా సమాఖ్యకు సంబంధించి ఈ ఏడాది పోటీలు జరుగుతాయో లేదోనన్న సందిగ్ధంలో ఉన్నారు విద్యార్థులు. ఇప్పటికే క్రీడా సర్టిఫికెట్లు మూడేళ్లు కోల్పోయామని, ప్రస్తుతం కూడా నిర్వహించకపోతే నాలుగేళ్లు కోల్పోతామని పలువురు విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు.

పాఠశాల క్రీడలు ప్రారంభమైనా..

ఓ పక్క జిల్లాల్లో అండర్- 14, 17 విభాగాల్లో మండలస్థాయి నుంచి ప్రారంభమైన క్రీడా పోటీలు జిల్లాస్థాయి వరకు చేరుకున్నాయి. కొన్ని క్రీడాంశాల్లో రాష్ట్రస్థాయి పోటీలు సైతం జరుగుతున్నాయి. ఇలా పాఠశాలల క్రీడా పోటీలు దూసుకుపోతున్న తరుణంలో సుమారు 60కి పైగా కళాశాలల క్రీడాంశాల్లో జిల్లా జట్టును రాష్ట్రస్థాయి పోటీలకు పంపాలంటే ఎంతటి భారం అవుతుందోనని పలువురు క్రీడా విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలల క్రీడా పోటీల నిర్వాహణకు సుమారు 70 మందికి పైగా పీఈటీలు ఉన్నారు. మరి కళాశాలల క్రీడా పోటీల నిర్వాహణకు ప్రస్తుతానికి ఒక్కరే ఉండడం కొసమెరుపు.

కళాశాల క్రీడా సమాఖ్య షెడ్యూల్ విడుదల.. జిల్లా జట్టుపై సందిగ్ధం



కళాశాలల క్రీడా సమాఖ్యకు సంబంధించిన షెడ్యూల్ ఇటీవల విడుదల కాగా జిల్లాకు వచ్చే సరికి ఇంకా ఎస్జీఎఫ్ కార్యదర్శి ఎవరో.. పోటీలను నిర్వహించేది ఎవరో.. జిల్లా జట్టు ఎంపిక చేసేది ఎవరోనన్న సందిగ్ధంలో క్రీడా విశ్లేషకులు, క్రీడాకారులు ఉన్నారు. కాగా అండర్ 19వ రాష్ట్రస్థాయి పోటీల్లో భాగంగా పలు క్రీడల్లో ఈనెల 13 నుంచి 15 వరకు మహబూబాబాద్‌లో రగ్బీ, 14 నుంచి 16 వరకు సంగారెడ్డిలో ఫుట్‌బాల్, ఈనెల 17 నుంచి 19 వరకు సంగారెడ్డిలో కబడ్డీ పోటీలు జరుగనున్నాయి. ఈనేపథ్యంలో ఈనెల 13 నుంచి అన్ని రకాల విద్యాసంస్థలకు సెలవులు ఉండగా పై క్రీడాంశాల్లో రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టు ఎంపిక జరుగుతుందా..లేదా అన్న సందేహంలో ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎస్జీఎఫ్ కళాశాలల క్రీడా సమాఖ్య కార్యదర్శిని నియమించి క్రీడాపోటీల నిర్వహణ చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని క్రీడా రంగ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

చిత్ర కథ: బ్రేక్‌ఫాస్ట్‌కు 'తాళం'!



రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం బడి పిల్లలకు సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం ప్రారంభించారు. రెండో రోజు శనివారం కరీంనగర్‌లోని సుభాష్‌నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు టిఫిన్స్ పెడతారని ఉదయం ఎనిమిది గంటలకే వచ్చారు. కానీ.. వంట గదికి తాళం వేసి ఉండడంతో నిరాశకు గురయ్యారు. కొందరు ఇంటికి వెళ్లి తినివచ్చారు. మరి కొందరు పాఠశాల సమయం కావడంతో స్కూల్‌లోనే ఉండిపోయారు. - సాక్షి ఫొటోగ్రాఫర్, కరీంనగర్

ఘనంగా బొడ్డెమ్మ సంబురాలు



బొడ్డెమ్మ సంబురాల్లో అధ్యాపకులు, విద్యార్థులు

కరీంనగర్ సిటీ: కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల తెలుగువిభాగం ఆధ్వర్యంలో శనివారం బొడ్డెమ్మ వేడుకలు సంప్రదాయబద్ధంగా జరిగాయి. విద్యార్థులు బొడ్డెమ్మను తయారుచేసి అలంకరించి ఆడి పాడారు. ముఖ్య అతిథి హాజరైన ప్రిన్సిపాల్ టి.శ్రీలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో బొడ్డెమ్మ ఒక అపురూపమైన పండుగ అని, యుక్తవయస్సు ఆడపిల్లలు ఈ పండుగ పరమార్థం గ్రహించాలని సూచించారు. తెలుగుశాఖ అధ్యక్షుడు కార్యక్రమ నిర్వాహణకర్త మట్టా సంపత్‌కుమార్‌రెడ్డి బొడ్డెమ్మ ప్రాకతికతత్వాన్ని విద్యార్థులకు వివరించారు. ప్రతీ అమ్మాయి విధిగా నేర్చుకోదగిన సంగతులెన్నో బొడ్డెమ్మ పాటలలో దాగి ఉన్నాయని, అందరం వాటిని గమనించి కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు కంజర్ల శ్రీలత, మల్లోజుల లక్ష్మణరావు, పరిమళ, భారతలక్ష్మి, శారద, డిగ్రీ, పీజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం



మోదీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కరీంనగర్‌టౌన్: బీజేపీ అధికార ట్విట్టర్ ఖాతాలో రాహుల్‌గాంధీ ఫొటోను రావణాసురుడిగా మార్ఫింగ్ చేసి పెట్టడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నగర శాఖ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరాచౌక్ వద్ద ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబసభ్యుడిగా, రెండు పర్యాయాలు ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా సున్నితంగా తిరస్కరించారని అన్నారు. భారత్ జోడో యాత్ర ద్వారా ప్రజలను ఏకం చేసి ప్రజాసమస్యలు తెలుసుకున్న గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అని తెలిపారు. రాహుల్ గాంధీకి క్షమాపణ చెప్పకపోతే మోదీని ప్రజలపై భారం మోస్తున్న రాక్షసుడిగా చిత్రీకరించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యుల అంజన్‌కుమార్, కొత్త జైపాల్‌రెడ్డి, రేగులపాటి రమ్యారావు, శ్రవణ్ నాయక్, కొరివి అరుణ్‌కుమార్, సయ్యద్ అఖిల్, గడ్డం విలాస్‌రెడ్డి, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

మైనార్టీ వర్గానికి స్థలం కేటాయింపుపై ఆందోళన



రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు

కొత్తపల్లి: కొత్తపల్లి పట్టణ పరిధిలోని విత్తన పరిశోధన కేంద్రానికి చెందిన 8 ఎకరాల స్థలాన్ని మైనారిటీ వర్గానికి కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ శనివారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు కెంచె శేఖర్ ఆధ్వర్యంలో కరీంనగర్-జగిత్యాల ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు. కొత్తపల్లి శివారులో రహదారిపై చేపట్టిన రాస్తారోకోతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడి ట్రాఫిక్ స్తంభించింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కొత్తపల్లిలోని పురాతన శివాలయం ప్రస్తుత చీకటిగుడిగా పిలవబడే శివాలయం నిర్మాణానికి ఇదే విత్తన పరిశోధన కేంద్రంలో ఐదు ఎకరాలు, వడ్ల కొనుగోలు కేంద్రానికి 10 ఎకరాలు కేటాయించాలని గతంలో ప్రభుత్వాన్ని కోరినప్పటికీ పట్టించుకోకుండా ఒక వర్గానికి కొమ్ముకాస్తూ 8 ఎకరాల స్థలం కేటాయించడం దుర్మార్గమని అన్నారు. పట్టణానికి చెందిన దళితులకు పదేళ్లుగా పట్టాలిస్తామని మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. రాస్తారోకోలో బీజేపీ మండల అధ్యక్షుడు కె.రతన్‌కుమార్, నార్త్ జోన్ అధ్యక్షుడు పాదం శివరాజ్, నాయకులు సంతోష్ కుమార్, హరీశ్, హరిప్రసాద్, శ్రీనివాస్, అంజన్, రవిప్రసాద్, రాములు, ప్రదీప్, మునీందర్ రెడ్డి, సంతోష్, హరిబాబు, శ్యామ్, ప్రశాంత్, మల్లికార్జున్, శశిన్, వెంకటేష్, ఆనంద్, లక్ష్మణ్, ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై ప్రచారం



ప్రచారం చేస్తున్న కొత్త జయపాల్‌రెడ్డి

కరీంనగర్‌టౌన్: కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్ నాయకుడు కొత్త జయపాల్ రెడ్డి కరీంనగర్ అసెంబ్లీ నియోజక వర్గంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. శనివారం కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ, వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజీ ఆవరణలో వాకర్స్‌ను కలుసుకుని మద్దతు కోరారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీమ్‌లను వివరించారు. క్రీడాకారులతో వాలీబాల్ ఆడి ఉత్సాహ పర్చారు. మహిళలు, విద్యార్థినులను కలుసుకుంటూ కరపత్రాలు అందజేశారు. గేట్ ఎదుట సెక్యూరిటీ గార్డుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మల్కాపూర్ రోడ్ వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజీ గ్రౌండ్‌లో వాకర్స్‌ను కలుసుకున్నారు. వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులను కలుసుకోగా తమ మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం కూరగాయల వ్యాపారులు, టీ స్టాల్ యజమాని బాగోగులు అడిగి బుల్లెట్ రైడ్ చేస్తూ ప్రచారం నిర్వహించారు.

ఆడబిడ్డకు పండుగ కానుకగా చీరలు



చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ,ఎంపీడీవో



చీరలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ ఆకుల పద్మ

కరీంనగర్‌రూరల్: ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ కానుకగా సీఎం కేసీఆర్ చీరలు అందిస్తున్నారని ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య అన్నారు. శనివారం కరీంనగర్ మండలం చామనపల్లి, దుబ్బపల్లి, చెర్లభూత్కూర్ గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎంపీపీ మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, ఎంపీవో జగన్మోహన్‌రెడ్డి, ఆర్ఐ రజనీకాంత్‌రెడ్డి, సర్పంచులు బోగొండ లక్ష్మి, సిరిగిరి దుర్గా, దబ్బెట రమణారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు బుర్ర తిరుపతిగౌడ్, ఉప సర్పంచ్ శేఖర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రంగారెడ్డి, ఐలయ్య, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఫకీర్‌పేట, బహదూర్‌ఖాన్‌పేట గ్రామాల్లో సర్పంచులు కటకం నందయ్య, తప్పెట్ల భూమయ్యల ఆధ్వర్యంలో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.

7వ డివిజన్‌లో..

కరీంనగర్‌కార్పొరేషన్: నగరంలోని 7వ డివిజన్ హౌసింగ్‌బోర్డు కాలనీలో మహిళలకు కార్పొరేటర్ ఆకుల పద్మ ప్రకాశ్ బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌పీలు, మున్సిపల్ సిబ్బంది, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

నేడు 'హోమ్ మేకర్' కవితా సంపుటి ఆవిష్కరణ

కరీంనగర్‌కల్చరల్: ప్రముఖ కవయిత్రి నాంపల్లి సుజాత రచించిన హోమ్ మేకర్ కవితా సంపుటిని ఆదివారం నగరంలోని ఫిల్మ్‌భవన్‌లో ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక జాతీయ అధ్యక్షురాలు అనిశెట్టి రజిత ఆవిష్కరిస్తున్నట్లు తెలంగాణ రచయితల వేదిక అధ్యక్ష, కార్యదర్శులు కందుకూరి అంజయ్య, సీవీ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్‌ప్రసాద్‌లాల్, ఆత్మీయ అతిథులుగా రిటైర్డ్ తెలుగు డిగ్రీ కళాశాల లెక్చరర్, కవి, రచయిత కొమర్రాజు రాజ్యలక్ష్మి, ప్రముఖ కవి గాజోజు నాగభూషణం, తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూర్ల వెంకటేశ్వర్లు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

డీఎస్సీ ఎస్జీటీ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

విద్యానగర్(కరీంనగర్): బీసీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ యాప్ ద్వారా డీఎస్సీ ఎస్జీటీ టీచర్ ఉద్యోగ అభ్యర్థుల కోసం ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎం.రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని డీఎస్సీ టీచర్ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ అభ్యర్థులు ఈ ఉచిత ఆన్‌లైన్ శిక్షణకు ఈనెల 12లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. శిక్షణలో 100 మందికి అవకాశం ఉందని, ఆసక్తిగల అభ్యర్థులు కులధ్రువీకరణ, ఆదాయం, ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికేట్స్, డీఎస్సీ దరఖాస్తు చేసిన పత్రాలు, నాలుగు పాస్‌ఫోర్ట్ సైజు ఫొటోలతో కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ కార్యాయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు 0878-2268686ను సంప్రదించాలన్నారు.

ఉచిత నేత్ర వైద్యశిబిరం



విద్యార్థులకు కంటి పరీక్షలు చేస్తున్న ఆప్తాలమిస్టు

కొత్తపల్లి: కొత్తపల్లిలోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషన్ స్కూల్ విద్యార్థులకు శనివారం లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. విద్యార్థులకు రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్యుడు విజయ్ దేశ్‌ముఖ్ పర్యవేక్షణలో ఆప్తాలమిస్ట్ కంటి పరీక్షలు చేశారు. సెయింట్ జార్జ్ స్కూల్ చైర్మన్ పి.పాతిమారెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు లక్ష్మయ్య, పవన్‌సుతరాజు, శంకరయ్య, పాఠశాల ప్రిన్సిపాల్స్ భార్గవ్, నిరంజన్, ఇన్‌చార్జి వనిత, అధ్యాపకులు, విద్యార్థులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ చీఫ్ ఖర్గేను కలిసిన రోహిత్‌రావు



ఖర్గేకు ఎమ్మెస్సార్ జీవిత చరిత్ర పుస్తకం అందిస్తున్న రోహిత్‌రావు

కరీంనగర్‌టౌన్: టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్‌రావు శనివారం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను మర్యాదపూర్వకంగా కలిశారు. దివంగత మాజీ మంత్రి ఎమ్మెస్సార్ జీవిత చరిత్ర పుస్తకాన్ని ఖర్గేకు అందజేశారు. ఈ సందర్భంగా రోహిత్‌రావు మాట్లాడుతూ ఖర్గేతో కరీంనగర్ నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక విషయాలు చర్చించినట్లు తెలిపారు. కొన్నేళ్లుగా పార్టీ కోసం చేస్తున్న కార్యాచరణ విషయాలను తెలిపినట్లు వెల్లడించారు. ప్రతీ విషయాన్ని పార్టీ అధిష్ఠానం క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగానే అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని ఖర్గే హామీ ఇచ్చినట్లు తెలిపారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి టికెట్ నాకే దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

'దేశం కోసం పాటుపడే నాయకుడు రాహుల్'



మాట్లాడుతున్న పద్మాకర్‌రెడ్డి

విద్యానగర్: రాహుల్ గాంధీ రావణుడు కాదని దేశ సమైక్యత కోసం పాటుపడే నాయకుడని కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీ తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో రాహుల్ గాంధీని రావణుడిగా చూపిస్తూ మార్ఫింగ్ చేసిన చిత్రాలను పోస్ట్ చేసిన విషయాన్ని తీవ్రంగా ఖండించారు. నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జరిగిన గోద్ర అల్లర్లలో జరిగిన నరమేధం మోదీ రావణ చేష్టలకు నిదర్శనమన్నారు. రాహుల్ గాంధీకి బీజేపీ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులుగౌడ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్, అధికార ప్రతినిధి రాజిరెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిత్ర కథ: కాలువలో మట్టి రోడ్డు తొలగించరా..?



కరీంనగర్ మండలం దుర్శేడ్ శివారు ఎస్సారెస్పీ కాలువలోని మట్టి రోడ్డుతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇసుక లారీల రాకపోకలతో రైల్వేగేటు సమీపంలోని ఎస్సారెస్పీ కాలువపై నిర్మించిన కల్వర్టు రోడ్డు కుంగిపోయింది. ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో రూ.15లక్షలతో నెలరోజుల క్రితం కొత్తగా పైపులు వేసి రోడ్డు నిర్మించారు. అయితే కల్వర్టు నిర్మాణ సమయంలో వాహనాల రాకపోకలకు ఎస్సారెస్పీ కాలువలో మట్టి రోడ్డు వేశారు. కల్వర్టు పూర్తయినప్పటికీ కాలువలోని రోడ్డును తొలగించక పోవడంతో ఆయకట్టు కింది రైతులకు నీళ్లందక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. అధికారులు వెంటనే రోడ్డు తొలగించాలని రైతులు కోరుతున్నారు. - కరీంనగర్‌రూరల్

సీనియర్ అసిస్టెంట్లకు ఎన్‌టీలుగా పదోన్నతి

కరీంనగర్‌అర్బన్: రెవెన్యూ శాఖలో పలువురికి పదోన్నతి కల్పిస్తూ సీసీఎల్‌ఏ ఉత్తర్వులు జారీ చేసింది. సీనియర్ అసిస్టెంట్లు/గిర్దావర్లకు నాయబ్ తహసీల్దార్లుగా పదోన్నతి కల్పించారు. జిల్లాలో బి.సురేందర్(కలెక్టరేట్), రాకేశ్(ఆర్డీవో, కరీంనగర్), ఉష (సివిల్ సప్లయ్ కార్యాలయం), సత్యనారాయణ(ఎస్సీ కార్పొరేషన్), అరుణ్(చొప్పదండి), శ్రీలత(శంకరపట్నం)కు పదోన్నతి రాగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో భూపేశ్, స్వరూప, ఖాజాషరీఫ్‌లకు పదోన్నతి లభించింది. సోమవారం పోస్టింగ్ ఇవ్వనున్నట్లు సమాచారం.

'రాష్ట్ర హోంమంత్రి క్షమాపణ చెప్పాలి'

కొత్తపల్లి: బాధ్యతాయుతమైన పదవిలో ఉండి తన గన్‌మెన్‌ను చెంపపై కొట్టిన రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ వెంటనే క్షమాపణ చెప్పాలని వైఎస్సార్టీపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కె.నగేశ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో భౌతిక దాడులు, హింసకు తావులేదని, ఇలాంటి చర్యలకు హోంమంత్రే పాల్పడటం దుర్మార్గమన్నారు.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని, గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



రజక/కట్నం ప్రసక్తి లేదు/M.Tech, IIT/ C.Govt.సైంటిస్ట్/ఇస్రో/1.25 Lakhs. PM /6'ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618008271 [HA-14785]

గౌడ/ M.Tech / C.Govt. సైంటిస్ట్/ DRDO /85000/-PM / 5'11"ఎత్తు /29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618007652 [HA-14785]

ముదిరాజ్/కట్నం ప్రసక్తి లేదు/B.Tech/ Govt.AE/మున్సిపల్ Dept/10 Lakhs. PA/ 5'10"ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618007652 [HA-14785]

యాదవ/ B.Tech / Govt.Jr. Asst./ 50,000/-PM / 5'9"ఎత్తు / 30 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9963757612 [HA-14785]

కాపు/B.Tech / C.Govt. సైంటిస్ట్/ ఇస్రో/ 1,50,000/-PM / 5'8"ఎత్తు/ 30 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9618579861 [HA-14785]

హిందూ మాదిగ/ B.Tech / Govt. డిప్యూటీ మేనేజర్ /SBI/ 60,000/-PM/ 5'8"ఎత్తు/29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 7032058695 [HA-14785]

రెడ్డి/ఆస్ట్రేలియా 28. *సాఫ్ట్‌వేర్, దేశ, విదేశీ Matches. *డివోర్స్ 40. *రెడ్డి డాక్టర్స్, బిజినెస్, NRI, రిచ్ వాళ్ళు ఉన్నారు. WhatsApp for రిజిస్ట్రేషన్ 9392023911 [HA-11788]

కమ్మ/48y/5'9"/Business/ 2 లక్షలు నెలకు/ 100 Cr ప్రాపర్టీ కల్గిన వరుడికి వధువు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 8897213126, 7396608019 [H-793406]

రెడ్డి/40y/5'10"/ G. Employ/ 80 వేలు నెలకు/5 Cr ప్రాపర్టీ/Divorce/ పిల్లలులేని వరుడికి అందమైన Degree చదివిన G. Employee / Private Employee వధువు కావలెను. డైరెక్ట్. Ph: 8019468462, 8897213126 [H-793406]

కాపు/33y/5'8"/ సాఫ్ట్‌వేర్/42,000/-M (HYD) కు తగిన వధువు కావలెను. Ph: 9014477788, (W) 8179496129 [HA-30154]

26/5'8", MBA, GENPACT లో పనిచేస్తున్న జొన్నలగడ్డ శ్రీకర్తి వైదీకి బ్రాహ్మణ కులములో వధువు కావలెను. Ph: 9701060771 [HA-29668]

గౌడ 30/5'10" SWE JOB 30-L P/A WELL SETTLED OWN HOUSE / LANDS గల వరుడికి తగిన వధువు కావలెను: 6281925716 [HA-11789]

గంగపుత్ర (బెస్త) 30/5'9" B.TECH IIT MBA SWE JOB TCS 20-L P/A WELL SETTLED వరుడికి తగిన వధువు కావలెను. ఫోన్: 6301621607 [HA-11789]

SC మాల & క్రిస్టియన్/M.Tech (EEE)/ Govt.AEE/ట్రాన్స్‌కో/14 Lakhs. PA/5'8" ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. కట్నం ప్రసక్తి లేదు. Ph: 9676995093 [HA-14788]

బ్రాహ్మణ/2వ పెళ్లి/గుడ్ లుకింగ్ & ఫ్యామిలీ / 45/5'10"/MBA, BE/SWE/6L PM/Hyd/ కోట్ల ఆస్తి వరునికి 1st మ్యారేజ్ బ్రాహ్మణ వధువు కావలెను. Ph: 8367619529, 9515349877 [HA-14788]

లేట్ మ్యారేజ్ 50 yrs/Hyd/ వెల్ సెటిల్డ్ వరుడునకు ఇంటర్ క్యాస్ట్ లేట్ వధువు కావలెను. సంప్రదించండి: ఫోన్ : 9618050335 [H-788692]

కుల ప్రసక్తి లేదు/ 5'9"/B.Tech MBA/ 30yrs in Hyd, 15Cr ఆస్తి గల ఉన్నత కుటుంబానికి. ఆర్యవైశ్య వరునికి సంప్రదాయమైన, సరి అగు అందమైన వధువు కావలెను. Ph: 9032006001 [HA-11792]

ఆర్యవైశ్య/ 46yrs/5'.5"/ బిజినెస్, జాబ్, 30Cr స్థిరాస్తి గల ఏకైక అబ్బాయికి అందమైన అమ్మాయి కావలెను. (డైరెక్ట్ కాంటాక్ట్, నో బ్రోకర్స్), 9182161015, 7680872085. [T-2232]

కాపు, CNB, 31, 5'9", M.Tech, 200 Cr. ఆస్తి, సొంత వ్యాపారం గల అందమైన వరునకు Any PG డాక్టర్ / Any PG ఇంజినీర్ వధువుగా కావలెను. డైరెక్ట్. 96429 57888 [B-788038]

కుల ప్రసక్తి లేదు. రిచ్, డైవర్స్‌డ్, 33Y, 5.8, MBBS, MD డాక్టర్ @ Own హాస్పిటల్ Hyd / 70 లక్షలు PM / వరుడుకి డాక్టర్ వధువు కావలెను. 78939 71953 [B-1206208]

★

బ్రాహ్మణ వరుడు/43y/ డిగ్రీ/SWE/ 6L per year, Hyd, 2nd మ్యారేజ్ గల వరుడికి 35-40y ఇంటర్ మధ్యతరగతి బ్రాహ్మణ సాంప్రదాయ కుటుంబం గల వధువు కావలెను. డైరెక్ట్. Ph: 9290758336 [H-793362]

బ్రాహ్మణ: 54 Yrs / 5'5" ఫేర్ కలర్ వరుడికి లేట్ మ్యారేజ్, కుల పట్టింపులు లేవు. Govt జాబ్. నెలకు 1 లక్ష సాలరీ. సొంత ఇల్లు గల వరుడికి 1వ, 2వ వధువు కావలెను. రాధ-7730883543, 7095392432. [W-189187]

పద్మశాలి: 54 Yrs / 5'5", విడో వరుడు, Govt జాబ్ (హెల్త్) నెలకు సాలరీ 1 లక్ష గల వరుడికి విడో, డైవర్సీ వధువు కావలెను. రాధ - 7730883543, 7095392432. [W-189187]

CNB Age:25, Ht: 5'5" B.com ప్రాపర్టీ 50cr well settled వధువుకు కుల ప్రసక్తి లేని వరుడు కావలెను. ఫోన్: 9182772639 [H-788692]

No Caste Bar/1వ, 2వ 1కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు. వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం OK. త్వరగా చూసుకునే వారి కోసం మాత్రమే. Ph: 7794960803 [H-793463]

క్రిస్టియన్ మాల/ఏకైక కుమార్తె/B.Tech/ C.Govt. బ్యాంక్ P.O/SBI / 49000/-PM/ 5'5" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-14785]

వడ్డెర/ B.Tech /C.Govt.స్టెనోగ్రాఫర్/ రైల్వే/45000/-PM/5'5"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618008271 [HA-14785]

SC మాల/B.Tech/Govt.Asst. ఇంజినీర్ /ట్రాన్స్‌కో/70,000/-PM/ 5'4"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-14785]

SC మాల/BE/C.Govt.టెక్నికల్ ఇంజినీర్ /DRDO/ 50,000/-PM/ 5'3"ఎత్తు/27 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8897389698 [HA-14785]

Divorce 36, 38, 45, 51 years. *విడోస్ 46, 48, 51 years. *హై/రిచ్ రెడ్డి 51. *Whatsapp 6304826162 * తోడు/ పార్టనర్ కోసం. (Confidential, Trusted సర్వీస్). [HA-11788]

రెడ్డి/విడో/కుల, మత, ఆస్తి ప్రసక్తిలేదు/ A: 30, Qly: డిగ్రీ/ బిజినెస్‌లు కలిగిన అందమైన వధువుకి 1st or 2nd మ్యారేజ్ వరుడు కావలెను (ఇల్లరికం Ok). Ph: 9515673252 [HA-11788]

రజక/కట్నం ప్రసక్తిలేదు/33/5'4"/ B.Tech/ C.Govt. ట్యాక్స్ ఆఫీసర్/ ఇన్‌కమ్‌ట్యాక్స్ Dept./60,000/-pm గల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7013449343 [HA-11788]


రెడ్డి/60 yrs/ 5'4", సొంత ఇల్లు, రెంట్స్, పెన్షన్, 10 ఎకరాల పంట పొలం గల వధువుకు కుల పట్టింపులేని వరుడు కావలెను. Ph: 7730088968 [HA-11788]

Vysyas/ 48y/5'4"/G.Employee/ 60 వేలు నెలకు/Own House/ 2 Cr ప్రాపర్టీ పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 8019484384, 7396608019 [H-793406]

కమ్మ/38y/5'6"/ బిజినెస్/ 80 వేలు నెలకు/ 6 కోట్ల ప్రాపర్టీ కల్గిన Widow వధువుకి వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 7396608019, 8019484384 [H-793406]

రెడ్డి/30y/5'5" / Degree/ Employee/50K pm/ వధువుకు/IT/ G. Employee/ Business/ Well Settled వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. Ph: 8897213126, 7396608019 [H-793406]

వరుడు కావలెను



2వ పెళ్లి 35 Ys Govt ఎంప్లాయ్, 1,75,000/- (pm) కోట్ల ప్రాపర్టీ కలిగి బాగా స్థిరపడి కుల ప్రసక్తి లేని అందమైన వధువుకు వరుడు కావలెను (పిల్లలు ఉన్నా OK) సంప్ర: 7386550413 [H-788692]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి Citizen, BS, 28, 6', Microsoft, 200 K, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE, MS, 31, 5' 11", Cloud & Developer, 180 K, H1. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MS, MBA, 30, 6' 1", Deloitte, 180 K, H1, 10 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి CA, 28, 6' 2", Associate, 15L P/A, 10 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Citizen, BS, 24, 5' 10", Data Analyst, 25 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 29, 5' 6", PG Doctor, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBA, 27, 5' 7", Deloitte, 10 L P/A, Hyd, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 2", Qualcomm, 120 K, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

AVINASH REDDY MARRIAGES
రెడ్డి Texas, USA, BE, MS, 25, 5'4", Rich Family, Fair & Slim వధువుకి వరుడు కావలెను.
690, Road No.3, Banjara Hills, (TV 9 : Opp Colony) Hyderabad
www.avinashreddy.com
98480 11818, 93933 11818

రెడ్డి Business, MBA, 29, 5' 11", Hyd, Rich Family, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Detroit, BE, MS, 27, 5' 10", 105 K, 30 Crores, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 30, 5' 10", 22 L P/A, Rich, Hyderabad, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Pittsburgh, M Tech (IIIT), MS, 30, 6' 2", Sr Engineer, H1. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, Residency Doctor, 28, 5' 7", 25 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE, MS, 29, 5' 4", SWE, 72 K, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 28, 5' 2", Sr Consultant, 12 L P/A, 7 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE, 32, 5' 4", SWE, 11 L P/A, 10 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

FC / విడో/58y/5'4"/Very Fair/ పెన్షనర్/ సొంత ఇల్లు/ రెంట్స్/ వ్యవసాయ భూములు ఏబాదర బంధీలేని వెల్‌సెటిల్డ్ ఒంటరి వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తిలేదు. Ph: 9676949745 [H-793363]

వైశ్య/55y/5'4"/ విడో/ సెంట్రల్ గవర్నమెంట్ జాబ్/80,000/- pm/ 2 సొంత ఇల్లులు ఆంధ్రాలో పొలాలు యాక్సిడెంట్‌లో ఫ్యామిలీని కోల్పోయిన వధువుకి వరుడు కావలెను. Ph: 7780355650 [H-793363]

కమ్మ/విడో/58y/5'5"/ V.Fair/ Govt. Teacher/ బిజినెస్/ సొంత ఇల్లు & రెంట్స్/ 25 ఎకరాల పొలం/2L /pm గల సాంప్రదాయ వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తిలేదు. Ph: 7287079096 [H-793363]

బ్రాహ్మణ/ విడో/ 59y / తెల్లని ఛాయ/ Pensioner 2 ఇల్లులు/సాంప్రదాయ కుటుంబానికి చెందిన వధువుకు స్నేహ స్వభావం గల వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 9121509718 [H-793363]

రెడ్డి/60y/ విడో/ పెన్షనర్/ ఆంధ్రాలో వ్యవసాయ భూములు మరియు Hydలో సొంత కమర్షియల్ కాంప్లెక్స్‌పై మంచి ఆదాయం కలిగిన వధువుకు కుల, ఆస్తి పట్టింపులేని ఇల్లరికం వరుడు కావలెను. Ph: 9542445581 [H-793363]

CNB IInd Match కాపు 42/5'4 సెంట్రల్ Govt JOB 10-L P/A OWN HOUSE అందమైన వధువుకు అర్థము చేసుకునే వరుడు కావలెను. ఫోన్: 7702195227 [HA-11789]

మాదిగ 27/5'4 B.TECH Govt JOB. 12-L P/A (OWN HOUSE) కలదు WELL SETTLED అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9581616774 [HA-11789]

2వ పెళ్లి: కాపు./48Y, Govt.ఎంప్లాయి, 75000/-PM, సొంత ఇల్లు, 40,000/- రెంట్స్ గల వధువుకు వరుడు కావలెను. కుల పట్టింపు లేదు. Ph: 8340059430 [HA-14788]

క్రిస్టియన్/2వ పెళ్లి/కుల ప్రసక్తి లేదు/M.Sc, B.Ed/Govt. స్కూల్ టీచర్/50,000/-PM/ 5'4" ఎత్తు/39 సం॥ల పిల్లలు లేని అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9550650024 [HA-14788]

ఆర్యవైశ్య/22y & 23y&25y&27y&28y& 29y&31y& 33y&35y&37y& 39Y&40y&42y&44y&46y& 48y& 49y & 51y& 53y& 54y& 55y & 57y& 58y& 59y.జీవనప్రభా గుప్తా "మా సేవా" (Since: 1998) Ph/WA: 9391937789 [HA-14788]

మున్నూరు కాపు/విడో/52/5'3" / డిగ్రీ/ Govt. జాబ్/ఎడ్యుకేషన్ Dept/1 Lakh.PM తెలంగాణ/Any Govt. బిజినెస్, జాబ్ వెల్ సెటిల్డ్ వరుడు కావలెను. Ph: 7036964474 [HA-14788]

బ్రాహ్మణ/33yrs/5'2"/ఇంటర్ * 29yrs/ 5'4"/ డిగ్రీ *25yrs/5'2"/MBA వధువులకు వరులు కావలెను/రిక్వేర్/Pvt, Govt. జాబ్ & పురోహితం అయినా OK. Ph: 6304338432 [HA-14788]

కాపు, బలిజ/34, 5'2", 2nd మ్యారేజ్ ఫెయిర్, B.టెక్, 100Cr. ప్రాపర్టీ సాంప్రదాయ వధువుకి India/Abroad బిజినెస్ వెల్ సెటిల్డ్ వరుడు కావలెను. Ph: 7036964474 [HA-14788]

రెడ్డి/విడో/ 27y/ 5'6"/ BBA/ కోట్ల ప్రాపర్టీ గల పిల్లలు లేని వధువుకి తగిన వరుడు కావలెను. Ph:9553652167 [HA-793505]

కుల ప్రసక్తి లేదు/విడో/47y/ ఎంప్లాయిమెంట్ & పబ్లిక్ రిలేషన్ (Dept) 1L P/m/ Own House/ 25 ఎ॥ ల్యాండ్ కోట్ల ప్రాపర్టీ గల ఆర్థికంగా స్థిరపడిన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8019841527 [HA-793505]

కాపు/లేట్ మ్యారేజ్/33y/5'5/MBA/11 LP/A/Own House, ల్యాండ్స్, కోట్ల ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను (1వ, 2వ OK) Ph:6309344166 [HA-793505]

రెడ్డి/విడో/59y/Fair/Own House (Rents), Business /1. పాప U.S.A సెటిల్డ్/Well Settled/ఏ భాదర బంధీలని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను (సపోర్ట్ ఉండును) ఫోన్: 8519803423 [HA-793505]

రెడ్డి/ డైవర్సీ/ 30y/5'4"/ B.Tech/ 2LP/m/కోట్ల ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 9848226983 [HA-793505]

రెడ్డి 2వ పెళ్లి 45yrs B.Tech/Govt ఆఫీసర్ ఎలక్ట్రిసిటీ Dept (DE) 3 లక్షలు (pm) పిల్లలు లేని సొంత ఇల్లు +కార్ ఏ బాధర బంధీలేని V. ఫెయిర్‌వెల్ సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను. సంప్ర: 8341454870 [H-788692]

రెడ్డి/53y/రెండవపెళ్ళి/విడో Govt Job / పిల్లలు లేరు/ సొంత ఇల్లులు/రెంట్స్ మంచి ఆస్తి గల వధువుకి వరుడు కావలెను. (అర్జెంట్) (ఇల్లరికం OK) (నో బ్రోకర్స్). ఫోన్: 7799083500, 7386660643 [HA-793463]

బ్రాహ్మణ/24/5'3"/B.Sc *27/5'4" MBA *30/5'3"/ B.Sc *27/5'2"/ఇంటర్ *32/5'2"/ ఇంటర్ వధువులకు వరులు కావలెను. జాబ్/ బిజినెస్/పురోహితులకు మ్యారేజ్ త్వరగా కుదుర్చబడును. Ph: 7842635086 [HA-14788]

కుల, ఆస్తి పట్టింపులేదు/బిజినెస్, జాబ్, 2L pm, 6 కోట్ల ప్రాపర్టీ అందమైన వధువుకి 1, 2వ వరుడు కావలెను. ముఖాముఖి కల్పించబడును. ఇల్లరికం Ok. ఖచ్చితంగా కుదుర్చబడును. Ph: 9704477206 [H-793456]

ఆదర్శవంతమైన ఆధ్యాత్మికమైన కాపు వరుడు కావలెను. అందమైన విద్యావంతురాలైన ఐశ్వర్యవంతురాలైన 26 సం॥ విశాఖపట్నం మూగ వధువుకి. Cell: 7032375388, 8341014640 [S-771189]

కమ్మ/31/ ఇంటర్/కమ్మ/33 లేట్ మ్యారేజ్ వధువులకు సాంప్రదాయ కుటుంబం గల కమ్మ వరులు కావలెను. సంప్రదించండి: 89855 87754. [L-798829]

★

పద్మశాలి: 25 Yrs / 5'4", ఫేర్ కలర్, B.Pharmacy చదివిన వధువుకి తగిన వరుడు కావలెను. సంప్రదించండి: రాధ - 7730883543, 7095392432. [W-189187]

పద్మశాలి: 26 Yrs / 5'5", ఫేర్ కలర్, B.Tech, డైవర్సీ వధువు, వెల్ సెటిల్ గల వధువుకి 1వ, 2వ వరుడు కావలెను. సంప్రదించండి: రాధ - 7730883543, 7095392432. [W-189187]

వేదికలు



కాపు 30y 70K, వరునికి క్రిస్టియన్ కాపు అమ్మాయి కా'' 28y అమ్మాయికి క్రిస్టియన్ కాపు వరుడు కా'' 27y కాపు క్రిస్టియన్ అమ్మాయికి కాపు వరుడు కా'' Ph: 9063855739 [H-788692]

ఫాస్ట్ సెటిల్‌మెంట్. కుల పట్టింపులేని అన్ని కులముల వారికి 1st, 2nd సంబంధములు చూడబడును. Pvt, SWE, Govt, AP+TS సంబంధములు చూడబడును. ఫోన్: 8897091964 [HA-11789]

ఫ్రీ రిజిస్ట్రేషన్ కాపు, మున్నూరు కాపు, రెడ్డి, కమ్మ, గౌడ, ముదిరాజ్ & ఇతర కులాల 1వ, 2వ, లేటు, డాక్టర్స్, ఇంజినీర్స్, SWE, GOvt, Pvt, NRI సంబంధాల ఫాస్ట్ సెటిల్‌కై సంప్ర. Ph: 9247217621 [HA-14788]

నూర్‌బాషా ముస్లిం (దూదేకుల) ఆంధ్ర, తెలంగాణ, దేశ, విదేశాలలో జాబ్‌చేయు 1వ, 2వ, డైవర్స్, SWE, డాక్టర్స్, బిజినెస్, Banking, Govt, Pvt వధూవరుల సంబంధాలకై సంప్ర: 9848820402 [HA-793463]

సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 8688006130/ 8555980066 [HA-793463]

మాల, మాదిగ స్పెషల్ : IAS, IPS, IFS, IRS, గ్రూప్-I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్, USA, UK, Ph : 73969 15712 (A). [M-10275]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/Est : 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st 2nd దేశ/విదేశ సంబంధాలకై సం॥ S.రాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకురాలు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690309 [H-788919]

ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 9949395407 [H-189422]

ఫ్రీ రిజిస్ట్రేషన్ అన్ని కులములవారికి Govt/సాఫ్ట్‌వేర్/గెజిటెడ్/ MBBS/ PG/ NRI/Pvt/బిజినెస్/1వ/2వ/లేట్ AP, TS 15 సం॥ Exp. Ph: 8712384555 [H-30503]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam. Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14791]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam. Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14791]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14791]

Kamma - Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam. Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14791]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14791]

18 సం.ల అనుభవం. జాతక లగ్నంలో వివాహ సమస్య-పరిష్కారములతో సాఫ్ట్‌వేర్, డాక్టర్స్, NRI,Govt., రిచ్ వార్కి పెళ్లి సంబంధాలు ఫాస్ట్ సెటిల్మెంట్. పూర్ణ మాట్రిమోని, తిరుపతి, ఒక నమ్మకం. నమో వెంకటేశాయ. 7093722724. [T-1953]

★

అన్ని కులాల వారికి కట్నం ఇవ్వలేని, నిరుపేద వధువులకు & 1వ, 2వ వివాహము వధువులకు (అమ్మాయిలకు) సంబంధాలు కుదుర్చబడును. రాధ - 7730883543, 7095392432. [W-189187]

Free Registration బ్రాహ్మణ మరియు అన్నికులాల SWE, Govt. Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp). [HA-546]

రోడ్ షోలో మంత్రికి నిరసన సెగ

- ఫ్లకార్డులు పట్టుకొని నినాదాలు
- నిరసన కారులకు చెప్పు చూపిన బీఆర్ఎస్ నాయకుడు



నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

చెన్నూర్: మంచిర్యాల జిల్లా చెన్నూర్‌లో శనివారం నిర్వహించిన రోడ్ షోలో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావుకు నిరసన సెగ తగిలింది. మంత్రి మాట్లాడుతుండగా కాంగ్రెస్ నాయకులు ఫ్లకార్డులతో ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. కాళేశ్వరం ముంపు రైతులకు పరిహారం ఇవ్వాలని, దళితబంధు బీఆర్ఎస్ కార్యకర్తలకేనా, డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఎక్కడా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేస్తుండగా వేదికపై ఉన్న చెన్నూర్ మున్సిపల్ కౌన్సిలర్ భర్త, బీఆర్ఎస్ నాయకుడు నాయిని సతీశ్ నిరసనకారులకు చెప్పు చూపించారు. నిరసనకారులను చెన్నూర్ సీఐ వాసుదేవరావు గమనించి కాంగ్రెస్ చెన్నూర్ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బొడ్డు రాకేశ్, పాతర్ల నాగరాజు, బుర్ర కృష్ణగౌడ్, లింగంపల్లి మహేశ్, అన్వర్, సుమన్, పడాల మహేశ్, తుంగపిండి అనిల్,ముత్తు, భద్రయ్యలను స్టేషన్‌కు తరలించారు.

అరెస్టును ఖండించిన కాంగ్రెస్ నాయకులు..

ప్రజా సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని చెన్నూర్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ రాజా రమేశ్, దుర్గం భాస్కర్ ఖండించారు. అరెస్ట్ చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

రోడ్ షోలో ఎద్దు బీభత్సం

చెన్నూర్‌లో శనివారం బీఆర్ఎస్ రోడ్ షోలో ఎద్దు బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో నలుగురు మహిళలకు గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పర్యటనలో భాగంగా ధూంధాం ఏర్పాటు చేశారు. మంత్రి రాక కోసం వేచి చూస్తూ ధూంధాం కళాకారుల ఆటపాటను తిలకించేందుకు వేలాది మంది జనం తరలివచ్చారు. ప్రధాన రహదారి కూడలిలో రోడ్డు షో ఏర్పాటు చేయడంతో సభా ప్రాంగణంలోకి ఎద్దు చొరబడింది. నలుగురు మహిళలపై దాడి చేయడంతో గాయాల పాలయ్యారు. గాయపడిన వారిలో చెన్నూర్ మండలంలోని బీరెల్లి గ్రామానికి చెందిన చిన్న లక్ష్మి, లక్ష్మి, సోమన్‌పల్లి గ్రామానికి ప్రమీల, చెన్నూర్ పద్మనగర్‌కు చెందిన కమలకు ఉన్నారు. వీరిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

పెన్సిల్ మొనపై ప్రపంచకప్



శ్రీనివాస్ యాదవ్

తానూరు: వన్డే క్రికెట్ ప్రపంచ కప్ సందడి మొదలైంది. క్రీడాభిమానులు భారత మ్యాచ్‌ల కోసం ఎదురు చూస్తున్నారు. క్రికెట్‌పై తమ అభిమానాన్ని వివిధ రూపాల్లో వ్యక్తం చేస్తున్నారు. నిర్మల్ జిల్లా తానూరు మండలం భోసి గ్రామానికి చెందిన ధోని శ్రీనివాస్‌యాదవ్ పెన్సిల్ మొనపై వరల్డ్ కప్‌ను చెక్కి తనకు క్రికెట్ వరల్డ్ కప్‌పై ఉన్న అభిమానం చాటుకున్నాడు. ఆదివారం ఇండియా - ఆస్ట్రేలియా మధ్య తొలిమ్యాచ్ జరుగనుండడంతో పెన్సిల్ మొనపై వరల్డ్ కప్‌ను చెక్కి భారత్ జట్టుకు శుభకాంక్షలు తెలిపారు. శ్రీనివాస్‌యాదవ్‌కు మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీకి వీరాభిమాని. అందుకే తన పేరు ముందు కూడా ధోనీ అని చేర్చుకున్నాడు. పెన్సిల్‌పై వరల్డ్ కప్ చెక్కిన శ్రీనివాస్‌యాదవ్‌ను గ్రామస్తులు, క్రికెట్ లవర్స్ అభినందిస్తున్నారు.



పెన్సిల్‌పై చెక్కిన ప్రపంచకప్

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

- అడవి పందులకు అమర్చిన కరెంటు తీగలు తగిలి



జ్యోతిరాం మృతదేహం

గుడిహత్నూర్: విద్యుత్ షాక్‌తో రైతు రాయిసిడం జ్యోతిరాం(55) మృతిచెందిన సంఘటన మండలంలోని తెలంగ్‌రావ్ గూడ శివార్‌లో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. జ్యోతిరాం శనివారం ఉదయం ఏడు గంటలకు ఎడ్లు మేపడానికి గ్రామ శివారుకు వెళ్లాడు. కొల్హారీకి చెందిన కౌలు రైతు కాగ్నే మాధవ్ చేను దాటుతున్న క్రమంలో అడవి పందుల కోసం అమర్చిన తీగలకు తగిలి మృతిచెందాడు. జ్యోతిరాం ఎంతకీ రాకపోవడంతో గాలించగా శనివారం సాయంత్రం విగత జీవిగా కనిపించాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఇమ్రాన్ తెలిపారు.

విద్యుత్ దుర్వినియోగం చేస్తే కేసులు

ప్రభుత్వం రైతులకు ఉచితంగా అందిస్తున్న విద్యుత్‌ను దుర్వినియోగం చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని ఏఈ ఎన్పీడీసీఎల్ గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత విద్యుత్‌ను సాగునీరు అందించడానికి వాడుకోవాలని, కంచె కోసం ఈ విద్యుత్‌ను వాడకూడదని పేర్కొన్నారు. దీంతో అమాయకుల ప్రాణాలు పోతున్నాయని వాపోయారు.

ఇజ్రాయెల్‌లో మనోళ్లు సేఫ్

నిర్మల్: ఉద్యోగం, ఉపాధి నిమిత్తం ఇజ్రాయెల్ దేశంలో ఉంటున్న జిల్లావాసులు క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. ఇజ్రాయెల్‌పై పాలస్తీనా దాడి నేపథ్యంలో అక్కడి వారితో 'సాక్షి' ఫోన్ ద్వారా క్షేమ సమాచారం తెలుసుకుంది.

తెలంగాణకు చెందినవాళ్లు ఉండే టెల్‌అవీవ్, జెరూసలెం, రమత్‌గాన్ తదితర ప్రాంతాల్లో ఎలాంటి ఇబ్బందీ లేదని జెరూసలెం ప్రాంతంలో ఉంటున్న సారంగపూర్ మండలం కంకెటకు చెందిన సుభాష్ పేర్కొన్నారు. తమ బంధుమిత్రులు టెల్‌అవీవ్‌లో ఉన్నారని చెప్పారు. ఇక్కడ దాడులు జరుగుతాయన్న సమాచారం రాగానే సైరన్ మోగిస్తారని, బాంబులు పడే ప్రాంతాల్లో ప్రజలు తమ ఇళ్లల్లో నిర్మించుకున్న బంకర్ గదుల్లోకి వెళ్తారని చెప్పారు. ప్రస్తుతం తమకు బంకర్ గదులనే కేటాయించారని వెలడించారు.

పట్టుకుచ్చులు.. బాగా లాభాలు

- పంటకాలం 90 రోజులు
- ఎకరాపై రూ.లక్ష ఆదాయం
- బతుకమ్మ పండుగకే ప్రత్యేకం



విరగబూసిన బంతిపూలు



పెద్దాపూర్‌లో సాగవుతున్న పట్టుకుచ్చులు

జూలపల్లి: మన సంస్కృతి, సంప్రదాయం ఉట్టిపడే బతుకమ్మ వేడుక. మహిళల ప్రత్యేక ఉత్సవం తెలంగాణ బతుకమ్మ పండుగ. బతుకమ్మను పేర్చేందుకు ప్రకృతిలో లభించే పూలు వాడుతారు. ఇందులో పట్టుకుచ్చులు(ఫిలోషియా)పూలది ప్రత్యేకత. దీనిసాగుపై రైతులు ప్రత్యేక దృష్టి సారించారు. విత్తన ఖర్చు లేదు. నీటిఅవసరం ఎక్కువ ఉండదు. ఎరువులు కూడా వినియోగించే అవకాశం ఏలదు. కూలీల కోసం వెచ్చించే సొమ్ము కూడా ఉండదు. స్వల్ప వ్యవధి, అధిక ఆదాయం తెచ్చే పంట పట్టుకుచ్చులు.

మారుతున్న కాలంతోపాటే..

గతంలో గుట్టలు, ఆడవుల్లో లభించే తంగేడుపూలతో బతుకమ్మ పేర్చేవారు. వీటితోపాటు పట్టుకుచ్చులు పెద్దఎత్తున వినియోగిస్తున్నారు. అయితే, తక్కువ సమయంలో పంట చేతికి వచ్చేలా శాస్త్రవేత్తలు విత్తనాలు రూపొందిస్తున్నారు. వాటి ఆధారంగా రైతులు పంట సాగుచేస్తున్నారు. జిల్లాలో అన్ని మండలాలు.. ప్రధానంగా జూలపల్లి మండలం పెద్దాపూర్‌లో అత్యధికంగా 12 ఎకరాల విస్తీర్ణంలో పట్టుకుచ్చులు సాగవుతోంది. కాల్వ శ్రీరాంపూర్, ఓదెల, ఎలిగేడు మండలాల్లోనూ వీటి సాగు అధికంగానే ఉంది. ఏటా ఆగస్టులో ప్రారంభమయ్యే పంట అక్టోబరులోనే చేతికి వస్తుంది. సరిగా బతుకమ్మ పండుగ కూడా ఇదేసమయంలో ఉండడంతో బతుకమ్మను పేర్చేందుకు పట్టుకుచ్చులును అత్యధికంగా వినియోగిస్తున్నారు.


విరగబూసిన బంతిపూలు

సుల్తానాబాద్‌రూరల్: నీరుకుల్ల గ్రామానికి చెందిన రైతు ప్రేమ్‌సాగర్‌రావు తనకున్న 30 గుంటల విస్తీర్ణంలో రెండురకాల బంతిపూలు, పట్టుకుచ్చులు సాగుచేశాడు. సుమారు రూ.50వేల వరకు పెట్టుబడి పెట్టాడు. కేవలం బతుకమ్మ పండుగ సందర్భంగా వీటిని విక్రయిస్తానని, దాదాపు రూ1.5లక్షల ఆదాయం వస్తుందని సంతోషం వ్యక్తం చేస్తున్నాడు. బతుకమ్మతో పాటు దసరా, దీపావళి పండుగలను దృష్టిలో పెట్టుకుని ఈపంటపండించానని పేర్కొన్నాడు.

చేల వద్దకే రైతులు..

పెద్దాపూర్‌లోని పలువురు రైతులు సుమారు ఇరవై ఏళ్లుగా పట్టుకుచ్చులు పండిస్తున్నారు. కరీంనగర్, గోదావరిఖని, మంచిర్యాల, సిద్దిపేట నుంచి వ్యాపారులు ఇక్కడకు వచ్చి తోటలు గుత్తగా మాట్లాడుకుంటారు. అక్కడే టెంట్లు వేసి కూలీలతో పూలను కట్టలు కట్టించి పట్టణాలకు తరలించి విక్రయిస్తున్నారు. తద్వారా వ్యాపారులు, కూలీలే కాదు.. రైతులకూ అధిక ఆదాయం సమకూరుతోంది. పట్టుకుచ్చులు 90 రోజుల్లోనే కోతకు వస్తుంది. పెట్టుబడి తక్కువ. పత్తి, మొక్కజొన్న తదితర పంటల్లో కూడా అంతరపంటగా సాగు చేయొచ్చు.

20 ఏళ్లుగా పండిస్తున్న



ఇరవైఏళ్లుగా పట్టుకుచ్చులు పూలు పండిస్తున్న. ఈసారి 30 గుంటల్లో ఏసిన. అరవై నుంచి డెబ్బయి వేల వరకు ఆదాయం వస్తుందని అనుకుంటున్న. వ్యాపారులు సిటీ నుంచి ఇక్కడకే వచ్చి తీస్కపోతరు. నాకు పెద్దగా ఖర్చు ఉండదు.

– పెసరు కోటయ్య, పెద్దాపూర్

అతరపంటగా వేయొచ్చు



పామాయిల్ తోటలు, పత్తిలో అంతర పంటగా పట్టుకుచ్చుల పూలు సాగు చేసుకోవచ్చు. బతుకమ్మ పండుగకు మంచి డిమాండ్ ఉంది. లాభాలు కూడా అధికంగా వస్తున్నాయి. రైతులు ప్రతీ ఆగస్టులో విత్తనాలు నాటుకుని సాగు చేయొచ్చు.

ఎ.జ్యోతి, ఉద్యావన అధికారి

జపాన్‌పై విజయంతో భారత మహిళల హాకీ జట్టుకు కాంస్యం

సెమీఫైనల్లో ఎదురైన ఓటమి నుంచి తేరుకున్న భారత మహిళల హాకీ జట్టు ఆసియా క్రీడలను కాంస్య పతకంతో ముగించింది. శనివారం జరిగిన కాంస్య పతక మ్యాచ్‌లో సవితా పూనియా నాయకత్వంలోని టీమిండియా 2-1 గోల్స్ తేడాతో జపాన్‌పై విజయం సాధించింది. భారత్ తరఫున దీపిక (5వ ని.లో), సుశీలా చాను (50వ ని.లో) ఒక్కో గోల్ చేయగా... జపాన్ జట్టుకు యురీ నగాయ్ (30వ ని.లో) ఏకైక గోల్‌ను అందించింది. ఈ విజయంతో భారత మహిళల హాకీ జట్టు ఆసియా క్రీడల్లో ఏడోసారి పతకం సాధించింది. 1982 ఏషియాడ్‌లో స్వర్ణం నెగ్గిన భారత్... ఆ తర్వాత కాంస్యం (1986లో), రజతం (1998లో), కాంస్యం (2006), కాంస్యం (2014), రజతం (2018) సాధించింది. సొంతగడ్డపై సత్తా చాటుకున్న చైనా మహిళల జట్టు నాలుగోసారి ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకాన్ని హస్తగతం చేసుకుంది. దక్షిణ కొరియాతో జరిగిన ఫైనల్లో చైనా 2-0 గోల్స్ తేడాతో గెలిచి చాంపియన్‌గా నిలిచింది.




పసిడి పతకాలతో సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి


మూడు స్వర్ణాలతో జ్యోతి సురేఖ

జయహో భారత్ 107

'వంద' పతకాల లక్ష్యంతో చైనా గడ్డపై ఆసియా క్రీడల్లో బరిలోకి దిగిన భారత క్రీడా బృందం అనుకున్నది సాధించింది. శనివారంతో భారత క్రీడాకారుల ఈవెంట్స్ అన్నీ ముగిశాయి. చివరిరోజు భారత్ ఆరు స్వర్ణాలు, నాలుగు రజతాలు, రెండు కాంస్యాలతో మెరిసి ఏకంగా 12 పతకాలు సాధించింది. ఈ క్రమంలో ఆసియా క్రీడల్లో తొలిసారి 'పతకాల సెంచరీ' మైలురాయిని దాటింది. అంతేకాకుండా ఈ క్రీడల చరిత్రలోనే 107 పతకాలతో తమ అత్యుత్తమ ప్రదర్శన నమోదు చేసింది. అంతర్జాతీయ క్రీడల్లో భారత్‌కిదే గొప్ప ప్రదర్శన కావడం విశేషం. 2010లో న్యూఢిల్లీ వేదికగా జరిగిన కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్ 101 పతకాలు సాధించింది. ఈ ప్రదర్శనను భారత్ అధిగమించింది. శనివారం భారత్‌కు ఆర్చరీలో రెండు స్వర్ణాలు.. కబడ్డీల్లో రెండు పసిడి పతకాలు... పురుషుల టి20 క్రికెట్‌లో, పురుషుల బ్యాడ్మింటన్ డబుల్స్ విభాగంలో ఒక్కో బంగారు పతకం లభించాయి. ఆదివారం కేవలం కరాటే, ఆర్టిస్టిక్ స్విమ్మింగ్ ఈవెంట్స్ జరగనున్నాయి. అనంతరం సాయంత్రం ముగింపు వేడుకలతో హాంగ్జౌ ఆసియా క్రీడలకు తెరపడుతుంది.

- ఆసియా క్రీడల్లో భారత్ అత్యుత్తమ ప్రదర్శన నమోదు
- తొలిసారి 'సెంచరీ'ని దాటిన భారత క్రీడా బృందం
- 107 పతకాలతో నాలుగో స్థానం
- శనివారం 12 పతకాలు గెలిచిన భారత క్రీడాకారులు
- ఆర్చరీలో జ్యోతి సురేఖ, ఓజస్ ప్రవీణ్‌లకు పసిడి పతకాలు
- బ్యాడ్మింటన్‌లో తొలిసారి స్వర్ణం
- కబడ్డీలోభారత జట్ల 'పసిడి కూత'
- క్రికెట్‌లోనూ బంగారు పతకం

పతకాల పట్టిక (టాప్-10)

దేశం	స్వ	ర	కాం	మొ
చైనా	200	111	71	382
జపాన్	51	66	69	186
దక్షిణ కొరియా	42	59	89	190
భారత్	28	38	41	107
ఉజ్బెకిస్తాన్	22	18	31	71
చైనీస్ తైపీ	18	20	28	66
ఇరాన్	13	21	19	53
థాయ్‌లాండ్	12	14	32	58
బహ్రెయిన్	12	3	5	20
ఉత్తర కొరియా	11	18	10	39

నోట్: స్వ-స్వర్ణం, ర-రజతం, కాం-కాంస్యం, మొ-మొత్తం.

హాంగ్జౌ: చైనా గడ్డపై భారత్ తమ పతకాల వేటను దిగ్విజయంగా ముగించింది. ఆసియా క్రీడల్లో ఎవరూ ఊహించని విధంగా 107 పతకాలతో అదరగొట్టింది. ఇందులో 28 స్వర్ణాలు, 38 రజతాలు, 41 కాంస్యాలు ఉన్నాయి. తమ పోటీల చివరిరోజు భారత్ 12 పతకాలు గెలిచి పతకాల పట్టికలో నాలుగో స్థానాన్ని ఖరారు చేసుకుంది. 2018 జకార్తా ఆసియా క్రీడల్లో భారత్ 16 స్వర్ణాలు, 23 రజతాలు, 31 కాంస్యాలతో కలిపి 70 పతకాలతో ఎనిమిదో స్థానంలో నిలిచింది.

సురేఖ, ఓజస్ 'స్వర్ణ' చరిత్ర

శనివారం ముందుగా ఆర్చరీలో భారత్ బాణం 'బంగారు' లక్ష్యాన్ని ఛేదించింది. మహిళల కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో భారత స్టార్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వెన్నం జ్యోతి సురేఖ స్వర్ణం గెలిచింది. ఫైనల్లో జ్యోతి సురేఖ 149-145తో చేవన్ సో (దక్షిణ కొరియా)ను ఓడించింది. జ్యోతి సురేఖ 15 బాణాలు సంధించగా అందులో 14 పది పాయింట్ల లక్ష్యంలో... ఒకటి 9 పాయింట్ల లక్ష్యంలో దూసుకెళ్లడం విశేషం. ఓవరాల్‌గా జ్యోతి సురేఖకు ఈ ఆసియా క్రీడలు చిరస్మరణీయమయ్యాయి. ఈ క్రీడల్లో విజయవాడకు చెందిన 27 ఏళ్ల జ్యోతి సురేఖ 3 స్వర్ణాలు సాధించింది. మహిళల కాంపౌండ్ టీమ్ ఈవెంట్‌తోపాటు మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లోనూ సురేఖ బంగారు పతకాలు గెలిచంది. తద్వారా దిగ్గజ అథ్లెట్ పీటీ ఉష (1986 సియోల్ గేమ్స్; 4 స్వర్ణాలు, 1 రజతం) తర్వాత ఒకే ఆసియా క్రీడల్లో కనీసం 3 స్వర్ణ పతకాలు గెలిచిన భారతీయ క్రీడాకారిణిగా జ్యోతి సురేఖ గుర్తింపు పొందింది. కాంపౌండ్ వ్యక్తిగత విభాగం కాంస్య పతకం కూడా భారత్ ఖాతాలోనే చేరింది. ప్రపంచ చాంపియన్ అదితి స్వామి (భారత్) 146-140తో ఫాదిలి జిలిజాటి (ఇండోనేసియా)పై గెలిచి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది.

పురుషుల కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో స్వర్ణ, రజత పతకాలు భారత్‌కే లభించాయి. ఫైనల్లో ఓజస్ ప్రవీణ్ దేవ్‌తలే 149-147తో అభిషేక్ వర్మ (భారత్)పై గెలిచి స్వర్ణ పతకాన్ని సాధించాడు. ఈ క్రీడల్లో ఓజస్‌కిది మూడో స్వర్ణం. పురుషుల కాంపౌండ్ టీమ్, మిక్స్‌డ్ విభాగంలో ఓజస్ పసిడి పతకాలు గెలిచాడు.


రజత, స్వర్ణ పతకాలతో అభిషేక్ వర్మ, ఓజస్

సాత్విక్-చిరాగ్ జోడీ అద్భుతం

ఆసియా క్రీడల బ్యాడ్మింటన్‌లో భారత్‌కు 'పసిడి' కల నెరవేరింది. పురుషుల డబుల్స్ విభాగంలో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ చాంపియన్‌గా అవతరించి ఈ క్రీడల చరిత్రలో భారత్‌కు తొలిసారి బంగారు పతకాన్ని అందించింది. శనివారం జరిగిన ఫైనల్లో సాత్విక్-చిరాగ్ ద్వయం 21-18, 21-16తో చోయ్ సోల్‌గు-కిమ్ వన్‌హో (దక్షిణ కొరియా) జంటను ఓడించింది. సెమీస్‌లో మలేసియాకు చెందిన ప్రపంచ మాజీ చాంపియన్ జోడీని బోల్తా కొట్టించిన భారత జంట తుది పోరులోనూ దూకుడుగా ఆడింది. కళ్లు చెదిరే స్మాష్‌లతో, చక్కటి డిఫెన్స్‌తో కొరియా జోడీకి కోలుకునే అవకాశం ఇవ్వకుండా విజయాన్ని దక్కించుకుంది. 1982 ఆసియా క్రీడల్లో లెరాయ్-ప్రదీప్ గాంధే భారత్‌కు పురుషుల డబుల్స్‌లో కాంస్య పతకాన్ని అందించారు. ఆసియా క్రీడల్లో విజేతగా నిలవడంతో వచ్చే వారం విడుదల చేసే ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) డబుల్స్ ర్యాంకింగ్స్‌లో తొలిసారి సాత్విక్-చిరాగ్ జోడీ నంబర్‌వన్ ర్యాంక్‌ను అందుకోనుంది.

దీపక్ 'రజత' పట్టు



ఆసియా క్రీడల పురుషుల ఫ్రీస్టయిల్ రెజ్లింగ్ ఈవెంట్‌ను భారత్ రజత పతకంతో ముగించింది. 86 కేజీల విభాగంలో దీపక్ పూనియా భారత్‌కు రజత పతకాన్ని అందించాడు. ఇరాన్ దిగ్గజ రెజ్లర్ హసన్ యజ్దానితో జరిగిన ఫైనల్లో దీపక్ 3 నిమిషాల 31 సెకన్లలో 0-10తో 'టెక్నికల్ సుపీరియారిటీ' పద్ధతిలో ఓడిపోయాడు. రెజ్లింగ్ నిబంధనల ప్రకారం బౌట్‌లో పది పాయింట్ల ఆధిక్యం సాధించిన వెంటనే ఆ రెజ్లర్‌ను విజేతగా ప్రకటిస్తారు. అంతకుముందు దీపక్ తొలి రౌండ్‌లో 3-2తో షరిపోవ్ (ఖతర్)పై, ప్రీక్వార్టర్ ఫైనల్లో 11-0తో రియాన్‌డెస్టా (ఇండోనేసియా)పై, క్వార్టర్ ఫైనల్లో 7-3తో షోటా సిరాయ్ (జపాన్)పై, సెమీఫైనల్లో 4-3తో షపియెవ్ (ఉజ్బెకిస్తాన్)పై గెలుపొందాడు. భారత్‌కే చెందిన యశ్ (74 కేజీలు), విక్కీ (97 కేజీలు), సుమిత్ మలిక్ (125 కేజీలు) ఆరంభ రౌండ్‌లలోనే ఓడిపోయారు.





భారత జట్ల 'పసిడి' కూత

గత ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకాలను చేజార్చుకున్న భారత పురుషుల, మహిళల కబడ్డీ జట్లు ఈసారి తమ ఖాతాలోకి వేసుకున్నాయి. శనివారం జరిగిన ఫైనల్స్‌లో భారత పురుషుల జట్టు 33-29తో డిఫెండింగ్ చాంపియన్ ఇరాన్ జట్టును ఓడించగా... భారత మహిళల జట్టు 26-25తో చైనీస్ తైపీపై విజయం సాధించింది. ఆసియా క్రీడల కబడ్డీ ఈవెంట్‌లో భారత పురుషుల జట్టు ఎనిమిదోసారి స్వర్ణ పతకం నెగ్గగా... మహిళల జట్టు మూడోసారి పసిడి పతకం సాధించింది.

చెస్‌లో డబుల్ ధమాకా


అర్జున్, ప్రజ్ఞానంద, గుకేశ్, విదిత్, హరికృష్ణ

వ్యక్తిగత విభాగంలో త్రుటిలో పతకాలు కోల్పోయిన భారత చెస్ క్రీడాకారులు టీమ్ ఈవెంట్‌లో సత్తా చాటుకొని రజత పతకాలు నెగ్గారు. పెంటేల హరికృష్ణ, ఇరిగేశి అర్జున్, గుకేశ్, ప్రజ్ఞానంద, విదిత్‌లతో కూడిన భారత పురుషుల జట్టు నిర్ణీత తొమ్మిది రౌండ్ల తర్వాత 15 మ్యాచ్ పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. ఫిలిప్పీన్స్‌తో జరిగిన చివరి రౌండ్‌లో భారత్ 3.5-0.5తో గెలిచింది. ఆంధ్రప్రదేశ్ గ్రాండ్‌మాస్టర్లు కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక, వైశాలి, వంతిక, సవితాశ్రీలతో కూడిన భారత మహిళల జట్టు కూడా 15 మ్యాచ్ పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. చివరిదైన తొమ్మిదో రౌండ్‌లో భారత్ 4-0తో దక్షిణ కొరియాను ఓడించింది.

క్రికెట్‌లో కనకం...


స్వర్ణాలతో వాషింగ్టన్ సుందర్, రుతురాజ్, తిలక్

తొలిసారి ఆసియా క్రీడల క్రికెట్ ఈవెంట్‌లో పోటీపడ్డ భారత క్రికెట్ జట్టు స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. టి20 ఫార్మాట్‌లో జరిగిన ఈ పోటీల్లో శనివారం భారత్, అఫ్గానిస్తాన్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. అఫ్గానిస్తాన్ 18.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 112 పరుగులు చేసిన దశలో వచ్చిన వర్షం తగ్గకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేశారు. మెరుగైన ర్యాంక్ కారణంగా భారత్‌ను విజేతగా ప్రకటించి స్వర్ణ పతకాన్ని అందించగా... అఫ్గానిస్తాన్ జట్టుకు రజతం లభించింది. స్వర్ణం నెగ్గిన భారత జట్టులో హైదరాబాద్ క్రికెటర్ తిలక్ వర్మ సభ్యుడిగా ఉన్నాడు.

అసలు సమరానికి సై!

నేడు భారత్, ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్

- తొలి విజయంపై ఇరు జట్ల గురి
- మ్యాచ్ రోజున వర్ష సూచన!
- మధ్యాహ్నం 2 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, హాట్ స్టార్ యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం



చెన్నై: వన్డే క్రికెట్‌లో మరోసారి జగజ్జేతగా నిలిచే లక్ష్యంతో భారత జట్టు తొలి అడుగు వేసేందుకు సిద్ధమైంది. అభిమానుల భారీ అంచనాలను మోస్తూ ఈ మెగా ఈవెంట్‌లో టీమిండియా నేడు మొదటి మ్యాచ్‌లో మరో మాజీ చాంపియన్ ఆస్ట్రేలియాను ఎదుర్కొంటుంది. టోర్నీ ప్రారంభమైన తర్వాత తొలి నాలుగు రోజుల్లో అంతంతమాత్రమంగా ఉన్న అభిమాన ప్రదర్శన ఈ మ్యాచ్‌తో ఆకాశాన్ని తాకనుంది. ఇటీవలే ఇరు జట్ల మధ్య జరిగిన వన్డే సిరీస్ తర్వాత ప్రత్యర్థి గురించి ఇరు జట్లకూ తగిన అవగాహన ఉండటంతో ఆసక్తికర పోరు ఖాయం. రెండు పెద్ద జట్ల మధ్య జరిగే ఈ సమరం సహజంగానే ఆసక్తి రేకెత్తిస్తోంది.

బరిలో ఇషాన్ కిషన్...

వరల్డ్ కప్ గెలిచిన కెప్టెన్‌గా ప్రపంచ క్రికెట్‌లో తనకు ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించాలని కోరుకుంటున్న రోహిత్ శర్మకు ఇది కీలక మ్యాచ్. పటిష్ట జట్టును తొలి పోరులో ఓడిస్తే టోర్నీ తర్వాతి మ్యాచుల్లో ఆ ఆత్మవిశ్వాసం కొనసాగడం ఖాయం. అయితే రోహిత్‌కు జోడీగా ఓపెనింగ్ చేసే గిల్ 'డెంగీ' కారణంగా మ్యాచ్‌కు దూరం కావడం కాస్త నిరాశపర్చే అంశం. కానీ ఇప్పటికే తనను తాను నిరూపించుకున్న ఇషాన్ కిషన్ ఓపెనింగ్ కోసం సిద్ధంగా ఉండటం సానుకూలాంశం. రోహిత్, కోహ్లి, శ్రేయస్, కేఎల్ రాహుల్ బ్యాటింగ్ ఫామ్ విషయంలో ఎలాంటి ఆందోళన లేదు. వీరంతా కలిసి జట్టుకు భారీ స్కోరు అందించగల సమర్థులు. బౌలింగ్‌లో ముగ్గురు స్పిన్నర్లను తీసుకునే అంశాన్ని పరిశీలిస్తున్నామని రోహిత్ ఇప్పటికే చెప్పాడు. కుల్దీప్‌తో పాటు సొంతగడ్డపై అశ్విన్ బరిలోకి దిగడం ఖాయం. మూడో స్పిన్నర్‌గా జడేజా తనవంతు పాత్ర పోషిస్తాడు. ఇద్దరు పేసర్లు బుమ్రా, సిరాజ్‌లు ఆరంభంలో ప్రభావం చూపిస్తే జట్టుకు తిరుగుండదు.

ఆత్మవిశ్వాసంతో ఆసీస్...

ప్రపంచకప్‌కు ముందు భారత్‌తో రెండు మ్యాచ్‌లు ఓడి వన్డే సిరీస్ కోల్పోయినా... చివరి మ్యాచ్‌లో గెలుపు జట్టుకు ఉత్సాహాన్ని అందించింది. ముఖ్యంగా స్పిన్ విభాగంలో మ్యాక్స్‌వెల్ ప్రదర్శన జట్టు బలం పెంచింది. రెగ్యులర్ స్పిన్నర్ ఆడమ్ జంపా కూడా రాణించాల్సి ఉంది. అటు అనుభవం, ఇటు రికార్డులపరంగా కూడా ఆసీస్ పేస్ దళం చాలా పటిష్టంగా ఉంది. స్టార్క్, కమిన్స్, హాజిల్‌వుడ్ ఏ పిచ్‌పైనైనా ప్రభావం చూపగలరు. స్టొయినిస్, గ్రీన్ రూపంలో జట్టులో మంచి ఆల్‌రౌండర్లు ఉన్నారు. స్టొయినిస్ ఇంకా గాయం నుంచి కోలుకోలేదు. ఆస్ట్రేలియా బ్యాటింగ్ బృందం కూడా చాలా పటిష్టంగా ఉంది. భారత గడ్డపై అపార అనుభవం ఉన్న వార్నర్‌కు దూకుడైన మిచెల్ మార్ష్ జత కలిస్తే శుభారంభాలు ఖాయం. ఆ తర్వాత ఇన్నింగ్స్‌ను నడిపించేందుకు స్మిత్, లబుషేన్ ఉన్నారు. లోయర్ ఆర్డర్‌లో క్యారీ, మ్యాక్స్‌వెల్ దూకుడుగా ఆడగల సమర్థులు. భారత్‌లాగే ఆసీస్ కూడా వరల్డ్ కప్ ఫేవరెట్‌లలో ఒకటి. ఆ జట్టు స్థాయికి తగ్గ ఆటతీరు కనబరిస్తే భారత్‌కు గెలుపు అంత సులువు కాదు.

> ప్రపంచకప్ గెలిచే వరకు మన పని పూర్తి కాదని గొప్పవాళ్లు తరచుగా చెబుతుంటారు. అది వాస్తవం కూడా. అందుకే మేమూ దానిని గెలవాలని కోరుకుంటున్నాం. అయితే దానికో పద్ధతి ఉంది. దానిని పాటించాలి. ఎలాగైనా గెలవాలని మొండిగా వెళితే తప్పలు జరగవచ్చు. వరల్డ్ కప్ గెలవాలనే కోరిక, ఆశ ఉండటంతో తప్పు లేదు. కానీ అన్నీ కలిసి రావాలి. 99 శాతం మన శ్రమ తర్వాత ఆ ఒక్క శాతం అదృష్టం దేవుడి చేతుల్లో ఉంటుంది. భారత క్రికెటర్లపై ఒత్తిడి ఎప్పుడైనా ఉండేదే. అది సహజం. అయితే దానిని అధిగమించగల అనుభవం జట్టులో చాలా మందికి వచ్చేసింది.
>
> –రోహిత్ శర్మ, భారత కెప్టెన్

12 ప్రపంచకప్ టోర్నీల్లో భారత్, ఆస్ట్రేలియా జట్లు ఇప్పటి వరకు 12 మ్యాచ్‌ల్లో తలపడ్డాయి. భారత్ 4 మ్యాచ్‌ల్లో... ఆస్ట్రేలియా 8 మ్యాచ్‌ల్లో గెలుపొందాయి. చెన్నైలో ఈ రెండు జట్లు మూడుసార్లు పోటీపడ్డాయి. భారత్ ఒక మ్యాచ్‌లో, ఆసీస్ రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధించాయి.

తుది జట్ల వివరాలు (అంచనా)

భారత్: రోహిత్ (కెప్టెన్), ఇషాన్ కిషన్, కోహ్లి, శ్రేయస్, రాహుల్, హార్దిక్, జడేజా, అశ్విన్, బుమ్రా, సిరాజ్, కుల్దీప్.

ఆస్ట్రేలియా: కమిన్స్ (కెప్టెన్), వార్నర్, మార్ష్, స్మిత్, లబుషేన్, గ్రీన్, క్యారీ, మ్యాక్స్‌వెల్, స్టార్క్, హాజిల్‌వుడ్, జంపా.

పిచ్, వాతావరణం

సాధారణ బ్యాటింగ్ పిచ్. అయితే మరీ భారీ స్కోర్లకు అవకాశం లేదు. మ్యాచ్‌కు వాడబోయే పిచ్ నల్లరేగడి మట్టిది కావడంతో కాస్త నెమ్మదిగా ఉంటుంది. స్పిన్‌కు అనుకూలిస్తుంది కూడా. మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది. మ్యాచ్ ఆసాంతం కాకపోయినా కొద్దిసేపు ఆటకు అంతరాయం కలిగించవచ్చు. శనివారం సాయంత్రం చెన్నైలో భారీ వర్షం కురిసింది.

సఫారీ... రికార్డుల సవారీ

- 428 పరుగులతో చెలరేగిన దక్షిణాఫ్రికా
- డసెన్, మార్క్‌రమ్, డి కాక్ సెంచరీలు
- 102 పరుగులతో శ్రీలంకపై విజయం


డి కాక్


డసెన్

న్యూఢిల్లీ: ప్రపంచకప్ తొలి మూడు మ్యాచ్‌లలో అంతంతమాత్రం ప్రదర్శనతో నిరాశ చెందిన అభిమానులకు నాలుగో మ్యాచ్ అసలైన వినోదాన్ని అందించింది. దక్షిణాఫ్రికా, శ్రీలంక మధ్య ఫిరోజ్‌షా కోట్లా స్టేడియంలో జరిగిన పోరు కొత్త రికార్డులకు వేదికగా నిలిచింది. ఫోర్లు, సిక్సర్లతో చెలరేగిపోయిన దక్షిణాఫ్రికా అసాధారణ స్కోరు సాధిస్తే... ఓటమి ఎదురైనా పూర్తిగా చేతులెత్తేయకుండా లంక కూడా ఆఖరి వరకు పోరాడింది. చివరకు 102 పరుగుల తేడాతో విజయం దక్షిణాఫ్రికా సొంతమైంది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 428 పరుగులు సాధించింది. వాన్ డర్ డసెన్ (110 బంతుల్లో 108; 13 ఫోర్లు, 2 సిక్స్‌లు), ఎయిడెన్ మార్క్‌రమ్ (54 బంతుల్లో 106; 14 ఫోర్లు, 3 సిక్స్‌లు), క్వింటన్ డి కాక్ (84 బంతుల్లో 100; 12 ఫోర్లు, 3 సిక్స్‌లు) శతకాలతో చెలరేగారు. అనంతరం శ్రీలంక 44.5 ఓవర్లలో 326 పరుగులకు ఆలౌటైంది. చరిత్ అసలంక (65 బంతుల్లో 79; 8 ఫోర్లు, 4 సిక్స్‌లు), కుశాల్ మెండిస్ (42 బంతుల్లో 76; 4 ఫోర్లు, 8 సిక్స్‌లు), దసున్ షనక (62 బంతుల్లో 68; 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) దూకుడుగా ఆడారు.


మార్క్‌రమ్

మ్యాచ్‌లో నమోదైన రికార్డులివీ...

428/5 వరల్డ్ కప్‌లో ఒక జట్టు సాధించిన అత్యధిక స్కోరు ఇదే. ఓవరాల్‌గా వన్డేల్లో 9వ అత్యధిక స్కోరు.

1 ప్రపంచకప్‌లో ఒక ఇన్నింగ్స్‌లో ముగ్గురు సెంచరీలు చేయడం ఇదే మొదటిసారి. ఓవరాల్‌గా వన్డేల్లో ఇది నాలుగో సారి. ఇందులో మూడు దక్షిణాఫ్రికావే.

49 బంతులు మార్క్‌రమ్ ప్రపంచకప్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేసి గతంలో కెవిన్ ఓబ్రైన్ (50 బంతులు) పేరిట ఉన్న రికార్డును సవరించాడు.

బంగ్లాదేశ్ సునాయాస విజయం

6 వికెట్ల తేడాతో ఓడిన అఫ్గానిస్తాన్

ధర్మశాల: ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ గెలుపు బోణీ కొట్టింది. తొలి మ్యాచ్‌లోనే అఫ్గానిస్తాన్‌పై ఆధిపత్యం ప్రదర్శించి 2 పాయింట్లు తమ ఖాతాలో వేసుకుంది. శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ ఆరు వికెట్ల తేడాతో అఫ్గానిస్తాన్‌పై ఘన విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన అఫ్గానిస్తాన్ 37.2 ఓవర్లలో 156 పరుగులకే కుప్పకూలింది. రహ్మానుల్లా గుర్బాజ్ (62 బంతుల్లో 47; 4 ఫోర్లు, 1 సిక్స్) మినహా అంతా విఫలమయ్యారు. బంగ్లా బౌలర్లలో మెహదీ హసన్ మిరాజ్ (3/25), షకీబ్ అల్ హసన్ (3/30) ప్రత్యర్థిని దెబ్బ తీశారు. అనంతరం బంగ్లాదేశ్ 34.4 ఓవర్లలో 4 వికెట్లకు 158 పరుగులు చేసింది. నజ్ముల్ హుస్సేన్ శాంటో (83 బంతుల్లో 59 నాటౌట్; 3 ఫోర్లు, 1 సిక్స్), 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' మెహదీ హసన్ మిరాజ్ (73 బంతుల్లో 57; 5 ఫోర్లు) అర్ధ సెంచరీలు సాధించారు. వీరిద్దరు మూడో వికెట్‌కు 97 పరుగులు జోడించి విజయాన్ని అందించారు. 2015, 2019 వరల్డ్‌కప్‌లతో కలిపి అఫ్గానిస్తాన్‌కు ఈ మెగా టోర్నీలో ఇది వరుసగా 13వ పరాజయం.


మిరాజ్

'భారత బౌలింగ్, ఆసీస్ బ్యాటింగ్‌కు మధ్య పోరు'

గౌతమ్ గంభీర్

తమ చరిత్ర, సాంప్రదాయాలపై ఆస్ట్రేలియా చూపించే ప్రేమ అందరికీ తెలిసిందే. టెస్టు మ్యాచ్ తొలి రోజు బ్యాగీ గ్రీన్ క్యాప్ పెట్టుకోవడం మొదలు ప్రత్యేకంగా టీమ్ సాంగ్ ఉండటం, గెలిచిన తర్వాత ఒక్కోసారి తమ షూస్‌లో షాంపేన్ పోసుకొని తాగే అలవాటు... ఇలా గతాన్ని ఇష్టపడే వీరు వరల్డ్ కప్ కోసం ఎంపిక చేసిన జట్టులో ప్రతిభావంతుడైన ఆఫ్‌స్పిన్నర్ నాథన్ లయన్‌కు చోటు ఇచ్చి ఉంటే మరింత బాగుండేది. 2019 వరల్డ్ కప్ సెమీస్‌లో విఫలమైన తర్వాత లయన్ వన్డేలు ఆడలేదు. కానీ భారత పిచ్‌లపై మధ్య ఓవర్లలో అతను చాలా ప్రభావం చూపించగలిగేవాడు. టెస్టుల్లో రోహిత్, గిల్‌లను బాగా ఇబ్బంది పెట్టిన లయన్ అనుభవం పనికొచ్చేది. పైగా పోరాటతత్వంలో అతను అసలైన ఆస్ట్రేలియన్. ఐపీఎల్ కాంట్రాక్ట్ అవసరం లేదు కాబట్టి దానిని ఇంకా బాగా ప్రదర్శించేవాడేమో. ఆస్ట్రేలియా వరల్డ్ కప్ మ్యాచ్ వేదికలు చెన్నై, లక్నోలాంటి చోట పిచ్‌లు చాలా నెమ్మదిగా ఉంటాయి. లయన్, జంపా కలిసి ప్రత్యర్థులను ఇబ్బంది పెట్టగలిగేవారు. భారత్ అశ్విన్‌ను వెనక్కి తెచ్చిన తరహాలోనే ఆసీస్ లయన్‌ను తీసుకోవాల్సింది. భారత్ పరిస్థితి అందుకు భిన్నం. డెంగీతో గిల్ ఆడలేదు కాబట్టి కిషన్ వచ్చేస్తాడు. మిగతా లైనప్ విషయంలో సమస్య లేదు. ముగ్గురు స్పిన్నర్లూ ఖాయం. మన అభిమానులంతా జట్టు బౌలర్లకు మద్దతివ్వాలని కోరుతున్నా. ఎందుకంటే బౌలర్లు వరల్డ్ కప్ గెలిపించగలరు. బ్యాటర్లు సహకరిస్తారంతే. తొలి మ్యాచ్ కాబట్టి భారత్, ఆసీస్ పోరుపై కాస్త ఆసక్తి నెలకొంది. కానీ నా దృష్టిలో భారత్‌కు ఈ మ్యాచ్ పెద్ద సమస్య కాదు. బలాబలాలను చూస్తే ఆస్ట్రేలియా బౌలింగ్ పేలవంగా ఉంది. పైగా చెన్నై వేడి వారి సమస్యను రెట్టింపు చేస్తుంది. భారత్ టాస్ గెలిచి బ్యాటింగ్ చేస్తే ఇక తిరుగుండదు. అయితే ఆసీస్ బ్యాటింగ్ మాత్రం బలంగా ఉందని చెప్పగలను. వారు ప్రమాదకర బ్యాటర్లు కూడా. ఒంటిచేత్తో మ్యాచ్‌ను లాక్కోగల సమర్థులు జట్టులో ఉన్నారు. సాధారణంగా బ్యాటింగే భారత్ బలం. కానీ దానికి భిన్నంగా ఈసారి మన బౌలర్లకూ, ఆసీస్ బ్యాటర్లకు మధ్య జరిగే పోరుగా నేను దీనిని చూస్తాను.


పెద్దపల్లి..


మట్టెవాడ (వరంగల్)


సిరిసిల్ల

'ఆహో'రం..


ఉపాహార పథకం రాష్ట్రవ్యాప్తంగా రెండో రోజూ కొనసాగింది. విద్యార్థులకు రెండు పూరీలు, ఆలు కుర్మా అందించారు. ఈ పథకం అమలుతో పొద్దుటే ఖాళీ కడుపులతో పిల్లలు పాఠశాలలకు వెళ్లే ఇబ్బంది తప్పిందని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అంటున్నారు.


రైతు విశ్రాంతి భవనాన్ని పరిశీలిస్తున్న హోంమంత్రి అలీ, అనితనాయక్

గన్‌మన్లు నా కుమారుడితో సమానం

- చేయిచేసుకోవడం అవాస్తవం
- హోంమంత్రి మహమూద్ అలీ

చాదర్‌ఘాట్ (హైదరాబాద్): గన్‌మెన్లు నా కుమారుడి లాంటివారని.. పోలీసులు తన కుటుంబసభ్యులని.. అలాంటి వారిపై చేయి చేసుకోవడమేమిటని హోంమంత్రి మహమూద్ అలీ ప్రశ్నించారు. మలక్‌పేటలోని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో రూ.50 లక్షలతో నిర్మించిన రైతు విశ్రాంతి భవనం, ఆనియన్ షెడ్లను శనివారం ఆయన చైర్‌పర్సన్ అనితనాయక్, వైస్ చైర్మన్ భూమేశ్‌లతో కలిసి ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. శుక్రవారం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పుట్టినరోజు సందర్భంగా శాలువా, పూలబొకే తీసుకురమ్మనే క్రమంలో తన చేయి గన్‌మన్‌కు తగిలిందే తప్ప.. కొట్టలేదని స్పష్టం చేశారు. చిన్న ప్రాణికి కూడా హాని తలపెట్టనని పేర్కొన్నారు. ఒకవేళ గన్‌మన్‌కు చేయి తగిలినట్లు ఉంటే తనను క్షమించాలని అలీ పేర్కొన్నారు.



భూమిలోపల ఉండే పొర.. పోచారం!

- తొమ్మిదో తరగతి ప్రశ్నపత్రంలో తప్పిదం

సాక్షి, కామారెడ్డి: సమ్మేటివ్–1 పరీక్షల్లో తప్పిదం చోటు చేసుకుంది. ఓ ప్రశ్నకు సంబంధించి ఇచ్చిన ఆప్షన్లను చూసి విద్యార్థులు షాక్‌కు గురయ్యారు. కొందరు దీన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారింది. వివరాలిలా ఉన్నాయి. రాష్ట్రంలో సమ్మేటివ్–1 పరీక్షలు కొనసాగుతున్నాయి. శనివారం తొమ్మిదో తరగతి విద్యార్థులకు సోషల్ స్టడీస్ పరీక్ష నిర్వహించారు. ఇందులో ఓ ప్రశ్నకు వింత ఆప్షన్ ఇచ్చారు. పార్టు–బికి సంబంధించి 12వ నంబరు ప్రశ్నలో భూమిలో వంద కిలోమీటర్ల వరకు ఉండే పొర ఏమిటి? అన్న ప్రశ్నకు నాలుగో ఆప్షన్‌గా పోచారం శ్రీనివాస్‌రెడ్డి పేరు ఇవ్వడంతో విద్యార్థులు అయోమయానికి గురయ్యారు. జిల్లా విద్యాశాఖ పనితీరుకు ఇది నిదర్శనమంటూ సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు.

పాస్‌పోర్టు దరఖాస్తుల మెగా క్లియరెన్స్



రాంగోపాల్‌పేట్ (హైదరాబాద్): హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయ పరిధిలో శనివారం నిర్వహించిన మెగా క్లియరెన్స్ డ్రైవ్‌లో 4,025 పాస్‌పోర్టు దరఖాస్తులను పరిష్కరించినట్లు పాస్‌పోర్టు అధికారి దాసరి బాలయ్య ఓ ప్రకటనలో తెలిపారు. వీరందరికీ రెండు మూడు రోజుల్లో పాస్‌పోర్టులు అందుతాయని వెల్లడించారు. ఈ మెగా క్లియరెన్స్ డ్రైవ్ కోసం కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇతర పాస్‌పోర్టు కార్యాలయాల నుంచి గ్రాంటింగ్ అధికారులను కేటాయించడంతో ఎక్కువ ఫైళ్లను క్లియర్ చేయగలిగామని వివరించారు. అలాగే 125 ఆన్‌లైన్ ద్వారా, 125 ఆఫ్‌లైన్ ద్వారా అపాయింట్‌మెంట్లు అందించామని, సికింద్రాబాద్ ఆర్పీవోలోని పబ్లిక్ ఎంక్వయిరీ కౌంటర్ ద్వారా ప్రతి రోజు 200 దరఖాస్తులు ప్రాసెస్ చేస్తున్నామని తెలిపారు. ఫిర్యాదులను పాస్‌పోర్ట్ సేవా పోర్టల్‌లో నమోదు చేసుకోవడం ద్వారా కూడా సమస్యలు పరిష్కరించుకోవచ్చని వివరించారు.

మగాళ్లు.. తగ్గట్లే!

ఫ్యాషన్‌లో మగువలతో పోటీ పడుతున్న పురుషులు

- ట్రెండ్స్‌కు తగ్గట్టుగా వస్త్రధారణ
- జుట్టు, గడ్డం గ్రూమింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ
- చర్మ సంరక్షణ.. అందానికి మెరుగులు
- దేశవ్యాప్తంగా 11% పెరిగిన మార్కెట్
- పురుషుల ఫ్యాషన్ మార్కెట్ ఏటా రూ.31 వేల కోట్లు



సాక్షి, అమరావతి: ఫ్యాషన్.. ప్రపంచానికి ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. ఫ్యాషన్ పేరు చెప్పి మన దేశంలో ఏటా రూ.వేల కోట్ల వ్యాపారం సాగుతోంది. ముఖ్యంగా మహిళలు సౌందర్యం, అలంకరణ వస్తువుల కోసం విపరీతంగా ఖర్చు చేస్తుంటారు. ఈ విషయంలో మగవారు మగువలకు ఏమాత్రం తక్కువ కాదని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. దేశవ్యాప్తంగా పురుషుల ఫ్యాషన్ మార్కెట్ 11 శాతం వృద్ధి చెందడమే దీనికి నిదర్శనంగా చూపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ మార్కెట్ టర్నోవర్ ఏటా రూ.31 వేల కోట్లు అంటే ఆశ్చర్యం కలగక మానదు. ఇంతలా మగాళ్లు తగ్గట్లేదంటే మారుతున్న సామాజిక ధోరణులు (ట్రెండ్స్) దీనికి కారణమంటున్నారు మార్కెట్ విశ్లేషకులు. చర్మ సంరక్షణ, జుట్టు సంరక్షణ, గడ్డం గ్రూమింగ్, ఫెర్ఫ్యూమ్స్‌కు సంబంధించి యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల వినియోగం పురుషులు ప్రపంచ ట్రెండ్‌లను అనుసరించేలా చేస్తోంది.

అలా మొదలై.. ఇలా పెరిగింది

పురుషులు వస్త్రధారణ, అలంకరణలో ప్రత్యేకత చూపించడమేది కొత్తగా వచ్చిన ట్రెండ్ కాదు. పూర్వకాలం నుంచీ రాజసాన్ని, దర్పాన్నీ ప్రదర్శించే విధంగా దుస్తులను ధరించే అలవాటు ఉండేది. మహారాణి, యువరాణుల మెడలో బంగారం, వజ్రాల నగలు వేసుకుంటే.. వారికి సమానంగా రాజు, యువరాజులు కూడా హారాలు, కిరీటాలు ధరించే వారు. రాజుల తరువాత మండలాధీశులు, వ్యాపారులు కొంతవరకూ ఇలాంటి అలంకరణలకు ప్రాధాన్యత ఇచ్చేవారు. అయితే సామాన్య ప్రజల్లో ఇలాంటివి చాలా అరుదుగా ఉండేవి. వారంతా సాధారణ వస్త్రాలు, మామూలు నగలు ధరించే వారు. కానీ.. కాలంతో పాటు పేద, ధనిక అనే తేడా లేకుండా ఎవరి స్థాయిలో వారు ఫ్యాషన్‌గా కనిపించేందుకు తాపత్రయపడటం ప్రారంభించారు. కేవలం విలువైన వస్తువులు ధరించడమే ఫ్యాషన్ అనుకునే స్థాయి నుంచి తాము ఏది ధరిస్తే అదే ఫ్యాషన్ అనే స్థితికి వచ్చారు. ఇప్పుడు సోషల్ మీడియాలో ఏది ట్రెండింగ్‌లో ఉందో చూసుకుని ఆ ఫ్యాషన్ మోడల్‌ను ఫాలో అయిపోతున్నారు. కొందరు సినిమా, క్రికెట్ స్టార్లు తమ ప్రత్యేక వస్త్రధారణ, అలంకరణతో ట్రెండ్ సెట్ చేస్తూ, యూత్‌కి మార్గదర్శకం అవుతున్నారు. దీనికి తగ్గట్టుగానే కార్పొరేట్ దిగ్గజాలు వారి రిటైల్ అవుట్‌లెట్లలో మగవారి కోసం ప్రత్యేకంగా బ్రాండెడ్ వస్త్రాలు, వస్తువులను అందుబాటులో ఉంచుతున్నారు.

దుస్తుల తర్వాత ప్రాధాన్యం వాటికే..



పురుషులు ఎక్కువగా ఖర్చు చేస్తున్న వాటిలో మొదటి స్థానంలో దుస్తులున్నాయి. అంతర్జాతీయ ఫ్యాషన్లను యథాతథంగా అనుసరిస్తున్నారు. ఆన్‌లైన్ ఈ–కామర్స్ సైట్లలో ఆర్డర్ పెడితే ఎక్కడి నుంచైనా కావాల్సిన దుస్తుల్ని ఇంటికి తెప్పించుకునే వెసులుబాటు రావడంతో దుస్తుల ఫ్యాషన్‌లో సరిహద్దులు చెరిగిపోయాయి. మారుతున్న సాంస్కృతిక ప్రమాణాలు ఇందుకు దోహదపడుతున్నాయి. ఎండ ప్రభావం నుంచి మొహాన్ని.. చర్మాన్ని రక్షించే సన్‌బ్లాక్ క్రీమ్‌లు రాసుకోవడాన్ని మగవారు ఒకప్పుడు వింతగా భావించే వారు. కానీ.. ఇప్పుడు క్రీమ్‌లతో పాటు సువాసనలు వెదజల్లే ఫెర్ఫ్యూమ్స్ వాడకం పెరిగింది. పురుషులు మునుపెన్నడూ లేనివిధంగా వ్యక్తిగత సంరక్షణ పద్ధతులను పాటిస్తున్నారు. అంతర్జాతీయ ఫ్యాషన్, జీవనశైలి ధోరణులకు మన దేశంలో పురుషులు ఆకర్షితులవుతున్నారు. అందుబాటులో ఉన్న అనేక మాధ్యమాల ద్వారా తమకు అవసరమైన వాటిపై వారు అవగాహన పెంచుకుంటున్నారు. ఆరోగ్య స్పృహ పెరగడం కూడా ఇందుకు మరో కారణమని చెప్పవచ్చు. ఆడవారితో పాటు పురుషులకు కూడా జుట్టు సంరక్షణ ముఖ్యమని భావిస్తున్నారు. దీనికి తగ్గట్టు మెన్స్ బార్బర్ షాప్‌లు విపరీతంగా పెరిగాయి. ఇవి హెయిర్ కట్‌లతో పాటు గడ్డం ట్రిమ్మింగ్, మానిక్యూర్, పెడిక్యూర్, షేవ్, ఫేషియల్స్ వంటి సేవలను అందిస్తున్నాయి. అంతేకాదు ఇలాంటి చోటనే పురుషులు ఎక్కువగా విశ్రాంతి తీసుకుంటున్నారు. వివిధ వస్త్రధారణ పద్ధతులు, సౌందర్య ఉత్పత్తుల గురించి తెలిపే సామాజిక సమావేశ స్థలాలుగా సెలూన్స్ పరిణామం చెందాయి.

ఏ రైల్వే స్టేషన్ ఎప్పుడు పుట్టిందో?

ఉరుకులు, పరుగులతో వివరాలు సేకరిస్తున్న రైల్వే అధికారులు

సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ, కాజీపేట్, వరంగల్, ఖమ్మం.... ఇలాంటి ప్రముఖ రైల్వే స్టేషన్లు ఎప్పుడు స్థాపించారు.. ఎలా ఆవిర్భవించాయి ?.. వాటి పుట్టుకలో కీలక భూమిక ఎవరిది..?.. నాటి ఏ పరిస్థితి వల్ల అక్కడ స్టేషన్ ఏర్పాటైంది? -ఇప్పుడు దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులు ఇలాంటి వివరాల సేకరణలో తలమునకలై ఉన్నారు. ప్రత్యేకంగా కొంత మందిని ఇందుకోసం పురమాయించారు. సదరు సిబ్బంది ఆ వివరాల సేకరణకు ఉరుకులు పరుగులు మొదలుపెట్టారు. ఏ స్టేషన్ ఎప్పుడు ఏర్పడిందో వివరాలు తెలిస్తే.. వాటి పుట్టిన రోజు (ఆవిర్భావ దినోత్సవం) వేడుకలు నిర్వహిస్తారట.

- వాటికి పుట్టినరోజు వేడుకలు నిర్వహించాలన్న ప్రధాని
- 9 వందే భారత్ రైళ్ల ప్రారంభోత్సవం రోజు ప్రస్తావించిన మోదీ
- దాన్ని ఆదేశంగానే భావించి వివరాల వేటలో పడ్డ అధికారులు

-సాక్షి, హైదరాబాద్

మోదీ చేసినప్రస్తావనే ఆదేశంగా భావిస్తూ..

ఇటీవల దేశవ్యాప్తంగా తొమ్మిది వందేభారత్ రైళ్లను రైల్వే శాఖ పట్టాలెక్కించింది. ప్రధాని మోదీ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్సు ద్వారా జెండా ఊపి వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంలో ఆయన, ప్రజలను రైల్వేకు మరింత చేరువ చేసే క్రమంలో రైల్వే స్టేషన్లకు పుట్టినరోజు వేడుకలు చేయాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. తమిళనాడులోకి కోయంబత్తూరు, ముంబయిలోని ఛత్రపతి శివాజీ టెర్మినల్ స్టేషన్ల భవనాలకు ఇటీవల స్థానిక రైల్వే అధికారులు ఆవిర్భావ దినోత్సవాలు నిర్వహించారు. వీటిని ఉదహరించిన మోదీ, మిగతా వాటికి కూడా నిర్వహించనున్నట్టు ప్రకటించారు. కానీ, విధానపరంగా అలాంటి నిర్ణయం ఇప్పటి వరకు లేదని రైల్వే శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఉన్నట్టుండి ప్రధాని స్వయంగా పేర్కొనేసరికి, వెంటనే కొన్ని స్టేషన్ భవనాలకు పుట్టిన రోజు వేడుకలు నిర్వహించాలని, ఆయా స్టేషన్లతో అనుబంధం ఉన్న ప్రముఖులు, సాధారణ ప్రయాణికులను పెద్ద సంఖ్యలో పిలిపించి అట్టహాసంగా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. దీంతో, సమీపంలో ఏయే స్టేషన్ల ఆవిర్భావ రోజులున్నాయో గుర్తించే పనిలో పడ్డారు.



వివరాలు సేకరిస్తున్నాం

''రెండు స్టేషన్ల పుట్టినరోజు వేడుకలను ప్రధాని స్వయంగా ప్రస్తావించారు. కానీ, ఇప్పటి వరకు మాకు అలాంటి నిర్ణయంపై సమాచారం లేదు. ప్రధాని స్వయంగా చెప్పారంటే, ఆదేశాలతో సంబంధం లేకుండా మేం నిర్వహించాల్సిందే. అందుకే వివరాలు సేకరిస్తున్నాం' అని ఓ ఉన్నతాధికారి చెప్పుకొచ్చారు.

ఎటు చూసినా చెత్తే..!

రైళ్లు, స్టేషన్లలో ఇష్టారాజ్యంగా పడేస్తున్న ప్రయాణికులు

- టీ కప్పులు, భోజనం ప్యాకెట్లు, విస్తరాకులు, ప్లాస్టిక్ కవర్లు ఎక్కడపడితే అక్కడే..
- పక్షం రోజుల 'స్వచ్ఛతా పక్వారా'లో 544 టన్నులు పోగేసిన అధికారులు
- 857 మందికి రూ.4.5 లక్షల జరిమానా.. 21,685 మందికి కౌన్సెలింగ్



సాక్షి, హైదరాబాద్: పారిశుధ్యానికి కేంద్రం ఎక్కువ ప్రాధాన్యతనిస్తోంది. స్వచ్ఛభారత్ పేరుతో దేశవ్యాప్తంగా ఈ మేరకు చర్యలు చేపట్టి అమలు చేస్తోంది. నిత్యం లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే రైళ్ల విషయంలోనూ 'స్వచ్ఛతా పక్వారా' పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కానీ ప్రయాణికుల్లోనే మార్పు రావటం లేదని, బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని పక్షం రోజుల పాటు రైళ్లు, రైల్వే స్టేషన్ల పరిసరాలు, వర్క్‌షాపులు, రైల్వే ఉద్యోగులు నివాసం ఉండే కాలనీల్లో స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించారు. పక్షం రోజుల్లో ఏకంగా 544 టన్నుల చెత్త పోగవడం చూసి అధికారులు నివ్వెరపోయారు.

పారిశుధ్యంపై రైల్వే ప్రత్యేక దృష్టి

గత కొంతకాలంగా రైళ్లు, రైల్వే స్టేషన్లలో చాలా మార్పులు సంతరించుకుంటున్నాయి. అధునాతన రైళ్లతో పాటు స్టేషన్లలో అన్నిరకాల వసతులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటున్నాయి. రైళ్లు, స్టేషన్లు పరిశుభ్రంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేకంగా ఆదేశించారు. అంతేగాక స్వయంగా చీపురు పట్టి స్వచ్ఛతా కార్యక్రమాల్లో పాల్గొంటుండటంతో రైల్వే అధికారులూ అప్రమత్తంగా ఉంటున్నారు. స్టేషన్లను శుభ్రపరిచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా, ప్రైవేటు సంస్థలకు కాంట్రాక్టు బాధ్యతలు అప్పగించి క్రమం తప్పకుండా శుభ్రపరిచేలా చూస్తున్నారు. రైళ్లలో కూడా శుభ్రపరిచే సిబ్బందిని ఉంచి, ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు రాకముందే క్లీన్ చేసేలా ఏర్పాట్లు చేశారు. అయితే ప్రయాణికుల నుంచి మాత్రం దీనికి ఎలాంటి సహకారం లభించడం లేదని రైళ్లు, స్టేషన్లలో దర్శనమిచ్చే చెత్త స్పష్టం చేస్తోంది.

పట్టించుకోని ప్రయాణికులు

కాగితాలు, ప్లాస్టిక్ కవర్లు, మిగిలిపోయిన తినుబండారాలు, కాఫీ/టీ కప్పులు, భోజన ప్యాకెట్లు, విస్తరాకులు.. ఇలాంటి వాటన్నిటినీ ఇష్టారాజ్యంగా ఎక్కడపడితే అక్కడ విసిరేస్తున్నారు. దీంతో రైళ్లు, రైల్వే స్టేషన్లు, పరిసరాలు చెత్తతో నిండిపోతున్నాయి. సిబ్బంది ఎన్నిసార్లు శుభ్రం చేసినా మళ్లీ చెత్త పోగవుతోంది. ఇటీవల పక్షం రోజుల పాటు 639 రైల్వే స్టేషన్లు, 180 రైళ్లలో స్వచ్ఛతా పక్వారా కార్యక్రమాలను అధికారులు నిర్వహించారు. రైల్వే స్టేషన్లలో, రైళ్లలో చెత్త వేసేందుకు ప్రత్యేకంగా డస్ట్‌బిన్‌లు ఉన్నా, విచ్చలవిడిగా చెత్త విసురుతున్నట్టు అధికారులు గుర్తించారు. మొత్తం 544 టన్నుల చెత్తను పోగేసిన అధికారులు.. చెత్తను విసురుతూ పట్టుబడ్డ 857 మంది నుంచి రూ.4.5 లక్షల జరిమానా వసూలు చేశారు. 21,685 మందికి కౌన్సెలింగ్ నిర్వహించారు. పోగైన చెత్తలో 42 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలుండటం విశేషం. ఇక రైల్వే ప్రాంగణాల్లో 436 టన్నుల తుక్కును సేకరించారు. అవసరమైన ప్రాంతాల్లో కొత్తగా చెత్త కుండీలను ఏర్పాటు చేశారు. 3,510 కి.మీ. నిడివిగల ట్రాక్‌ను కూడా ఈ సందర్భంగా శుభ్రం చేశారు. అయితే స్వచ్ఛతా పక్వారా పేరుతో ఎప్పుడో ఓసారి నిర్వహించే కార్యక్రమాలతో ఫలితం అంతగా ఉండదని, రైళ్లు, రైల్వే స్టేషన్లలో నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ చెత్త వేసే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని, వారికి కౌన్సెలింగ్ ఇవ్వటం ద్వారా మార్పు తెచ్చేందుకు ప్రయత్నించాలనే సూచనలు వస్తున్నాయి.

నేడు 'బహుజన బతుకమ్మ' పాటల ఆవిష్కరణ: విమలక్క



సాక్షి, హైదరాబాద్: అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య(ఏసీఎఫ్) రూపొందించిన 'పూసే పూల కవాతు', 'రావె రావె బతుకమ్మ రావె'అనే పాటల వీడియోలను ఆదివారం(నేడు) ఉదయం 10 గంటలకు ప్రసాద్ ల్యాబ్స్‌లో ఆవిష్కరిస్తామని ప్రజాగాయకురాలు విమలక్క తెలిపారు. 13 ఏళ్లుగా నిర్వహిస్తున్న బహుజన బతుకమ్మను ఈ ఏడాది 'మద్యం రద్దు- మగువల రక్షణ'అనే అంశంపై ప్రకృతి పూల కవాతుగా నిర్ణయించినట్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పండుగ ఈ నెల 13న ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మొదలై 22న ఖమ్మం జిల్లా ముదిగొండలో ముగుస్తుందని విమలక్క వెల్లడించారు.

Published and Printed by V. Murali, on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No 300/E, Timmapur Village&Mandal, Karimnagar Dist–505527, T.G., and Printed at Jagati Publications Limited Survey No 300/E, Timmapur Village&Mandal, Karimnagar Dist–505527 T.G.,
Editor: V. Murali(Responsible for selection of News under the PRB Act), Phone No. 0878 - 2223017, Fax No. 0878 – 2223019. RNI Regn No. TELTEL/2008/23800. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.